
6-3Pg1fB.qxd:6-3Pg1fB.qxd 01/01/01 7:06 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 35 పేజీలు: 12 వెల: 6.50




ఒకవైపు వరద జలాలను ఒడిసి పట్టి, ఫ్లోరైడ్ ప్రభావిత, మెట్ట ప్రాంతాలకు త్రాగు, సాగునీరు అందించి సస్యశ్యామలం చేసే సంకల్పంతో వెలిగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్‌ను నవంబర్ 2021లో, రెండో టన్నెల్‌ను జనవరి 2024లో పూర్తి చేసి నేడు జంట టన్నెళ్ల ప్రారంభోత్సవం.. మరోవైపు అన్నదాతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తూ రైతన్నలకు అన్నివేళలా అండగా నిలబడుతున్న మన ప్రభుత్వం..

# రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ..



## ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తామన్న మాట మరోసారి నిలబెట్టుకుంటూ..

2023లో వర్షాభావం (కరువు), డిసెంబర్, 2023లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన **11,59,126** మంది వ్యవసాయ, ఉద్యానవన రైతన్నలకు రూ.**1,294.58** కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని నేడు తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు జమ చేస్తున్న రూ. **1,294.58** కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో వర్షాభావం (కరువు), తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన **34.41** లక్షల మంది రైతన్నలకు అందించిన మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాల రూ. **3,262** కోట్లు..

### విపత్తుల వల్ల నష్టపోయిన రైతన్నలకు ఈ 57 నెలల్లో అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ...

| పంట నష్ట కాలం | పరిహారం అందించిన తేది | రైతుల సంఖ్య | ఇన్‌పుట్ సబ్సిడీ (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 2019-20 (భారీ వర్షాలు) | 26 ఏప్రిల్, 2020 | 1.57 లక్షలు | 123.70 |
| ఏప్రిల్ - సెప్టెంబర్, 2020 (భారీ వర్షాలు) | 27 అక్టోబర్, 2020 | 1.74 లక్షలు | 146.24 |
| అక్టోబర్, 2020 (భారీ వర్షాలు) | 17 నవంబర్, 2020 | 1.97 లక్షలు | 132.63 |
| నవంబర్, 2020 (నివర్ తుఫాన్) | 29 డిసెంబర్, 2020 | 8.34 లక్షలు | 646.00 |
| సెప్టెంబర్, 2021 (గులాబ్ తుఫాన్) | 16 నవంబర్, 2021 | 0.35 లక్షలు | 22.10 |
| నవంబర్, 2021 (భారీ వర్షాలు) | 15 ఫిబ్రవరి, 2022 | 5.97 లక్షలు | 542.13 |
| 2018 లో తిత్లీ తుఫాన్ వల్ల నష్టపోయిన ఉద్యానవన పంటలకు అదనపు పరిహారం | 22 జూన్, 2022 | 0.91 లక్షలు | 182.62 |
| ఖరీఫ్, 2022 (భారీ వర్షాలు) | 28 నవంబర్, 2022 | 0.46 లక్షలు | 39.40 |
| డిసెంబర్, 2022 (మాండోస్ తుఫాన్) | 28 ఫిబ్రవరి, 2023 | 0.91 లక్షలు | 76.99 |
| మార్చి-మే, 2023 (అకాల వర్షాలు) | 01 జూన్, 2023 | 0.48 లక్షలు | 44.19 |
| ఖరీఫ్, 2023 (హార్టీ కల్చర్) | 09 సెప్టెంబర్, 2023 | 0.11 లక్షలు | 11.02 |
| ఖరీఫ్ 2023లో వర్షాభావం (కరువు), డిసెంబర్, 2023లో మిచాంగ్ తుఫాన్ | 06 మార్చి, 2024 | 11.59 లక్షలు | 1,294.58 |
| మొత్తం సాయం | | 34.41 లక్షలు | 3,261.60 |

ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి అదే సీజన్ ముగిసేలోగానే నష్ట పరిహారం పంపిణీ..

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ **155251** ను సంప్రదించండి

**శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి,** వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

# పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు..

ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత, మెట్ట ప్రాంతాలైన 30 మండలాల్లో **15.25** లక్షల జనాభాకు త్రాగు నీరు, **4.47** లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి నేడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



## ప్రాజెక్టు విశిష్టతలు..

- ప్రాజెక్టు అంచనా వ్యయం : రూ. 10,010.54 కోట్లు..
- నీటి లభ్యత : శ్రీశైలం రిజర్వాయర్ కు ఎగువన 841మీటర్ల నీటిమట్టం (సిల్ లెవెల్) నుండి కొల్లం వాగు ద్వారా కృష్ణా జలాల తరలింపు..
- సాగు నీరు : 4,47,300 ఎకరాలు
- త్రాగు నీరు : 15.25 లక్షల మందికి..
- లబ్ధి పొందే జిల్లాలు : ప్రకాశం, వైఎస్సార్, SPS నెల్లూరు జిల్లాల్లోని 30 మండలాలు
- మొదటి దశ (కెనాల్ డిస్ట్రిబ్యూటరీ): ప్రకాశం జిల్లా పరిధిలో 1,19,000 ఎకరాలకు సాగు నీరు, 4 లక్షల మందికి త్రాగు నీరు..
- రెండవ దశ (కెనాల్ డిస్ట్రిబ్యూటరీ) : ప్రకాశం, SPS నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో 3,28,300 ఎకరాలకు సాగు నీరు, 11.25 లక్షల మందికి త్రాగు నీరు..
- నల్లమల సాగర్ రిజర్వాయర్ సామర్థ్యం : 53.85 టీఎంసీలు

### టన్నెల్స్ పనుల పురోగతి (కి.మీలలో)

| పనులు | 2004-2014 | 2014-2019 | 2019-2024 | మొత్తం |
|---|---|---|---|---|
| టన్నెల్ -1 | 11.586 | 4.331 | 2.883 | 18.800 |
| టన్నెల్ -2 | 8.747 | 2.355 | 7.685 | 18.787 |
| | 20.333 | 6.686 | 10.568 | 37.587 |

## వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడంతో లబ్ధి పొందే అనుబంధ పథకాలు..

- రూ. 33.82 కోట్లతో నిర్మించనున్న వెలగలపాయ ఎత్తిపోతల పథకం ద్వారా అర్ధవీడు మండలంలోని 9 గ్రామాల్లో 4,500 ఎకరాలకు సాగు నీరు...
- పాపినేనిపల్లి వద్ద రూ.17.34 కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా అర్ధవీడు మండలంలోని 7 గ్రామాల్లో 8,500 ఎకరాలకు సాగు నీరు..
- రాళ్లపాడు రిజర్వాయర్ క్రింద 16,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు వెలిగొండ ప్రాజెక్టు తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1.6 టీఎంసీల సాగు నీరు..
- పశ్చిమ ప్రకాశంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,657 గ్రామాలకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్ నుండి 2.25 టీఎంసీల త్రాగు నీరు..
- ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద 24,358 ఎకరాల విస్తీర్ణంలో ఏపీఐఐసి నిర్మించనున్న మెగా ఇండస్ట్రియల్ హబ్ కు నల్లమల సాగర్ రిజర్వాయర్ నుండి 2.58 టీఎంసీల నీటి సరఫరా..
- ప్రకాశం జిల్లా పామూరు, పెద్దచెర్లోపల్లి మండలాల పరిధిలో 14 వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న నేషనల్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ) కు వెలిగొండ ప్రాజెక్టు తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1.27 టీఎంసీల నీటి సరఫరా..

వెలిగొండ జంట టన్నెళ్లు పూర్తయిన నేపథ్యంలో ఆర్ అండ్ ఆర్ ను కూడా త్వరలో పూర్తి చేసి ఇక వచ్చే సీజన్ లో నల్లమల సాగర్‌లో నీళ్లు నింపడం జరుగుతుంది..

దివంగత ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం 2004 లో ప్రారంభించిన ఈ వెలిగొండ ప్రాజెక్టు, నల్లమల సాగర్‌తో సహా జంట టన్నెళ్ల పనులను జగనన్న ప్రభుత్వం పూర్తి చేయడం గమనార్హం..

**శ్రీ. అంబటి రాంబాబు,** జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు జంట టన్నెళ్లను ప్రకాశం జిల్లా ఎగువ చెర్లోపల్లి వద్ద 6 మార్చి, 2024న ఉదయం 10 గం.లకు ప్రారంభిస్తారు. అనంతరం తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గం.లకు ఇన్‌పుట్ సబ్సిడీని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

6-3pg2exHMNWJQEPRC.qxd:6-3pg2exHMNWJQEPRC.qxd 01/01/01 8:01 AM Page 1





మంగళవారం విశాఖలో ఏరియల్ సర్వే నిర్వహిస్తున్న సీఎం జగన్

## మళ్లీ సిఎంగా ప్రమాణం విశాఖలోనే..

>> అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. విజన్ విశాఖ సదస్సుకు సుమారు రెండు వేల మంది పైగా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. అనంతరం పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన విజన్ విశాఖ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.ఈ వీడియోలో సీఎం జగన్ అంతరంగాన్ని ప్రతిఫలింపజేసింది. విశాఖ నగరంలో అయిదేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పొందుపరిచారు. ఇన్ఫోసిస్, అదాని డేటా సెంటర్ పెట్టుబడులు , జాతీయ రహదార్లు, విశాఖ పోర్టు కనెక్టివిటీ వివరించారు. పూర్తిస్థాయి రాజధానిగా వచ్చిన తర్వాత వాహనాల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయడానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, మెట్రో రైలు ప్రాజెక్టు వంటివి పొందుపరిచారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా మారిన తర్వాత విశాఖలో నిర్మించబోయే ప్రభుత్వ భవనాలు, డిజైన్లు ఈ బుక్‌లెట్‌లో ఉన్నాయి. రాష్ట్ర స్థాయి సచివాలయం డిజైన్ ఎలా ఉండనున్నదో వివ రించారు. దీపపు వెలుగు ఆకారంలో సచివాలయం నమూనాను డిజైన్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యా ల నాయుడు, మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, బొత్స సత్యనారాయణ, విడదల రజిని, ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, రాష్ట్ర పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ తదితర్లు పాల్గొన్నారు.

# దేశం మరింత పురోభివృద్ధి

>> మహిళా సాధికారత, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమానికి రాస్ పెద్దపీట వేస్తూ వచ్చిందన్నారు. సంక్షేమకార్యక్రమాలు, అభివృద్ధి పథకాల్లో ప్రత్యేకించి మహిళలు వ్యవసాయ సంఘాల్ని భాగస్వాముల్ని చేస్తూ సామరస్యాన్ని పెంపొం దించేందుకు రాస్ కృషి ఎనలేని దన్నారు. భారతదేశ అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తున్న పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక వివక్ష, లింగ వివక్ష లాంటి అనేక సమస్యలకు పరిష్కారం అందించేందుకు రాస్ అమలుచేసిన సేవలను ఆయన ప్రశంసించారు. అంతేగాక గుత్తామని రత్నంనాయుడు రాస్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చారన్నారు. ఆయన లేనిలోటును ఎస్. వెంకటరత్నం ఆదిపుష్ప కుని, సేవా మార్గంలో రాస్‌ను మరింత అభివృద్ధివైపు నడిపిస్తున్నా రన్నారు. ప్రత్యేకించి మహిళా సాధికారత కోసం రాస్ చేస్తున్న సేవలను అభినందించి ,ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల సాధికారత చాలా అవసరమన్నారు. జనాభాలో సగంమంది మహిళలేనన్న వెంకయ్య నాయుడు మహిళా సాధికారత సార్థకంగా వాలంటే సాంఘిక,ఆర్థిక అధికారాల పంపిణీ జరగాలన్నారు. సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం అత్యంత అవస"రమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ జిడిపిలో మహిళల వాటా 37శాతం కాగా, మహిళలకు గౌరవాన్ని అందించే భారతలాంటి దేశాల్లో 18 శాతం మాత్రమే ఉండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మహిళలు 50శాతం పైగా నిరక్షరాస్యతలోనే ఉన్నారన్నారు. మహి ళకు అన్ని రకాల సమాన హక్కులు రావాల న్నారు. స్వేచ్ఛ, స్వతంత్ర తోబాటు ఆర్థిక సుసంపద కూడా మహిళలకు ముఖ్యమన్నారు. అంతకుముందు అంతర్జాతీయ మహిళదినోత్స వం పురస్కరించుకుని రాస్ సమావేశంలో మహిళలు స్వయం ఉపాధికోసం రుణాలను అం దించారు.కార్యక్రమంలో రాస్ కార్యదర్శి వెంకట రత్నం,పి.డి నాగరాజు,రాస్ సంస్థ అధికారులు, ఉద్యోగులు,మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## శాసించే స్థాయికి బిసిలు మున్ముందుకు

>> **హామీలు ఏమయ్యాయి?** సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఏలూరులో బీసీ గర్జన పేరుతో సభ నిర్వహించి చాలా హామీలిచ్చారని, బీసీల సంక్షేమానికి ఏటా రూ.15వేల కోట్లు, ఐదేళ్లలో రూ.75వేల కోట్లు కేటాయిస్తామని చెప్పారన్నారు. దాన్ని నెరవేర్చలేకపోయారనారు. అర్భాటంగా 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, అవి వైకాపా నేతల రాజకీయ పునరావాసానికి పరిమితమయ్యాయని అన్నారు. లక్షసాధనలో ఒక్క అడుగుకూడా ముందుకు వేయలేదన్నారు. బిసి కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పానని దాని ఊసేలేదన్నారు.

**బీసీలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేస్తాం:** రామ్ మనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన వాడిగా చెబుతున్నాను, బీసీలకు సముగ్రాభివృద్ధి, సాధికారత అవసరం అని అన్నారు దేవాలయాల ఆదార వ్యవహారాల్లోనూ కులవృత్తులు చేసే వారిని అనుసంధానం చేస్తామని, వడ్డెర కులస్తులకు క్వారీల్లో హక్కులు కల్పిస్తామన్నారు.. ప్రతి కిలోమీటరుకు జెట్టీలు నిర్మించి మత్స్యకారుల వలసలు నిరోధిస్తామన్నారు. మత్స్యకార పిల్లలకు ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు నిర్మిస్తామన్నారు.. మత్స్యకారులను ఆర్థికంగా దెబ్బకొట్టాలని వైకాపా తీసుకొచ్చిన జీఓ 217ను చించేస్తామన్నారు.. బీసీల యువత కుల వృత్తులపై ఆధారపడి బతికే పరిస్థితి లేనందున, వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి అకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పవన్ తెలిపారు.



మంగళవారం నాగార్జున యూనివర్సిటీలో జరిగిన జయహో బిసి సభలో డిక్లరేషన్ విడుదల చేస్తున్న నేతలు

## బిసిల రుణం తీర్చుకునేందుకే 'డిక్లరేషన్'

>>తున్నామని అన్నారు.. పింఛన్ విధానాన్ని రూ.35తో ఎన్టీఆర్ పెంచారని, దాన్ని రూ.70కి నేను పెంచానని అన్నారు..తర్వాత రూ.200 ఉన్న పెన్షన్ను రూ.2వేలకు పెంచింది టిడిపియే అని అన్నారు.. ఇప్పుడు రూ.4వేలు ఉన్న పెన్షన్ను రూ.4వేలకు పెంచుతామని చెప్పారు.. సంక్షేమ కార్యక్రమాలు ఇవ్వాలే సంపద సృష్టించే మార్గాన్ని చూపించాలన్న ఉద్దేశ్యంతో సబ్‌ప్లాన్ ద్వారా రూ.1.50 కోట్లు ఐదేళ్లలో ఖర్చుచేసే బాధ్యత మాది అని అన్నారు. దొంగ లెక్కలు చూపించి నిధులను దారిమళ్లించి బీసీలకు అన్యాయం చేసిన పార్టీ వైకాపా అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 25శాతం నుంచి 34శాతానికి పెంచామని, కానీ జగన్‌రెడ్డి 34శాతాన్ని 24శాతానికి తగ్గించిందంటూ 16,500 పదవులు బీసీలు కోల్పోయారన్నారు. నాయకత్వం అనేది రాత్రికి రాత్రే రాదని, అనునిత్యం కష్టపడితే తప్ప సాధ్యం కాదన్నారు. ఆర్థికంగా , సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉండటం వల్ల పేదరికంలో మగ్గుతున్నారని అన్నారు. .ఆయా రాజకీయంలో వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లు పెట్టి నాయకులను తయారుచేసినపార్టీ టిడిపి అన్నారు. చట్ట సభలో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్లు పెట్టేంతవరకు మీ తరపున మేం పోరాడుతామని అన్నారు.. ఎవరికైనా రాజకీయంగా ప్రాముఖ్యత ఇవ్వలేకపోతే, స్థానాని కేటాయించకపోతే నామినేటెడ్ పోస్టుల్లో పెట్టే బాధ్యత మాది అనిఅన్నారు. ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ ఉటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచే యటానికి ఇంతకుముందు అర్హత లేదని, ఎంతమంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. పాత చట్టాన్ని రద్దుచేస్తామని చంద్రబాబు హామీనిచ్చారు.

**చట్టబద్ధంగా కులగణన:** బీసీల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ ప్రభుత్వం 300 మందిని పొట్టన బెట్టుకుందన్నారు.. వేల మందిపై అక్రమ కేసులు పెట్టారన్నారు.. ఇది రాజకీయంగా ఎదుగుతున్న బిసిలను అణచివేసే ధోరణి అని అన్నారు.. అందుకే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.

**బీమా ద్వారా రూ.10లక్షల పరిహారం:** గతంలో అమలు చేసిన విద్యా పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని చంద్రబాబు తెలిపారు.. అన్ని రెసిడెన్షియల్ స్కూల్‌ను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.. షరతులు లేకుండా విదేశీ విద్యను ప్రపంచంలో ఎక్కడ చదువుకోవాలన్నా అవకాశం కల్పిస్తామన్నారు.. పీజీ విద్యార్థులకు కూడఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తామని తెలిపారు. స్టడీ సర్కిల్,విద్యోన్నత పథకాలను తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. చ oద్రన్న బీమా కిందమట్టి ఖర్చులకే కాకుండా గతంలో రూ.5లక్షలు మీఇంటికి పంపించే వాళ్లమని, ఈసారి నుంచి ఎవరు చనిపోయినా రూ.10లక్షలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. పెళ్లికానుకను పున: ప్రారంభిస్తామని తెలిపారు.. ఘనంగా పెళ్లి చేసేందుకు రూ.1లక్ష అందిస్తామని, లంచం తీసుకుని కులధృవీకరణ ఇచ్చే విధానాన్ని రద్దుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత కుల దృవీకరణ ఇచ్చే వ్యవస్థకు శ్రీకారంచుడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిసి భవనాలు, కమ్యూనిటీ భవనాలు మొదటి సంవత్సరంలోనే పూర్తిచేసే బాధ్యత తెలుగుదేశం-జనసేన పార్టీదే అన్నారు.10సూత్రాలతో వెనుకబడిన వర్గాల వారి కోసం బీసీ డిక్లరేషన్‌ను తీసుకువచ్చామని, మీదశా,దిశా మార్చటానికి ఇదొక అవకాశం అన్నారు. 40ఏళ్లుగా నన్ను ఆదరించారని, మీ రుణం తీర్చుకోవటానికి జయహో బీసీ కింద బీసీ డిక్లరేసన్‌ను ప్రకటించామని చంద్రబాబు తెలిపారు. బీసీలంటే నీ పల్లకి మోసే బోయీలనుకున్నావా? జగన్ అని ప్రశ్నించారు బీసీలు బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్ బోన్ సొసైటీ అని నిరూపించటానికి ఈ జయహో బీసీ పెట్టామన్నారు. తాను , పవన్ కళ్యాణ్ సమాజం కోసం కలిశామని, నాకు సిఎం పదవి కావాలని ఈ కలయిక పెట్టుకోలేదని అన్నారు.. అధికారం కోసం పవన్ కలవలేదన్నారు.. ఎపి హితం కోసం. రాష్ట్రాన్ని బాగుచేయటం కోసం కలిశామన్నారు.. భావితరాల భవిష్యత్ కోసం పోరాడేందుకు మేం ధర్మపోరాటం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. వైకాపా ఓటమి తప్పదని, ఇంకో రెండు మూడు మీటింగులు జరిగితే వైకాపా అడ్రస్ గల్లంతు అవుతుందని, ఆపార్టీకి డిపాజిట్లు కూడా రావని అన్నారు.

**మంగళగిరి వాసులకు ఈ హామీలిస్తున్నాం:** మంగళగిరిలో ఉండే ప్రతిఒక్కరికీ పూర్తి హక్కులు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందిస్తామన్నారు.. పేదలకు 20వేల టిడ్కో ఇల్లు నిర్మిస్తామని, మంగళగిరి చేనేతకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చేలా ఆదాయం పెంచే కార్యక్రమాన్ని లోకేష్ చేశారని, టాటా సంస్థ భాగస్వామ్యంతో వీవర్స్ శాల పెట్టి ఆదాయం రెట్టింపు చేశారన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. తాడేపల్లి పరిధిలో యూ-1 ఎత్తేస్తామన్నారు.. తద్వారా మీ భూములు మీరు యథేచ్ఛగా అమ్ముకోవచ్చని అన్నారు.. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం పవన్ నేను పోరాడుతున్నామని, సూపర్6 కింద అన్నివర్గాలను ఆదుకుంటామని అన్నారు.

## బ్యాంకులకు జూన్ నుండి వారానికి 5 రోజుల పని!

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** దేశంలోని ఎల్ఐసీతో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇప్పటికే వారానికి 5 రోజుల పని విధానం అమల్లో ఉంది. ఇదే తరహాలోనే వారంలో ఐదు రోజుల పనిదినాలు ఉండేలా చూడాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేశాయి. అంతేకాకుండా దఫదఫాలుగా చర్చలు కూడా జరిపాయి. దీంతో బ్యాంకు ఉద్యోగుల శ్రమ, వారిపై పడే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని కేంద్రం సానుకూలంగా స్పందించింది. వారంలో ఐదు రోజుల పని విధానాన్ని ఈ సంవత్సరం నుండి అమలయ్యే అవకాశం ఉన్నట్లు బ్యాంకు ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపితే జూన్ నెల నుండి అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశాయి.

శ్రీ రాణి భావి గంగమ్మ దేవాలయం
రేకులకుంట (గ్రా), బి.మఠం (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/34/2024, Dt: 17.01.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement. gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

# ఎండలు మండుతున్నాయ్

**విజయవాడ.మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మార్చి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి.ఉక్కపోత అధికంగా ఉంది.ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది.ఎండ,ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.జనం వీధుల్లోకి రావడానికి భయపడుతున్నారు.ప్రధానంగా వృద్దులు,పాఠశాలల విద్యార్థులు,తోపుడు బండి తదితర చిన్న వ్యాపారులు,ఇతరులు ఎండలు తీవ్రతతో ఇబ్బంది పడుతున్నారు. నిజానికి గత నెలాంతం నుంచే ఎండలు తీవ్రత ఎక్కువగానే ఉన్నా,రాత్రి సమయంలో కొంత శీతల వాతావరణం ఉండటం జనం తట్టుకున్నారు.సాదారణంగా మార్చి మూడవ వారంలో(మార్చి21వతేది) నుంచి ఎండ తీవ్రత ఆరంభమవుతుంది.అటువంటిది ఈ ఏడాది ఎండలు మార్చినెల ముందు నుంచే తమ ప్రభావం చూపిస్తున్నాయి.ఎండ తీవ్రత ఈ ఏడాది ఇదే రీతిలో మే నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంటుందంటున్నారు.దాదాపు 8 ఏళ్ళ కితం మార్చి రెండవ వారంలో రికార్డు స్థాయిలో రాష్ట్రంలో ఎండ తీవ్రత సగటున 40 డిగ్రీలు నమోదైంది.అదే ఏడాది మార్చి మూడ వారం నాటికి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.వాతావరణ శాఖ అధికారులు ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ఏడాది మార్చి మొదటి వారంలోనే సగటున ఉష్ణోగ్రత 33డిగ్రీలు ఉందని,ఒక్కటి రెండు చోట్ల 36 డిగ్రీలు వరకు ఉందంటున్నారు. మంగళవారమైతే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సగటున 33 నుంచి 24 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి,ఈ పరిస్థితుల్లో ఇంటర్ తదితర పరీక్షల విద్యార్థులు ఉక్కపోతకు, ఎండవేడిమికి ఇబ్బంది పడ్డారు.2016లో మాదిరిగానే ఈ నెల్లోను మార్చి రెండవ వారం నాటికి సగటు సాధారణ ఉష్ణోగ్రత స్థాయిని దాటి 40 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు.ఈ తీవ్రమైన ఎండలకు ఎండలకు ఎల్:నిన కారణమని భారత వాతావరణ శాఖ చెబుతుంది.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:229 | DAY - KUIL SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 463638 | 1st Prize Rs.100000/- 675802 |
| 2nd Prize Rs.7000/- 50250 | 2nd Prize Rs.7000/- 50818 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05331 13643 18257 31839 52657 | 01801 07288 27303 29691 42887 |
| 74325 74819 81076 81191 98512 | 45511 69767 71168 74673 92471 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0342 1311 1821 2116 4740 5105 5979 | 0180 1435 2112 2507 3369 4775 7062 |
| 6036 7293 9879 | 7315 8069 8667 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1268 1608 3197 3939 5817 5976 6309 | 0014 2657 2829 3321 3683 3803 4292 |
| 6394 7495 9796 | 4885 6184 7003 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1323 3085 4866 6142 7962 9016 | 0091 1438 2548 4454 5729 7087 8497 |
| 0045 1327 3238 4875 6275 7997 9042 | 0162 1465 2560 4459 5869 7137 8665 |
| 0202 1446 3557 4933 6355 8013 9104 | 0169 1512 2598 4505 5893 7154 8668 |
| 0304 1563 3776 4971 6478 8041 9116 | 0342 1579 3135 4679 5910 7156 8679 |
| 0401 1576 3880 5281 6550 8086 9194 | 0410 1580 3164 4723 6095 7407 8687 |
| 0408 2032 3901 5300 6869 8200 9264 | 0543 1622 3196 4849 6367 7452 8730 |
| 0451 2108 3972 5309 7120 8204 9317 | 0643 1696 3224 4879 6398 7471 8911 |
| 0549 2615 4134 5475 7196 8379 9360 | 0645 1866 3437 4924 6606 7534 8989 |
| 0552 2690 4265 5489 7384 8391 9805 | 0671 1998 3461 5334 6626 7661 9056 |
| 0684 2863 4290 5703 7500 8446 9969 | 0842 2217 3580 5397 6643 7782 9191 |
| 0885 2887 4358 5744 7604 8551 | 0913 2255 3644 5498 6734 8172 |
| 0925 2891 4443 5786 7727 8566 | 0920 2440 3764 5503 6737 8181 |
| 1100 2895 4449 5978 7803 8663 | 0965 2457 4117 5573 6756 8287 |
| 1149 3054 4490 5996 7842 8714 | 1111 2478 4127 5637 6896 8294 |
| 1315 3077 4705 6032 7948 8818 | 1251 2516 4346 5700 7032 8480 |

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:229 | DAY - DEAR SERIES Dr No:229 |
| 1st Prize Rs.100000/- 229390 | 1st Prize Rs.100000/- 327272 |
| 2nd Prize Rs.7000/- 76416 | 2nd Prize Rs.7000/- 51638 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10638 26467 48647 54145 60557 | 04436 06885 11528 22455 34882 |
| 61880 71575 80950 88509 93118 | 42142 45863 46550 70806 75417 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0408 2241 2465 2986 3075 3940 4078 | 0141 1119 2095 2637 2801 4107 7138 |
| 4148 5098 5874 | 7383 7614 8043 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0552 0594 1617 2526 6454 6672 6696 | 1748 2827 4462 5129 5713 6688 7202 |
| 8724 9273 9789 | 8804 9170 9266 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1663 3197 4847 6635 7536 9182 | 0002 1777 3658 4931 6615 7553 8718 |
| 0153 1700 3375 5326 6722 7585 9230 | 0067 1875 3889 4957 6679 7568 8868 |
| 0165 1863 3708 5383 6746 7715 9414 | 0097 2166 3975 4972 6892 7619 8916 |
| 0255 1899 3734 5406 6799 7771 9573 | 0264 2401 4146 5063 6934 7634 8954 |
| 0335 1932 3902 5433 6800 7852 9606 | 0383 2450 4306 5111 7055 8016 9357 |
| 0433 1949 3920 5464 6927 7948 9619 | 0563 2551 4325 5437 7167 8056 9623 |
| 0603 2217 3947 5649 6931 8017 9640 | 0837 2717 4430 5475 7220 8191 9695 |
| 0673 2361 4055 5839 7071 8369 9656 | 1069 2815 4452 5491 7243 8229 9769 |
| 0689 2439 4229 5900 7109 8390 9792 | 1110 3033 4475 5564 7267 8420 9853 |
| 0693 2599 4434 6045 7195 8431 9801 | 1175 3089 4552 5574 7268 8444 9900 |
| 0910 2656 4482 6081 7305 8433 | 1193 3156 4718 5628 7288 8502 |
| 0939 2904 4593 6247 7360 8458 | 1199 3302 4800 5683 7289 8509 |
| 0988 2910 4645 6413 7406 8506 | 1258 3379 4825 5698 7376 8516 |
| 1075 2975 4715 6441 7465 8528 | 1390 3397 4890 5858 7509 8542 |
| 1344 3035 4751 6481 7509 8899 | 1391 3494 4895 6403 7549 8543 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:229 | DAY - VAIRAM SERIES Dr No:88 |
| 1st Prize Rs.100000/- 415122 | 1st Prize Rs.50000/- 532743 |
| 2nd Prize Rs.7000/- 08549 | 2nd Prize Rs.7000/- 79983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11530 13460 22066 22544 28981 | 03854 20839 23666 34542 44250 |
| 36831 48625 74296 85341 86043 | 56108 58302 62246 67111 94324 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0100 0146 1601 2267 3234 5068 5909 | 0701 0706 2646 3205 3231 4023 4844 |
| 5980 6556 9859 | 5278 5393 5603 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0306 1124 2697 2810 4662 7207 7848 | 1275 2104 2898 3065 3333 3397 3656 |
| 9139 9543 9681 | 6545 6828 7002 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0036 1944 3943 5124 6269 8018 9521 | 0091 1735 3137 5590 7205 8417 9301 |
| 0243 1992 4100 5191 6335 8097 9542 | 0230 1783 3211 5634 7437 8466 9331 |
| 0337 2089 4210 5241 6538 8359 9555 | 0409 1825 3229 5734 7456 8504 9354 |
| 0644 2106 4325 5299 6696 8385 9564 | 0528 2032 3414 5923 7467 8536 9388 |
| 0673 2141 4383 5370 6766 8493 9584 | 0979 2124 3796 6043 7562 8629 9440 |
| 0704 2297 4391 5475 6878 8506 9622 | 0996 2148 4322 6083 7782 8674 9475 |
| 0829 2551 4710 5567 6991 8517 9642 | 1122 2153 4371 6180 7798 8701 9626 |
| 0854 2593 4713 5594 7158 8842 9751 | 1313 2247 4777 6266 7855 8704 9881 |
| 0882 2730 4758 5667 7223 8900 9808 | 1335 2283 5008 6280 8021 8879 9906 |
| 1067 3017 4781 5710 7228 8952 9934 | 1414 2474 5098 6572 8053 8935 9956 |
| 1115 3027 4798 5720 7271 8965 | 1430 2485 5155 6752 8087 8937 |
| 1352 3035 4870 5768 7432 8993 | 1463 2497 5178 6816 8148 9125 |
| 1483 3205 5003 6103 7507 9140 | 1508 2630 5195 6827 8150 9170 |
| 1754 3716 5060 6144 7602 9455 | 1513 2706 5408 6961 8353 9194 |
| 1907 3854 5083 6211 7686 9459 | 1588 3039 5480 7172 8378 9233 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:229 | DAY - MANI SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 254331 | 1st Prize Rs.50000/- 824930 |
| 2nd Prize Rs.7000/- 83222 | 2nd Prize Rs.7000/- 18349 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12741 37063 42375 44896 53806 | 12736 17373 26830 36935 37145 |
| 65914 66418 84305 89855 93573 | 53582 73080 80163 81296 87085 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0730 1406 1924 3476 4102 4242 7001 | 0135 0240 1714 3336 3371 4824 5166 |
| 7190 7243 8974 | 5326 5631 9180 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1329 1806 2978 4937 5337 6991 7202 | 0669 2353 2643 2650 4520 4876 5285 |
| 7621 8115 9274 | 5464 5695 9245 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0190 2045 3265 5335 6187 7442 9313 | 0028 1121 2875 4316 5946 7368 8768 |
| 0236 2099 3421 5395 6494 7492 9413 | 0032 1290 3163 4453 5962 7370 8899 |
| 0254 2124 3489 5454 6495 7674 9586 | 0094 1483 3186 4586 6081 7480 8945 |
| 0257 2150 3549 5464 6573 7721 9714 | 0158 1518 3246 4603 6225 7522 9081 |
| 0545 2244 3631 5476 6612 7736 9727 | 0180 1614 3268 4760 6466 7619 9408 |
| 0677 2265 3841 5499 6779 8073 9820 | 0269 1644 3481 4820 6498 7754 9522 |
| 0958 2431 4057 5520 6797 8112 9835 | 0298 1763 3554 4884 6634 7869 9578 |
| 0976 2673 4232 5580 6896 8298 9844 | 0350 1907 3691 5157 6636 7967 9628 |
| 1022 2708 4464 5683 6907 8318 9849 | 0364 2088 3733 5172 6677 8114 9751 |
| 1139 2752 4537 5773 6927 8351 9863 | 0445 2180 4065 5356 6742 8128 9996 |
| 1583 2767 4850 5922 6937 8484 | 0478 2211 4099 5401 6871 8412 |
| 1676 3093 4925 5961 6994 8672 | 0518 2453 4190 5558 6886 8524 |
| 1861 3171 5004 6077 7150 8771 | 0540 2464 4209 5603 7050 8526 |
| 1904 3218 5079 6117 7297 9271 | 0860 2512 4227 5690 7068 8714 |
| 1979 3261 5244 6138 7358 9298 | 1024 2635 4278 5715 7348 8735 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:229 | DAY - VISHNU SERIES Dr No:229 |
| 1st Prize Rs.50000/- 734408 | 1st Prize Rs.50000/- 734172 |
| 2nd Prize Rs.7000/- 42877 | 2nd Prize Rs.7000/- 82444 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08663 26036 38328 46442 54312 | 20577 20986 22172 38973 44234 |
| 55138 56571 68688 73290 91268 | 45140 50899 64119 84519 86553 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0686 1494 2434 2632 4709 6526 8635 | 0195 1263 2244 3275 5824 6968 7389 |
| 9486 9533 9898 | 8060 8489 8591 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0440 1154 1411 4816 4946 6429 6806 | 0545 2306 2895 3452 3881 5005 5045 |
| 7128 8479 9376 | 5293 5844 8863 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1148 2776 4355 6351 7868 9095 | 0175 1969 3398 4628 5796 7040 9359 |
| 0035 1244 2907 4359 6444 7976 9330 | 0274 2134 3648 4663 5798 7250 9468 |
| 0220 1370 3261 4870 6477 7982 9377 | 0384 2279 3650 4676 5887 7293 9539 |
| 0226 1446 3400 4909 6622 8109 9426 | 0506 2485 3653 4684 5912 7297 9625 |
| 0275 1448 3626 5107 6767 8372 9440 | 0665 2550 3664 4708 6003 7398 9632 |
| 0431 1632 3635 5136 6797 8448 9664 | 0669 2643 3703 4802 6121 7412 9727 |
| 0568 1643 3775 5267 6951 8484 9724 | 0746 2741 3748 4833 6276 7440 9836 |
| 0594 1804 3776 5269 6960 8636 9813 | 0829 2747 3870 4984 6461 7460 9911 |
| 0661 1819 3941 5301 7081 8661 9814 | 0985 2932 3873 5043 6513 7651 9912 |
| 0774 1944 4000 5328 7148 8664 9838 | 0991 3064 3996 5099 6698 7875 9938 |
| 0781 2106 4159 5386 7333 8704 | 1015 3072 4185 5111 6733 8052 |
| 0818 2393 4162 5459 7344 8911 | 1408 3092 4203 5292 6750 8281 |
| 1029 2481 4226 5929 7431 9036 | 1492 3106 4382 5508 6878 8438 |
| 1068 2600 4272 6070 7444 9066 | 1683 3271 4475 5674 6936 8634 |
| 1089 2766 4343 6294 7696 9083 | 1833 3301 4573 5743 6989 9010 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:05/03/24

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:229 | DAY - LION SERIES Dr No:88 |
| 1st Prize Rs.50000/- 192499 | 1st Prize Rs.50000/- 967105 |
| 2nd Prize Rs.7000/- 79225 | 2nd Prize Rs.7000/- 45359 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13804 24933 35515 46124 57519 | 12865 23361 34215 34839 45630 |
| 68663 79582 81236 81842 92850 | 56979 67473 78806 89435 91196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3189 3952 4745 4893 5183 5353 6236 | 1582 1661 2599 3180 3731 4718 5122 |
| 7777 8016 9385 | 6775 7377 9107 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 3070 3441 3492 3808 6049 6160 6926 | 0154 0738 1488 1698 3393 5712 5726 |
| 7715 8773 8799 | 5781 7458 9260 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0107 1632 3285 4688 5839 7171 8972 | 0018 1061 2318 3860 5778 7340 8912 |
| 0201 1686 3294 4909 5876 7523 9267 | 0023 1171 2330 3874 6044 7438 8968 |
| 0263 1970 3404 5049 5970 7566 9285 | 0145 1299 2360 3943 6148 7465 8993 |
| 0383 2004 3516 5051 5973 7634 9293 | 0256 1316 2590 4008 6175 7507 9152 |
| 0608 2099 3608 5093 6052 7669 9309 | 0394 1502 2772 4087 6205 7797 9323 |
| 0656 2107 3619 5137 6345 7714 9376 | 0522 1530 2840 4202 6339 8116 9495 |
| 0681 2408 3660 5191 6400 7807 9511 | 0531 1570 2980 4665 6600 8186 9653 |
| 0752 2550 3689 5223 6673 7810 9723 | 0553 1743 3124 4696 6847 8189 9866 |
| 0834 2690 3937 5284 6816 8011 9857 | 0587 1887 3215 4777 6945 8195 9902 |
| 0960 2729 4110 5366 6948 8012 9864 | 0618 2019 3272 4811 6987 8253 9914 |
| 1056 2806 4151 5541 7059 8522 | 0707 2031 3469 4878 7041 8270 |
| 1167 2869 4248 5652 7100 8644 | 0790 2033 3573 5304 7075 8414 |
| 1183 2980 4350 5675 7121 8704 | 0894 2106 3621 5497 7090 8539 |
| 1319 3160 4387 5706 7151 8710 | 0973 2219 3661 5608 7238 8619 |
| 1456 3270 4682 5811 7164 8738 | 1006 2232 3748 5741 7327 8641 |

# "నాకు ఒక కల ఉంది" పేరిట సీఎం జగన్ సరికొత్త నినాదం

### విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తున్న పార్టీ క్యాడర్

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామనే దీమాతో అధికార వైకాంగ్రెస్ పార్టీ వ్యూహత్మకంగా అడుగులు వేస్తోంది.ఎక్కడిక్కడ జనాన్ని ఆకట్టుకునే దిశలో నూతన నినాదాలతో ప్రజల మధ్యకు వెళ్తుంది.ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సిద్ధం పేరుతో సభలను నిర్వహిస్తోంది. ప్రాంతాల వారిగా భారీ సభలను నిర్వహిస్తుంది.సీఎం జగన్ కేంద్రీకృతంగా ఈ ప్రచార సభలు జరుగుతున్నాయి.ఆ క్రమంలోనే ప్రభుత్వ కార్యక్రమాలపై సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి ఇస్తున్న సందేశాలను లేఖలు రూపంలో ఇంటింటికి అందిస్తున్నారు.సందర్భోచిత నినాదాలతో పేక్లీలు,వినైల్స్,కటౌట్‌లు,బోర్డులు పెడుతున్నారు.పల్నాడులో ఈ నెల 10న సిద్ధం ఆఖరి సభ జరుగుతుంది.సిద్ధం సభలు విజయవంతమవుతున్నట్లు అనుహ్యాంగా జనం తరలివస్తున్నట్లు అధికార పక్షం చెబుతుంది.ఈ క్రమంలో తాజాగా ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైకాంగ్రెస్ పార్టీ నూతన నినాదం " నాకు ఒక కల ఉంది " పేరిట ప్రచారాన్ని ప్రచారాన్ని ప్రారంభించింది.కార్యకర్తలు " నాకు ఒక కల ఉంది పేరిట జగన్ ఆయా సంక్షేమ పథకాల సందర్భంలో లబ్ధిదారులతో ఉన్న ఛాయా చిత్రాలను పోస్టర్లు,హోర్డింగులు,బ్యానర్లుగా ప్రచారం చేస్తుంది." అవ్వాతాతల కల.నా కల". యువత కల నా కల" అక్కచెల్లెమ్మల కల ,నా కల" రైతు కల,నా కల" ఇలా వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలను ఆకట్టుకునే రీతిలో ఏపీ సీఎం జగన్ ఆదేశాల మేరకు వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని సాగిస్తున్నాయి.దాదాపు రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో.పట్టణాల్లో వార్డుల్లో,నగరాల్లో డివిజన్‌లో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఓటర్లను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.సిద్ధం సభల పరంపరలో పల్నాడులో చివరిగా జరిగే సభకు దాదాపు 15లక్షల మంది వస్తారని వైకాంగ్రెస్ పార్టీ పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉంది.ఈ నూతన ప్రచార కార్యక్రమంతో పాటు వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ప్రారంభించనున్నదంటున్నారు.ఇక ప్రతి పోలింగ్ బూత్ కమిటీ పరిధిలో విస్తృత స్థాయిలో వైకాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి పర్యటిస్తూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి,వారితో అప్పటికప్పుడు అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నారు.ఎవ్వరికైనా సంక్షేమ కార్యక్రమాలు వస్తూ ఆగిపోతే,వాటిని తిరిగి దారిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

## శ్రీశైల మల్లన్న చెంత భక్త జనసంద్రం

>> అవసరమైన వైద్యశిబిరాలు,ఉచిత మంచీనీరు,తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసింది.మండుటేండను సైతం లెక్కచేయకుండా వెంకటాపురం నుండి నట్టడవి మొట్ల మార్గన మల్లన్నను మనస్సులో స్మరించుకుంటూ కైలాసద్వారం వద్దకు చేరుకుంటున్నారు.అక్కడికి చేరుకున్న భక్తులకు సేద తీరేందుకు చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం,వైద్య శిబిరాలు,అత్యవసర సమయాలకు అంబులేన్స్‌లు తదితర వంటివి ఏర్పాట్లు గావించారు. శివ మాలలో వచ్చిన స్వాములు శివదీక్ష శిబిరాలకు చేరుకోని ఇరుముడిని సమర్పిస్తున్నారు.శివస్వాములకు తగిన సమయంలో దర్శనం కల్పిస్తుండడంతో వారు పునితులౌవుతున్నారు.ఈక్రమంలోనే మరికొందరు భక్తులు పాతళగంగకు చేరుకోని పుణ్యస్నానాలు అచరించి తమ మ్రొక్కులను తీర్చుకుంటున్నారు. దర్శనం క్యూలైన్లన్ని భక్త సంద్రంతో కిటకిటాలాడుతున్నాయి. ఈక్రమంలోనే సూదూర ప్రాంతాల నుండి వచ్చిన వాహనాలకు పార్కింగ్ స్థలాలు,పుర వీధుల్లో పారిశుధ్యం,శౌచలయాలు,నిరంతర మంచినీటి సరఫరా,చలువ పందిళ్లు,భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా భక్తులు తిరిగేందుకు 10 బస్సులు,తదితర వంటి వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి ఏర్పాట్లు చేసారు. భక్తులను అలరించేందుకు ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్ర మాలను నిర్వహిస్తోంది. ప్రతి భక్తుడికి అవసరమైనన్ని లడ్డు ప్రసాదాలను దేవస్థానం అందుబాటులో ఉం చుతుంది. ఈక్రమంలోనే జిల్లా అధికార యంత్రాంగం,దేవస్థానం సిబ్బందిని దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు విధుల్లో అప్రమత్తం చేస్తున్నారు.

### వారం - వర్జ్యం

**తేది: 06-03-2024,బుధవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
దశమి ఉ 6:32, ఏకాదశి తె 4:13,
పూర్వాషాఢ మ 2:51,
వ.రా. 10:15-11:44 ,
దు:మ 12:03-12:50,
శుభ సమయం ఉ 9:15-9:40,
రాహుకాలం మ. 12:00-1:30 వరకు.

### వార్తాఫలం

**మేషం**:సకాలంలో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. రాజకీయ అనుకూల్యత ప్రాప్తిస్తుంది.

**వృషభ**:కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి అవకాశాలు అందుకుంటారు.

**మిథునం**:బరువు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు.కోపం వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం**: దూర ప్రయాణాలు లాభిస్తాయి. నూతన ఒప్పందాలు ముడి పడతాయి.

**సింహం**: దైవానుగ్రహం మీకు ఉంటుంది. కొన్ని సంఘటనలు దాన్ని ధ్రువ పరుస్తాయి.

**కన్య**: ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**తుల** : క్రయవిక్రయాలలో ప్రోత్సాహంపొందుతారు.ఆహ్వానాలు లభిస్తాయి .

**వృశ్చికం**:వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సహాయం అందుతుంది .

**ధనుస్సు**:ఉద్యోగాల స్థాన మార్పులు ఉంటాయి. రాజకీయాల్లో ప్రవేశం అనుకూలం.

**మకరం** :మిత్రుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం**:ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది.గృహ సమస్యల నుండి బయటపడతారు.

**మీనం** :వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 35 పేజీలు: 12 వెల: 6.50



ఇక ప్రతియేటా జూన్20 'రెవెన్యూడే'గా నిర్వహణ 10

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి: ముంబయి హైకోర్టు 11




మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
అంటే 140 కోట్ల భారతీయుల కలలను నెరవేర్చడం
మన సంకల్పం వికసిత భారత్
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
cbc 22201/13/0329/2324




మంగళవారం విశాఖలో 'విజన్ విశాఖ' సదస్సులో మాట్లాడుతున్న సిఎం జగన్

## మళ్లీ సిఎంగా ప్రమాణం

# విశాఖలోనే..

### ఎన్నికల తర్వాత ఇక్కడి నుంచే పాలన

### హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ అభివృద్ధి

### అమరావతికి వ్యతిరేకం కాదు: సిఎం జగన్ కీలక ప్రకటన

**విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ రాజధానిపై సీఎం జగన్మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యాలు చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేసి, ఇక్కడి నుంచే పాలన సాగిస్తానని ప్రకటించారు.ఎన్నికలలో ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచి విశాఖ నుంచే పరిపాలన కొనసాగిస్తానన్నారు. విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అమరావతిని శాసన రాజధానిగా, విశాఖను పాలన రాజధానిగా కొనసాగిస్తానన్నారు. విశాఖ చాలా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ నగరాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. తాను అమరావతి రాజధానికి , అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఆయన స ష్టంచేశారు. మంగళవారం విజన్ విశాఖ పేరిట పారిశ్రామికవేత్తలతో ఒక హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విశాఖలో వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే విశాఖ చాలా త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రానికి విశాఖ బ్యాక్ బోన్‌గా ఉండబోతోందన్నారు. ఒకవైపు అభివృద్ధితోపాటు వ్యవసాయరంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. ప్రసుత్తం వ్యవసాయం ఏపీలో 70శాతం వృద్ధి సాధించిందన్నారు. చాలా రంగాల్లో దేశంలోని కొన్ని రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం మెరుగైన స్థానంలో ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని సీఎం చెప్పారు. ప్రస్తుతం అమరావతిలో కనీస సదుపాయాలు లేవన్నారు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పనకు లక్ష కోట్ల పెట్టుబడి ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిన హైదరాబాద్‌ను కోల్పోయామని మన రాష్ట్రం చాలా నష్టపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్థలు చాలా వరకు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖను హైదరాబాద్ కంటే మిన్నగా అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. మనరాష్ట్రానికి సముద్రతీర ప్రాంతాలు విశాఖతోపాటు రామయ్యపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు ఉన్నాయన్నారు. వీటిని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన నూతన పారిశ్రామిక విధానంవల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలతో 30లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. స్వార్థ రాజకీయాలతో కొందరు కోర్టులో కేసులు వేసి సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారన్నారని దుయ్యబట్టారు.గత అయిదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఇదీఇలాఉండగా, విశాఖపర్యటనలో భాగంగా ఆయన జీవింఎంసీ,వీఎంఆర్‌డీఏకి చెందిన దాదాపు 1500కోట్ల >>2



## మంత్రి జయరామ్ రాజీనామా

### వైఎస్సార్సీకి కూడా గుడ్‌బై చెబుతున్నట్లు వెల్లడి

### టిడిపి అభ్యర్థిగా గుంతకల్లు నుంచి పోటీ చేసే యోచన

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కార్మిక,ఉపాధి కల్పనశాఖా మంత్రి గుమ్మనూరు జయరాం సంచలన నిర్ణయం తీసుకున్నారు.తన ఎంఎల్‌ఏ,మంత్రి పదవులతో పాటు వైకాంగ్రెస్ పార్టీ రాజీనామా చేస్తున్నట్లు ఆయన విజయవాడలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏపీలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు ఎంఎల్ఏలు, ఎంపీలు రాజీనామాలు చేస్తూ వస్తున్నారు.పార్టీ వచ్చే ఎన్నికల్లో వారి తిరిగి టిక్కెట్టు ఇవ్వలేదనే అసంతృప్తితో పార్టీని వీడుతున్నారు. ఇదే విషయాన్ని జయరామ్ మీడియాతో చెబుతూ తాను ఈ రోజే మంగళగిరిలో జరిగే జయహో బీసీ సమావేశంలో టీడీపీలో చేరుతున్నట్లు వివరించారు. సీఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు తమకు నచ్చలేదన్నారు.తాడేపల్లిలో ఇద్దరు పూజారులు ఉన్నారన్నారు.మందిరంలో శిల్పం మాదిరిగా జగన్ తయారయ్యారని పరోక్ష విమర్శలు చేసారు. సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి ఏం చెబితే జగన్‌కు అదే వేదం అని అన్నారు.వారు నిజం చెబుతున్నారా? క్షేత్ర స్థాయి పరిస్థితులు ఏమిటన్న ఆలోచన ఉండటం లేదన్నారు. ఎందుకు ఇంతమంది నమ్మకమైన ఎంపీలు,ఎంఎల్ఏలు పార్టీ విడిచి వెళ్తున్నారనే ఆలోచన సీఎం జగన్ చేయడం లేదన్నారు.ఈ సారి కర్నూలు ఎంపీగా పోటీ చేయాలని జగన్ తనను కోరారని,.కానీ ఆ ప్రతిపాదన తనకు నచ్చలేదన్నారు.రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా గుంతకల్లు నుంచి పోటీ చేస్తానని గుమ్మనూరు జయరాం చెప్పారు.వచ్చే ఎన్నికల్లో జగన్ అహంభావమే ఆయనను అధికారం నుంచి గద్దె దించుతుందన్నారు,టీడీపీ.జనసేన కూటమి భారీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు.

జగన్ జనంలోకి రాకుండా వాస్తవ పరిస్థితులు తెలుసుకుండా తాను గెలుస్తాననే పిచ్చి భ్రమలో ఉన్నారన్నారు.తాను ఎంత చెబితే జనం అంత అనుకుంటున్నారన్నారు. జగన్ ఎవ్వ రైతే వచ్చే ఎన్నికల్లో గెలవరని పక్కన పెట్టారో వారంతా భారీ మేజార్టీతో గెలు స్తారని దీమా వ్యక్తం చేసారు. తన అభిమతానికి విరు ద్ధంగా కర్నూలు ఎంపీ సీటుకు తనను ఎలా ఎంపిక చేసారో అనే ప్రశ్నకు జగన్ దగ్గరగాని ఆయన పూజారులకు గాని తెలియదన్నారు.

# బిసిల రుణం తీర్చుకునేందుకే 'డిక్లరేషన్'

## శాసించే స్థాయికి బిసిలు ముందుకు

### జయహో బిసి సభలో పవన్

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ సంస ్కృతి సంప్రదాయాలకు వెన్నెముక బీసీ కులాలే అని, బీసీ కులాలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేమని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉండి కూడా బీసీల ప్రాణ రక్షణకు చట్టాలు చేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు.. మంగళగిరి ఇక్కడ జరిగిన జయహో బీసీ సభలో పవన్ మాట్లాడారు..బీసీలు ఐక్యతతో ఉంటే ఏ వైకాపా భూతానికి భయపడాల్సిన పనిలేదన్నారు. ఐక్యంగా ఉంటేనే ఆ భూతాన్ని ఎదుర్కోగలమని అన్నారు. సంఖ్యా బలం ఉండే బీసీ కులాలే కాదు.. అల్పసంఖ్యాక బీసీలు కూడ అభివృద్ధి చెందాలని, శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సంరక్షణ కోసం బీసీ డిక్లరేషన్‌ను జనసేన-టిడిపి కూటమి విడుదల చేసిందన్నారు. జగన్ అధికారంలోకి రాగానే బీసీల పొట్టకొట్టారన్నారు. కృత్రిమ ఇసుక కొరత సృష్టించి 30 లక్షల మంది భవన నిర్మా కార్మికులను రోడ్డుపడేశారన్నారు. దాదాపు 30 మంది కార్మికులు బలవన్మరణాలకు కారకుడయ్యారన్నారు. అందరికీ చెందాల్సిన ఇసుక, క్వారీలను ఒకకంపెనీకి కట్టబెట్టి కోట్లు కొల్ల గొట్టారన్నారు. **వైకాపా బీసీ గర్జన** >>2

50ఏళ్లు నిండిన వారికి నెలకు రూ.4వేల పెన్షన్

'సబ్‌ప్లాన్' ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు

బీసీలులేకుంటే సమాజం ముందుకెళ్లదు-నాగరిక తకు మూలం బీసీలే

బీసీలను పల్లకి మోసే బోయీలుగా చూస్తున్న జగన్

'జయహో బీసీ' సదస్సులో చంద్రబాబునాయుడు

జనసేన అధినేత పవన్‌తో కలిసి 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ప్రకటన





మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన 'జయహో బిసి' సదస్సులో పాల్గొన్న చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, హాజరైన ప్రజానీకం

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికంగా వెనుకబడినవర్గాల అభ్యున్నతి అభివృద్ధే లక్ష్యంగా టిడిపి-జనసేన బీసీ డిక్లరేషన్ ప్రకటించాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ 10అంశాలతో కూడిన బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'జయహో బీసీ' సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, టిడిపికి 40 ఏళ్లుగా అండగా ఉన్న బీసీల రుణం తీర్చుకునేందుకే డిక్లరేషన్ ప్రకటించామని తెలిపారు. జ్యోతీరావుపూలే ఆశయాలను పాటించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. టిడిపి-జనసేన పార్టీలు బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటాయని, చెప్పేందుకే సమష్టిగా డిక్లరేషన్‌ను ప్రకటిస్తున్నామని అన్నారు. జయహో బీసీ అనేది అందరి నినాదం, విధానం కావాలన్నారు. 153 కులాలతో 56 సాధికార కమిటీలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించామని అన్నారు. తెలుగుదేశం-జనసేన నాయకులతో చర్చించి చరిత్ర తిరగరాయబోయే బీసీ డిక్లరేషన్‌ను మీ ముందుకు తీసుకువచ్చామని తెలిపారు. బీసీల జీవితాల్లో ఒక వెలుగు వచ్చే విధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. బీసీల డిఎన్‌ఏలోనే తెలుగు పార్టీ ఉందన్నారు. **50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4వేల పెన్షన్:** మన ప్రజాప్రభుత్వం వచ్చిన వెంటనే బిసిలకు 50ఏళ్లకే పెన్షన్ ఇచ్చే విధానానికి శ్రీకారంచుడు >>2

## మహిళల భాగస్వామ్యంతోనే దేశం మరింత పురోభివృద్ధి



మంగళవారం తిరుపతిలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

### రాజకీయాల్లోనూ మహిళలు రాణించాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుపతి,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వం స్వయం ఉపాధికోసం అందిస్తున్న రుణాల్లో 70శాతం మహిళలే పొందుతున్నప్పటికీ, మహిళల భాగస్వామ్యం పెరగకపోవడం పట్ల ఆలోచన చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఆత్మనిర్భర భారత నిర్మాణంలో అన్ని వర్గాలు తమదైన పాత్ర పోషిస్తున్నా, మహిళల భాగస్వామ్యం లేకుండా మరింత పురోగతి సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో మహిళా బిల్లు ఆమోదం వంటి చొరవతో భారతప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. మహిళలు రాజకీయాల్లోనూ రాణించాలని, సమాజం మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రాష్ట్రీయ సేవాసమితి (రాస్) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఓహాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ మహిళలు విద్య,ఉద్యోగపరంగానేగాక స్వయం ఉపాధి దిశగా ముందుకు నడుస్తున్నారన్నారు.

ఆచార్య ఎన్జీరంగా అందించిన స్ఫూర్తితో 1981లో గాంధేయవాది పి.రాజగోపాల్‌నాయుడు నేతృత్వంలో స్థాపితమైన రాస్ సంస్థ సర్వోదయ నాయకురాలు డాక్టర్ నిర్మలా దేశ్‌పాండే ఆధ్వర్యంలో గుత్తా ముని రత్నంనాయుడు చేతులమీదుగా రాస్ ముందుకు సాగిన తీరును ఆయన గుర్తు చేశారు. గ్రామీణాభివృద్ధితోబాటు పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం అందించేందుకు >>2

## కేసుల వివరాలు ఇవ్వండి

### డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర డిజిపికి లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై పోలీసులు పెట్టిన కేసుల వివరాలుతెలపాలని చంద్రబాబు పేర్కొన్నారు.

**లేఖలో అంశాలు ఇలా ఉన్నాయి:** కేంద్ర ఎన్నికల సంఘం నిబంధల ప్రకారం. ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. గత 5 ఏళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారని తెలిపారు. ఇలాంటి సందర్భాల్ల సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారంఇవ్వలేదని బాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నానని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేయటానికి ఎన్నికల అభ్యర్థులు తమపై ఎక్కడ ఏ కేసు ఉందనే వివరాలు తెలియజేయాల్సి ఉందన్నారు. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నానని తెలిపారు.. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీసుస్టేషన్ నుంచి సమాచారం పొందటం అనేది ఆచరణ సాధ్యం కాదనిపేర్కొన్నారు. కాబట్టి మీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్ర డిజిపితోపాటు అన్ని జిల్లాల ఎస్పీలకు, ఎసిబి, సిఐడి విభాగాలకు కూడ చంద్రబాబు లేఖను పంపారు.

కాగా, రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వ కుట్రలు జరిగే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే చంద్రబాబు లేఖరాసి వివరాలను కోరారు. నామినేషన్ ప్రక్రియలో అక్రమాలు జరగకుండా ఉండేలా, సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చంద్రబాబు ముందుగానే లేఖ పంపారు.



పాతాళగంగ వద్ద కిక్కిరిసిన భక్తులు

## శ్రీశైల మల్లన్న చెంత

# భక్త జనసంద్రం

### నల్లమల్ల నడకదారులన్నీ శివ నామస్మరణం

### భక్తులతో కిక్కిరిసిపోత్తున్న శ్రీగిరి క్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి5,ప్రపబాతవార్త:** శివనామస్మరణంతో నల్లమలనడకమార్గం అంతా మారుమ్రోగుతోంది. చికటి పడితేమల్లన్న క్షేత్రం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గోలుపుతోంది. ఈ నడక దారులన్ని దాతలచే అన్నప్రసాద వితరణ జరుగుతుంటే, దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు >>2

వార్త

విప్లవాన్ని నిషేధించబోవడం అంటే భేరిని జోకొట్టడం లాంటిదే.

-శ్రీశ్రీ

# 'పొగ' చూరిన చట్టం

రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. పాలకులు చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. అందుకే ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యా సాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి చట్టం చేయాలి. పొగా కు ఉత్పత్తులను నియంత్రించే దిశగా కేంద్రం చేపడుతున్న చర్యలు, చేస్తున్న చట్టాలు ఏమేరకు అమలవుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యపానం, ధూమ పానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ యేడాది యేడాదికి పెంచుతూ ఆదాయ వనరుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొన్ని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టడం ఆహ్వానించ దగ్గ పరిణామమే. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీలకు సంబంధించిన ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూట నలభైకోట్ల మంది ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైఐదు కోట్లకు పైగా రకరకాల పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై, ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఈ పొగాకును పారద్రోలేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా కేంద్ర పెద్దలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మళ్లీ 2003లో ఒకసారి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టానికి రూపకల్పన చేశారు. హోటళ్లు, ఆఫీసులు, ఇంకా ఎన్నో ఈ బహిరంగ ప్రదేశాల్లో చేర్చారు కానీ రోడ్ల విషయం విస్మరించారు. అంతేకాదు ఈ చట్టాన్ని ఎవరు అమలు చేయాలో? తదితర అంశాలు స్పష్టత లేకపోవడంతో కాగితాల్లోకే పరిమితమైపోయింది. ఇక ఇటీవల కాలంలో వీటన్నింటి కంటే అత్యంత ప్రమాదకరమైన హుక్కా కేంద్రాలు పెరిగి పోతున్నాయి. పొగాకుతోపాటు వీటిలో మత్తు మందులు కూడా కలుపుతున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. సిగరెట్, బీడీ తది తర వినియోగంవల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో హుక్కాతో అంతకు మించిన భారీ నష్టం తప్పదని ప్రపంచ ఆరోగ్యసంస్థ పదేపదే హెచ్చరిస్తున్నది. నలభై ఐదు నిమిషాల పాటు హుక్కా పీలిస్తే వంద సిగరెట్లకు సమానమని అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం చేసిన పరిశోధనలో వెల్లడయింది. సిగరెట్ తాగిన వ్యక్తి కంటే హుక్కా పీల్చిన వ్యక్తి తొమ్మిది రెట్లు ఎక్కువగా కార్బన్ మోక్సైడ్ 1.7 రెట్లు నికోటిన్ ప్రభావానికి గురవుతున్నట్లు ఆ పరిశోధనల్లో బయటపడింది. హుక్కా పీల్చడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, మూత్రాశయ కేన్సర్లు, గుండెసంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా కేంద్రాలు ప్రస్తుతం నగరాలు, పట్టణాలను దాటి మండలాలను చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం. ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయి విద్యార్థులు కూడా ఈ హుక్కా కేంద్రాలకు ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో హుక్కా వినియోగం గత పదేళ్లలో విపరీతంగా పెరిగినట్లు అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. హుక్కాపై నిషేధం ఉన్నా అమలు చేయడంలో త్రికరణ శుద్ధి లేకపోవడంతో విస్తరిస్తుంది. చివరకు కొంతమంది శుభకార్యాల్లో జరిపేవిందుల్లో కూడా హుక్కాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకానీ అమలు చేయలేని ఆచరణ సాధ్యంకాని చట్టాలుచేస్తే పెద్ద ప్రయోజనం ఉండదు. ధూమపానం విషయంలో కూడా అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

మీలో మార్పురావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.



జాకబ్ బ్రౌడీ


# పౌర సమాజమే భ్రూణహత్యలపై పోరాడాలి!

**ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవస రమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమ వుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**



డాక్టర్ నీలం సంపత్

స్త్రీ లేని మానవ జాతి జననమే లేదు. స్త్రీ లేకుండా ఈ జగానికి గమనమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టికి జీవమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టే లేదు. ప్రపంచంలో మానవ జాతి సృష్టికి మూలంగా భావించే స్త్రీ పురుషుల్లో ఒకరైన స్త్రీ సృష్టి కార్యంలో సగభాగం కాదు అంతకన్నా ఎక్కువగా మారి నవమాసాలు మోసి నూతన ప్రపంచ సృష్టిలో ప్రధాన భూమికను పోషిస్తున్న వైనం లోకవిదితమే. ఇటీవలే ప్రచురితమైన యూనిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలో రోజుకు రెండువేలకుపైగా ఇల్లీగల్‌గా జరుగుతున్న గర్భస్థశిశు లింగనిర్ధారణ పరీక్షల ఫలితంగా కొనసాగుతున్న భ్రూణహత్యల నేపథ్యంలో 50 మిలియన్ల బాలికలు పిండస్థ దశలోనే ప్రాణాలు కోల్పోయి దేశ జనాభాలో చేరలేకపోతున్నారు. ఫలితంగా దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది స్త్రీలతో, స్త్రీ,పురుషుల నిష్పత్తిలో పెరుగుతున్న ఆంతర్యం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. అదే మిగతా ప్రపంచ దేశాలలో వెయ్యి మంది పురుషులకు 1050మంది స్త్రీలతో అభిలషణీయమైన స్త్రీ పురుష నిష్పత్తి కొనసాగుతుండడం గమనార్హం. దీనికి కారణం పురుషాధిక్య పునాదులపై నిర్మించబడ్డ భారతీయ సమాజమే.ఆ ఆధిపత్య భావజాలమే ప్రధాన అవరోధంగా మారి బాలికల జననాన్ని అడ్డుకుంటుందనేది నిర్వివాదాంశమే. మనుధర్మస్మృతి ఆలంబనగా పుత్రులే వంశోద్ధారకులంటూ,మరణానంతరం వారు చితికి నిప్పంటిస్తేనే పుణ్యలోకాలు లభిస్తాయనీ లేనిపక్షంలో పున్నామ నరకం తప్పదనే భావజాలమొకవైపు, పెరిగి పెద్దదైంతర్వాత పరాయి ఇంటికి వెళ్లి అక్కడే జీవితాంతం గడుపుతూ అత్తారింటి సేవకే అంకితమయ్యే స్త్రీలు, పుట్టింటికి వరకట్నం రూపంలో అప్పులకు కారణమవుతారే తప్ప కుటుంబ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడరనీ, ఫలితంగా వారు కుటుంబానికి ఆస్తిగా ఏనాడూ మారరనే భావన మరోవైపు, కుటుంబాలలో బాలికల పుట్టుకతోపాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషణకు అడ్డొస్తున్నాయి.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానం పిండస్థ దశలోనే గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం చేసే స్కానింగ్ పరీక్ష అయిన ప్రి కన్సీవ్ అండ్ ప్రి నాటల్ డయాగ్నోసిస్ టెస్ట్ గర్భస్థ శిశువులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే అపూర్వమైన వరంగా భావించక తప్పదు. కాని ఆచరణలో వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ వైద్య రంగంలో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం దొడ్డిదారిన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో పరీక్షలో పిండంగా ఉన్నది బాలికేనని నిర్ధారించిన మరుక్షణమే గర్భస్రావంతో అత్యంత కిరాతకంగా భ్రూణహత్యకు గురవుతూ బాలికలపట్ల శాపంగా మారుతుందని చెప్పక తప్పదు.ఈ అత్యంత హేయమైన హత్య నిస్సహాయురాలైన స్త్రీ గర్భంలోనే జరుగుతోంది. దానికి అత్తరూపంలో ఉన్న మరో స్త్రీ ఒత్తిడే ప్రధాన కారణంగా మారుతోంది. సదరు అమానవీయ చర్యపై కనీసం ఫిర్యాదు కూడా చేసే సాహసం చేయడానికి భయపడే మరో స్త్రీ అసహాయత కూడా దీనికి తోడవుతున్న నేపథ్యంలో ముగ్గురు స్త్రీలపై ఒత్తిడితో తల్లిగర్భంలోనే గర్భస్థ శిశువులపై పురుష ప్రపంచం కొనసాగిస్తున్న పాశవికహత్యాకాండ మానవతా వాదుల గుండెల్ని చిదిమేస్తోంది.నిజానికి గర్భస్థశిశువు ఏదైనా రోగంబారినపడి దాని ఎదుగుదల ఆగినప్పుడుసదరు రుగ్మతను శోధించడం కోసం మాత్రమే స్కానింగ్ చేయాల్సి ఉంటుందని వైద్యశాస్త్ర విలువలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో సదరు స్కానింగ్‌లో గర్భస్థశిశు లింగనిర్ధారణచేయడానికి ససేమిరా వీల్లేదు. మెడికల్ ఎథిక్స్ ప్రకారం కూడా ఏ గైనకాలజిస్ట్‌గాని, రేడియాలజిస్ట్ కానీ స్కానింగ్ సెంటర్



గాని గర్భస్థ శిశులింగ నిర్ధారణ చేసి బాలికో లేదా బాలుడోనని తల్లిదండ్రులకు చెప్పడానికి వీల్లేదు.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానంలో భాగంగా గర్భస్థశిశు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం మానవ మేధస్సు కనుగొన్న వైద్యపరికరాలలో ఓ వినూత్న పరికరమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్.తల్లిగర్భంలో పిండంగా ఉన్న గర్భస్థ శిశువులు మానవ శరీర నిర్మాణ శాస్త్రంప్రకారం ఎదుగుతున్నాయో లేదో తెలుసుకోవడంకోసం స్కానింగ్ తప్పని సరైనప్పుడు స్త్రీ వైద్యనిపుణుల రిఫరెన్స్ ప్రకారమే స్కానింగ్ సెంటర్లలో గర్భిణీస్త్రీలకు స్కానింగ్ చేయడం పరిపాటి.రోగాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కనుక్కోవడంద్వారా సదరు రోగంపై మెరుగైన చికిత్సతతో పోరాడే అద్భుతమైన అవకాశాన్నిస్తున్న ఈ స్కానింగ్ మిషన్లను ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు అనివార్యంగా తమ స్కానింగ్ సెంటర్లలో నెలకొల్పక తప్పడం లేదు. కాని ఆచరణలో మాత్రం మెజారిటీ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసంకాకుండా తమ డబ్బుల సంపాదన కోసమే గర్భస్థ శిశువుల లింగనిర్ధారణ చేసి తల్లిదండ్రులకు తెలియచేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల గర్భస్థ శిశులింగనిర్ధారణ కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్‌పై స్కానింగ్ సెంటర్లపై భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరం. ఫలితంగా గర్భస్థ శిశువులు బాలికలేనని నిర్ధారణ జరిగినతక్షణమే అబార్షన్ల రూపంలో భ్రూణ హత్యలకు పూనుకుంటున్నారు. మానవజాతి మనుగడ పట్ల మహోపద్రవంగా మారిన ఈ గర్భస్థ శిశు హత్యాకాండను ఆపాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం 1994లోనే ఓ సమగ్ర చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్నిఉటంకిస్తూ అన్ని హాస్పిటల్స్, స్కానింగ్ కేంద్రాల్లో ఈ చట్ట ఉల్లంఘనపై పెద్దమొత్తంలో విధించబోయే జరిమానాలు, కఠిన శిక్షలు తెలియచేస్తూ హెచ్చరికల బోర్డులు పెట్టాలని ఆదేశాల నివ్వడం గమనార్హం. కానీ స్కానింగ్‌సెంటర్ల యజమానులు చట్టాన్నియధేచ్ఛగా ఉల్లంఘించడంతోపాటు మెడికల్ ఎథిక్స్‌ను తుంగలో తొక్కుతున్నారు.గర్భస్థ శిశుదశ నుండే జెండర్ వివక్షతో పోరాడుతున్న మహిళలు తమ పెంపకంలోనూ, పోషణలోనూ కుటుంబంలో అత్యంత దురదృష్టకరమైన వివక్షకు గురైనా తిరుగులేని పోరాటపటిమతో వాటన్నింటిని తోసిరాజంటూ ఓవైపు తల్లిగా,అత్తగా కూతురుగా, కోడలుగా కుటుంబపరమైన తమ సామాజిక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూనే మరోవైపు అత్యున్నత విద్యను ఆర్జిస్తూ బ్యాంకింగ్, బీమా లాంటి సేవా రంగాలతోపాటు కార్పొరేట్ రంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో, రోదసీలో, క్రీడల్లో, రాజకీయ రంగంలో, పాలనా రంగంలో చివరకు సైన్యంలో సైతం అత్యున్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ పురుషులకు తామేమాత్రం తీసిపోమనే సత్యాన్ని రుజువు చేసుకుంటూ విజేతలుగా తమను తాము ఆవిష్కరించుకోవడం అభినందనీయమే. ఓవైపు సాంప్రదాయ ఉక్కు కౌగిలిలో చిక్కి విలవిల్లాడుతూ, మరోవైపు మనీఆకర్షణతో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ఈ భ్రూణహత్యల తంతు ఆధునిక సమాజంలో పెట్రేగిపోవడానికి ప్రధానమైన కారణం నేటికీ మహిళలు అత్యంత హేయమైన జెండర్ వివక్షతో ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతుండడమేనని చెప్పక తప్పదు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్లుతున్న మహిళలను గౌరవిస్తూ స్త్రీ పురుషుల నిష్పత్తిని అభిలషణీయమైన స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో మహిళల కొరతతో ఒక స్త్రీతో ఒకరికంటే ఎక్కువ మంది పురుషులు వైవాహిక బంధాన్ని పంచుకునే విపత్కర పరిస్థితులు సృష్టించబడి, సంఘజీవనం విధ్వంసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. భ్రూణహత్యలను నిరోధించే బాధ్యత ప్రభుత్వానిదేనని భావించకుండా కుటుంబమేకేంద్ర బిందువుగా పౌర సమాజం కూడా ఈ సామాజిక రుగ్మతపై ఓ నిర్మాణాత్మకమైన పోరాటానికి పూనుకోవాల్సిందే. ఇది జరిగినప్పుడే స్త్రీపురుషుల సమానవత్వంతో ఓఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రజలూ,ప్రజాస్వామికవాదులూ కలగంటున్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవసరమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమవుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస,లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ●

# ఉద్యోగుల భద్రత యజమానుల బాధ్యత

డి.జె.మోహన్‌రావు

మనదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నాలుగు నుండి పది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ యన్.యస్.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కార్యాలయ భద్రత, మానవ ఆరోగ్య భద్రత, పర్యావరణ భద్రతతో సహా అన్ని రంగాల్లో భద్రతా ప్రమాణాలు గురించి అవగాహన కల్పిస్తారు. సామాజిక, పాలన ఎక్సలెన్స్‌కోసం సేఫ్టీ లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టండి అనే థీమ్ ఈ సంవత్సరం తీసుకోబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలు, సంబంధిత సంస్థల సహకారంతో భారత ప్రభుత్వ కార్మిక,ఉపాధిమంత్రిత్వశాఖ 1965 డిసెంబరు 11 నుండి 13 వరకు ఢిల్లీలో నిర్వహించిన పారిశ్రామిక భద్రతపై మొదటి సదస్సు ధృవీకరించింది. జాతీయ రాష్ట్ర భద్రతా మండలి ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై స్వచ్ఛంద ఉద్యమాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, కొనసాగించడానికి 1966 మార్చి 4న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ జాతీయభద్రతా మండలిని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పరిశ్రమ,ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు అనే లక్ష్యాన్ని సాధించడానికి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాణనష్టం, మానవ బాధలను నివారించడానికి, తగ్గించడానికి ఇది ప్రధానంగా అగ్నిభద్రత, విద్యుత్ భద్రత, నిర్మాణ భద్రతతో సహా భద్రతా ఆడిట్, ప్రమాద అంచనా డిజైన్, ఇంజినీరింగ్ సమస్యల అధ్యయనం అత్యవసర నిర్వహణ ప్రణాళిక, సేఫ్టీ రేటింగ్ సిస్టమ్ రంగాలలో కన్సల్టెన్సీ సేవలను అందిస్తుంది. ఒకదేశం ఆర్థికాభివృద్ధికి అక్కడ పరిశ్రమలు ఊతం ఇస్తాయి. ఒక పరిశ్రమల లేదా సంస్థలో పనిచేస్తున్న కార్మికులు లేదా ఉద్యోగులు అన్నివిధాలుగా భద్రంగా ఉంటే నాణ్యమైన ఉత్పత్తి లేదా సేవలు అందుబాటులోకి వస్తాయి.గాయాలు, ప్రమాదాలు లేని పనివాతావరణం ఉద్యోగులను ఆకర్షిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం యాజమాన్యాలబాధ్యత.ఎక్కడైనా భద్రత,ముందు జాగ్రత్త చర్యలు అత్యంత ప్రాధాన్యతనిస్తాయి.ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రతముఖ్యం.ఇది కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదంచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు,కంపెనీ వృద్ధిలో బూస్ట్‌ను చూస్తాం.ఉద్యోగుల భద్రత అనేది కార్మికుల భద్రతను నిర్ధారించడానికి కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం ద్వారా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది.ఉద్యోగులకు భద్రతా విధానాలులేకపోవడం చట్టపరమైన,ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ సురక్షితమైన పని వాతావరణం అవసరం. కార్యాలయాల్లో భద్రతను కలిగి ఉండటం ఉద్యోగులందరి హక్కు. ●

# ప్రజావాక్కు



## ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్ష విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో అధిక భాగంస్కూళ్లలో ఒకరులేదా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్‌నెలల్లో ఇంటర్మీడియేట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు,పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్,స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నది. ఇదిగమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షల విధుల నుంచి ఉపాధ్యాయులను తొలగించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకాలులేకుండా చేశారు. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## అతని కంటే ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు.ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజి అయిపోయారు. చిరంజీవి తమ్ముడు తాను పోటీచేసిన రెండు చోట్లా దారుణంగా ఓడిపోయారు.అయితే ఏంటి?2024 ఎన్నికలలో తన తఢాకా చూపిస్తానంటున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నాడు. జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడం, జనసేనను గెలిపించటమే పవన్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగిపోతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## జోలికి పోకూడదు

మత్తుపదార్థాలవాడకంతో మెదడునియంత్రణ కోల్పోతుంది. నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి వినియోగించినా ప్రమాదమే. దాన్నుంచి బయటపడటం ఎవరికి సాధ్యంకాదు. మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదు. బానిసలుగా మారితే జీవితాలే దుర్భరమవుతాయి. ఎవరూ వాటి జోలికి పోకూడదు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## అధికార యావ

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంకోసం ఢిల్లీనుంచిబిజెపి అగ్రనేతలు,ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రానికి క్యూకట్టారు.తమ పార్టీని గెలిపించుకోవటం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. టక్కుటమార గజకర్ణ,గోకర్ణ విద్యలెన్నిటినో ప్రదర్శించారు. అప్పటి బిఆర్‌ఎస్ సర్కార్‌ని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందన్న ప్రసంగాలు చేశారు. అదంతా అయిపోయింది. ఇక ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. ఢిల్లీ నుంచి బిజెపి అగ్రనేతలు, ఆపార్టీ ముఖ్యమంత్రులు మరొకసారి రాష్ట్రానికి రావటానికి రెడీ అవుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు చాలా రోజుల క్రితమే విజయం పేరుతో గ్రామాల్లో, నగరాల్లో పట్టణాల్లో తిరుగుతూ ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. ఇదే పాదయాత్రలు, బస్సుయాత్రలు, రథయాత్రలుచేస్తూ పార్టీగెలుపు కోసంతీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలకు కావలసిన విద్యార్థులకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జీవో ఎంఎస్‌ను విడుదల చేసింది. ఇందులో హిందీ ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యార్హతలలో హిందీకోర్సులను పేర్కొనకపోవడం వల్ల వేలాది హిందీ పండిత అభ్యర్థులు డిఎస్సీ రాయడానికి అవకాశం కోల్పోతున్నారు.వాస్తవానికి ప్రభుత్వమేహిందీ పండిత శిక్షణకు హిందీకోర్సులు అయినటువంటి విద్వాన్, ప్రవీణ,ఇతర కోర్సులను అర్హతగా పేర్కొని ఇప్పుడు వారిని అనర్హతగా పేర్కొనడం వల్ల వేలాది హిందీ అభ్యర్థులకు జీవో ఎంఎస్ శాపంగా మారింది.అందరిని డిఎస్సీ రాయడానికి అర్హులుగా పేర్కొని వారికి న్యాయం చేయాలి.

-జాకీర్ పాషా, మహబూబ్‌నగర్‌జిల్లా

## బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీబస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. ప్రయాణికులకు ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్నప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తేచేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమే కాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-దండంరాజు రాంచందర్ రావు, పాతబోయినపల్లి

# శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి



డా॥ కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రజ్ఞాన ఉద్యమం ఊపందుకుంది. దానికి కారణం దేశంలో పెరుగుతున్న విద్యాస్ఫూర్తి. శాస్త్రజ్ఞానాభివృద్ధి మనదేశఆర్థిక సంపదకు జీవనాడి అవుతుంది.నేడువిద్యార్థులలో శాస్త్రజ్ఞానం పట్ల ఎంతోఆసక్తి పెరుగుతుంది. భారతదేశంలో అనాదిగా భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అభివృద్ధి చెందుతున్నాయి. భారతదేశంలో జ్ఞానం అంటే ఆధ్యాత్మికం అనుకుంటున్నారు.అది సరైన ఆలోచనకాదు. మనంమనల్ని సరిగా నిర్మించుకోవాలంటే భౌతికవాద అవగాహనే ముఖ్యమైంది. జ్ఞానేంద్రియాలకు పదును పెట్టడం అంటే మనలో ఉన్న ఒక జిజ్ఞాసను మేల్కొల్పవలసి ఉంది. ప్రతి మనిషిలో ఒక వివేచనాపరుడు ఉంటాడు.ఒక జిజ్ఞాసువు, ఒక తాత్వికుడు ఉంటాడు. ఓ కళాకారుడు, ఓ కవి, ఓ విధ్వాంసుడు ఉంటారు. వాళ్లను నిద్రలేపాలి. వారికి కావాల్సిన ఉపపత్తులు ఇవ్వగలగాల్సి ఉంది. ప్రతి తల్లితండ్రి నా కొడుకు గొప్ప ఇంజినీర్, డాక్టర్, ఐఎఎస్, ఐపిఎస్ కావాలి అనుకోవడం సహజ విషయమైతే ప్రతి మనిషిలోనూ ఉండే సహజ గుణాల గురించిఅవగాహన కలగాలంటే భారతీయ తత్వశాస్త్రంలోని చార్వాక, సాంఖ్య, జైన, బౌద్ధదర్శనాలు చదవ వలసి ఉంది.మనిషిలో ఎక్కువప్రతిభలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని బయటకు తీయకుండా క్రోధము,మాత్సర్యం, బీభత్సం, ద్విగుణాలను ఉద్దీపన చేయడంవలన వారు నేరస్తులవుతున్నారు. మరొక మనిషిని పీడించే గుణాలు వస్తున్నాయి. భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి విద్యార్థుల్లో ఉన్న ఆసక్తికి తగిన నిధులు కేటాయించడంలేదు. ఈ నిధులు కేటాయించడమే కాక అన్ని జిల్లా,మండల, గ్రామ,కేంద్రాలలో విజ్ఞాన మందిరాలు నిర్మించవలసిన అవసరం ఉంది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానానికి భిన్నంగా పాఠ్యాంశాలలో డార్విన్, పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయంగా శాస్త్రజ్ఞానాన్ని బోధించే ఉపాధ్యాయులు,అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్యంతోనే జాతీయ విద్యావిధానం 2020 సైతం పాఠశాల విద్యలోపాఠ్యాంశాల సవరణలు చేయవచ్చునని సూచించింది.పాఠశాల విద్యను నవీకరించడానికి జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. కొవిడ్ అనంతరం విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ కసరత్తు జరిగింది. ఈక్రమంలో పదోతరగతి విజ్ఞానశాస్త్ర పాఠ్య పుస్తకం నుంచి చార్లెస్, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. దేశవ్యాప్తంగా ప్రముఖ వైజ్ఞానిక సంస్థలు,ఆచార్యులు,శాస్త్రవేత్తలు, అధ్యాపకులు దానిపై తమ నిరసన తెలిపారు.ఏ దేశంలో అయితే లైబ్రరీలు పరి



శోధనా కేంద్రాలు, సైన్స్‌ల్యాబ్‌లు విజ్ఞానమందిరాలు ఉంటాయో ఆ దేశంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తత్వవేత్తలు పరిశోధకులు ఆవిర్భవిస్తారు. ప్రపంచాన్ని మార్చే శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తారు.అందుకే లండన్ మ్యూజియమ్ లైబ్రరీలోనే మార్క్స్ ప్రపంచాన్ని మార్చే సూత్రాలు అందించారు. ఇకపోతే భౌతికవాద, పరిణామవాద సిద్ధాంతాల వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది. ఒక్క సౌరఇంధన శాఖలోనే ఎంతో అభివృద్ధి మనకు కనిపిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్ర జ్ఞాన విశ్లేషకులు ఇలా వివరించారు.2010 జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ 'సోలార్ మిషన్' ఆ తరువాత 'సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్'ను స్థాపించింది. ఫలితంగా ప్రస్తుతం 61.97 వేల మెగావాట్ల సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ రంగంలోనే భారత్‌ప్రపంచంలోనే 4వ స్థానాన్ని ఆక్రమించింది. 2030నాటికి ఈ సామర్థ్యాన్ని 2.8లక్షల మెగావాట్లకు పెంచుకోవాలని సంకల్పించింది. సూర్యకాంతిని పగటి పూట ఒడిసిపట్టి, నిల్వ చేసుకొని రాత్రివేళ్లలో వాడుకోవాలి. సౌర విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వచేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉన్నా అందుకు భారీగా ఖర్చవుతోంది.ఈ సమస్యకు ప్రధాని మోడీ 2018 లో అంతర్జాతీయ సౌర కూటమి సమావేశ సందర్భంగా మేలిమి పురస్కారం సూచించారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్' భావనతో దేశాలన్నీ ముందడుగు వేయాలని ఆయన ఉద్బోధించారు. ప్రపంచ దేశాలు ఎప్పుడైనా ఎక్కడైనా వాడుకునే విధంగా సౌర విద్యుత్ కేంద్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ విద్యుత్‌సరఫరా లైన్‌ను నిర్మించాలని ప్రధాని సూచించారు. ఇప్పటికీ ఈ విధానాన్ని 37 దేశాలు అనుసరిస్తున్నాయి. భారత్‌కు, నేపాల్, శ్రీలంక, భూటాన్,బంగ్లాదేశ్, మయన్మార్‌లతో కూడిన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019లో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ నివేదికను అనుసరించి 140దేశాల మధ్య సౌర విద్యుత్ పరస్పర సరఫరానిమిత్తం అంతర్జాతీయ లైన్ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.2021 గ్లాస్కోలో జరిగిన కాప్ 26 వాతావరణ సదస్సు సందర్భంగా ఐరోపా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికాలతో కలిసి అంతర్జాతీయ సౌర కూటమిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్'కోసం కార్యాచరణప్రణాళికలను ప్రకటించింది. ఆ మేరకు 2022లో జరిగిన ప్రపంచ సౌర సాంకేతిక సమ్మేళనంలో భారత్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సైన్స్ మరొక పక్క అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భారతదేశంలో పర్యావరణ విప్లవానికి కూడా ఈ శాస్త్రీయ అభివృద్ధి దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 2017-22 మధ్య సగటు అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి 22 శాతం నుంచి అది 54 శాతం భారత్‌లో చేరింది. అల్పర్ డాడ్జర్ శాస్త్రీయ సూచీ 2023లో అగ్రశ్రేణిలో ఉన్న రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో అమెరికన్లు 4,935 మంది 2023 భారత్‌లో ప్రతి లక్షజనాభాకు 255మంది శాస్త్ర పరిశోధకులున్నారు. అమెరికాలో ఈ సంఖ్య 4,300. భారత్‌లో పరిశోధనా పత్రాల ప్రచురణ సంఖ్యపెరుగుతున్నా వాటిలో నాణ్యత మరెంతో మెరుగుపడాల్సి ఉంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# వైకాపా 'వైనాట్ 175' సంగతి తర్వాత అసలు 175మంది అభ్యర్థులు ఎక్కడ?: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి5,ప్రభాతవార్త: వైనాట్ 175 అంటున్న ముఖ్యమంత్రి జగన్ అసలు వైకాపా తరుపున నిలబడే 175మంది అభ్యర్థులు ఎవరో చెప్పాలని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. 3నెలల క్రితమే అభ్యర్థుల ఎంపిక చేపట్టి, ఇప్పటికి సిట్టింగ్ ఎమ్మెల్యేల బదిలీలతోనే కుస్తీలు పడుతున్న జగన్ పరిస్థితిచూస్తే జాలేస్తుందని అన్నారు. గత ఎన్నికలలో ఒక్కఛాన్స్ అంటూ ప్రజలను నమ్మించి అడ్డదారులలో అధికారం దక్కించుకున్నంత ఈజీ కాదు రాజకీయాలు అంటే అని ఇప్పటికే జగన్‌కు అర్థమై ఉంటుందని అన్నారు. పట్టణంలో కుటుంబ సాధికారత సారదులు, బూత్ కన్వీనర్లు, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సోమవారం రాత్రి ప్రత్తిపాటి సమీక్ష



సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికలు రాజకీయంగానే కాక, రాష్ట్ర భవిష్యత్‌రీత్యాకూడా చాలా కీలకంగా మారాయని అన్నారు. 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకోసమే తెలుగుదేశం, జనసేన చేతులు కలిపి ఈ పోరాటంలో ముందుకు వెళుతుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. 5 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అధోగతిపాలు చేసిన వైకాపా దొంగలకు వ్యతిరేకంగా టిడిపి, జనసేన ఉమ్మడి పోరాటం కొనసాగిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. అన్నక్యాంటిన్ మూసేసి పేదలనోటి కాడి అన్నం ముద్ద లాగేశారని అన్నారు. హత్యాకాండలతో ప్రజల ధన,మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా చేశారన్ని అన్నారు. ఇలాంటి ఎన్నో ఘోరాలు, నేరాలకు పాల్పడిన జగన్‌లాంటి వ్యక్తులకు అసలు ప్రజాస్వామ్య వ్యవస్థలోనే స్థానం లేదని ప్రత్తిపాటి తెలిపారు. సూపర్‌సిక్స్ హామీలతో రాష్ట్రంలో ప్రతి పేదకు న్యాయం జరుగుతుందని, ఆ విషయాన్ని ప్రజలందరికి చేరువ చేయటానికే భవిష్యత్ గ్యారెంటీ–బాబుష్యూరిటీ కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టామని, ఇకపై దానిని మరింతగా ఉధృతం చేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైభవంగా సత్సంగ కేంద్ర వార్షికోత్సవం



తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : సాయిబాబా సత్సంగ కేంద్రం 29వ వార్షికోత్సవ ఆధ్యాత్మిక వేడుకలు మంగళవారం మండలం లోని అంగలకుదురు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయిబాబా నామస్మరణతో భక్తజన సందోహం ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక వేడుకలు ఆబాల గోపాలాన్ని అలరించాయి. ప్రవచన కర్త పౌరాణిక బ్రహ్మ టి.వి.విధ్వాంసులు డాక్టర్ నోరి నారాయణమూర్తి సత్సంగ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచ్చరిత్రను, నిత్య పారాయణం చేయడం ద్వారా దైనందిన జీవితంలో మనకు ఎదురయ్యే సమస్యలకు సమాధానాలు సచ్చరిత్ర ద్వారా తేటతెల్లమవుతాయని వివరించారు. సత్సంగ కేంద్ర పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

### స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ అభివృద్ధి .. అంశంపై కార్యశాల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 5,ప్రభాతవార్త : వర్సిటీలోని గ్రామీణాభివృద్ధి విభాగం ఈనెల 13న నిర్వహించనున్న స్వచ్ఛంద సంస్థలు,గ్రామీణ అభివృద్ధి అనే కార్యశాల బ్రోచర్‌ను మంగళవారం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు.కార్యశాల సంచాలకులు విభాగాధిపతి డాక్టర్ దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో స్వచ్ఛంద సంస్థలు కీలకపాత్ర పోషిస్తున్నాయని వాటిని బలోపేతం చేయడానికి మరిన్నిచర్యలు తీసుకోవాలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి అనేది దేశానికి పట్టుకొమ్మలుగా ఉంటుందని దానిపై కార్యశాల నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యశాల విజయవంతంగా జరగాలని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,విభాగం అధ్యాపకులు డాక్టర్ కె.సోమశేఖర్‌లు ఆకాంక్షించారు.

### లంక దిబ్బకు చెందిన వృద్ధుడి హత్య



తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం స్థానిక ఐతానగర్ లంక దిబ్బకు చెందిన వృద్ధుడు చింతాబత్తుని పిలిప్ (60)మంగళవారం ఉదయం హత్య గావింపబడినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే ఆ ప్రాంతానికి చెందిన మరో యువకుడితో ఉన్న పాత కక్షల నేపథ్యంలో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఆ యువకుడు పిలిప్ గొంతు నులిమి నేలకి వేసి కొట్టడంతో అక్కడిక్కడే ఫిలిప్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కాగా పోలీసుల రాకను గమనించిన నిందితుడు పరారు కావడంతో పోలీసులు ఆ యువకుడి కోసం గాలింపు చేపట్టారు.

### అరుదైన గౌరవం అందుకున్న ఎస్ఎస్ఎస్ఎం హైస్కూల్ ఉపాధ్యాయులు

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : సోమవారం హైదరాబాద్‌లోని మినీ రవీంద్ర భారతిలో ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సామాజిక సేవా సంస్థ, పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ తెలంగాణా భాషా సాంస్కృతికశాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఐతానగర్‌కు చెందిన ఎస్ఎస్ఎస్ఎం హైస్కూల్ చిత్రలేఖన ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, తెలుగు ఉపాధ్యాయురాలు అస్మతున్నీలాకు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. కాగా మంగళవారం



స్కూల్ ప్రాంగణంలో అరుదైన అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు 1వ వార్డు కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర, స్కూల్ అభివృద్ధి కమిటీ రాజు, హెచ్ఎం రాజకిషోర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ సురేంద్ర మాట్లాడుతూ ఒకే స్కూల్‌లో ఇద్దరు ఉపాధ్యాయులు డాక్టరేట్ తెచు్చకోవడం అరుదైన అంశమని వారు విద్యార్థులకు అందిస్తున్న సేవలు, స్కూల్ పట్ల వారు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ మంచి అవకాశాలను చేరువ చేసిందనే భావనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాన్‌బి, స్వర్ణమంజరి, వెంకటరమణ, బాలమ్మ, సుజాత, త పాల్గొన్నారు.

### మండల వైకాపా యువజన ఉపాధ్యక్షుడిగా బాషీద్



పెదకాకాని,మార్చి5,ప్రభాతవార్త: పెదకాకాని గ్రామానికి చెందిన షేక్.బాషీద్‌కు జగన్మోహన్‌రెడ్డి ఆదేశంమేరకు పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరోశయ్య పెదకాకాని మండల యువజన ఉపాధ్యక్షుడిగాషేక్.బాషీద్(ఏటిఎం)ను మంగళవారం నియమించడం జరిగింది. ఈసందర్భంగా బాషిద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రోశయ్య నామీద నమ్మకంతో ఈ పదవిలో నియమించినం దుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు అలపాటి రాఘవ,కృష్ణరెడ్డి,గొళ్ళశ్యామ్‌ముఖర్జి, బందెల ఉదయశంకర్,రాష్ట్రవిద్యార్థి విభాగ అధికార ప్రతినిధి భానుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### చావావారిపాలెంలో వైకాపా నేతల పర్యటన

తెనాలి, మార్చి 5, ప్రభాత వార్త : సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వచే్చ సమయం దగ్గర పడుతుండటంతో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు తమకున్న ప్రతికూల వాతావరణాన్ని అధిగమించేందుకు ఎన్నికల ప్రచారానికి సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో మండలంలోని చావావారిపాలెం గ్రామంలో మంగళవారం 2వ రోజు ప్రచారాన్ని మహిళా నాయకులతో కలసి స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప గ్రామంలో పర్యటించి వాస్తవ పరిస్థితులు వివరిస్తూ మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్



పార్టీ విజయం కోసం పని చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. అదే విధంగా గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు వారికి మంచి జరిగిందని భావిస్తే విధిగా అధికార పార్టీ విజయానికి తోడ్పడాలని కోరారు. తొలుత గ్రామంలోని సీతారామస్వామి వారి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరికృష్ణ, పలువురు వైసిపి మహిళా నాయకులు పాల్గొన్నారు.

### 'ప్రకృతి వ్యవసాయంతో మంచి ఆరోగ్యాన్ని అందించవచ్చు'



కొల్లిపర,మార్చి 5 ప్రభాతవార్త: ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యసాయం చేసి బావితరాలకు మంచి ఆరోగ్యాన్ని అందివ్వాలని రైతుసాధికార సంస్థ శిక్షకుడు పాండురంగారావు అన్నారు.మంగళవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తి భవనంలో మండల సమైఖ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.డిఆర్‌డిప ఏపిఎం ప్రయదర్శిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రకృతి వ్యవసాయాధికారి మాధవి,ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్‌చార్జి సుధారాణి,,మోడల్ మేకర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రసంగం



గుంటూరు కల్చరల్, మార్చి 5,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై మంగళవారం సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచకులు కె.వి.కోటేశ్వరరావు చే అణ్ణన్ స్వామి రచించిన శ్రీవేంకటేశ సుప్రభాతం లోని 4వ భాగమైన శ్రీవేంకటేశ మంగళాశాసనం పై ప్రవచించారు.మానవ జన ్మ అతి దుర్లభమైందని,మానవ జన్మ వచ్చిందే భగవత్ ప్రాప్తికోసం అన్నారు.భగవంతుని పొందాలంటే జ్ఞానం కావాలి ఆ జ్ఞానాన్ని అందించే వాడే సద్గురువు అన్నారు.దైవాన్ని దర్శింపచేసేవాడే గురువు అందుకు గురువు సాక్షాత్ పరబ్రహ్మ స్వరూపం అన్నారు.జీవితానికి అర్థం అన్నారు. బ్రతుకు జా ్ఞనంతో పండితే హృదయం ఆనందంతో నిండుతుంది.పరమాత్మ జ్ఞానం మనిషిని పవిత్రుడిని చేసి నిర్మలంగా మారుస్తుందన్నారుమన్నవ రవిప్రసాద్,టిసి శేషగిరిరావు,మురికిపూడి సత్యనారాయణ పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, పర్యవేక్షించారు.

# గుంటూరు వార్త



### జయహో బీసీ సభకు తరలివెళ్లిన బీసీ నాయకులు



పెదకాకాని,మార్చి5,ప్రభాతవార్త: అచార్యనాగార్జున యూనివర్సిటి ఎదురుగా రాష్ట్రస్థాయిలో తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు,జనసేనపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో జరుగుతున్నజయహోబిసి డిక్లరేషన్ సభకు తెలుగుదేశం రాష్ట్రనాయకులు సంగం డైరి ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాలు మేరకు పెదకాకాని మండలం తెలుగుదేశం కార్యాలయం నుంచి బయలుదేరిన పెద్దఎత్తునఈసభకు తెలఉగుదేశం గ్రామఅధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు అధ్యక్షతన బైక్‌ర్యాలిలో అధికసంఖ్యతో జనసమీకరణతో జయహోబిసి సభా ప్రాంగణానికి బయలుదేరి వెళ్లారు.ఈసభ విజయవంతం అయ్యేవరకు మండలంలోని తెలుగుదేశం,జనసేన పార్టీనాయకులు ఎంతో కృషిచేశామని మల్లికార్జునరావు తెలిపారు.ఈకార్యక్రమంలో బీసినాయకులు,యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





మంగళవారం సాయంత్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా 'జయహో బీసీ' సభలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, అచ్చెన్నాయుడు , బీసీ నేతలు. హాజరైన ప్రజానీకం (దిగువ)



### భాషా సాహిత్య భవనం ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 5,ప్రభాతవార్త : వర్సిటీలో నూతనంగా నిర్మించిన భాషా సాహిత్య భవనాన్ని మంగళవారం ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ ప్రారంభించారు.భాషా సాహిత్య కోర్సులకు నూతన భవనంలో ఇంగ్లీష్ విభాగం విద్యారు ్థలకు తరగతులు నిర్వహిస్తామని ఆచార్య రాజశేఖర్ చెప్పారు.ఈ భవనంపై మరొక అంతస్తు నిర్మించి అందులో తెలుగు సంస్కృత విభాగాలు ఏర్పాటుచేస్తామన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ ఆర్ట్ ్స కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపారాణి,ఇంగ్లీష్ విభాగాధిపతి ఆచార్య చెన్నారెడ్డి,ప్రిన్సిపాల్ ్స గంగాధరరావు, సిద్ధయ్య, ప్రమీలరాణి,శ్రీనివాస్‌రెడ్డి జాన్సన్,పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఉదయ్‌కుమార్,సిడిసి డీన్ మధుబాబు,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ బట్టు నాగరాజు,దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ డాక్టర్ సోమశేఖర్,ఇంగ్లీషు విభాగం అధ్యాపకులు,ఇంజనీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.



### ఉద్యోగాలకు ఎంపికైన ఏఎన్‌యు విద్యార్థులు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 5,ప్రభాతవార్త : వర్సిటీలోని డాక్టర్ వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాదులోని స్టాండర్డ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన 9మంది విద్యార్థుల్లో 8మంది మెకానికల్ బ్రాంచ్,ఒకరు సివిల్ విభాగానికి చెందిన విద్యార్థి,ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు మంగళవారం ఉప కులపతి ఆచార్య పి.రాజశేఖర్ నియామక పత్రాలు అందజేశారు.

### 'మధ్యాహ్న భోజనం విషయంలో హెచ్ఎంలు జాగ్రత్తగా ఉండాలి'



కొల్లిపర,మార్చి 5 ప్రభాతవార్త: మధ్యాహ్న భోజనం విషయంలో ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తగా ఉండాలని,ఏజెన్సీ నిర్వాహకులు కూడా అజాగ్రత్త వహిస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఎంఇఓ సాల్మన్‌రాజు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని తూములూరు, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు.

## లోకేష్‌ను భారీ మెజార్టీలో గెలిపించుకుంటాం

--జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నేత కంకణాల శంకర్



మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త : భారీ మెజార్టీతో టిడిపి,జనసేన బలపరిచిన అభ ్యర్థి నారా లోకేష్‌ను మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపించడమే ఏకైక లక్ష్యమని జనసేన పార్టీ మంగళగిరి నియోజవర్గ సీనియర్ నాయకులు కంకణాల శంకర్ అన్నారు. ఉండవల్లి నివాసంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా లోకేష్‌ను కంకణాల దుశ్శాలువాతో సత్కరించారు.కంకణాల శంకర్ కాజా గ్రామంలో ప్రజాసమస్యల పరిష్కారానికి చేసిన కృషిని యువనేత నారా లోకేష్ ప్రస్తావిస్తూ,అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి విస్తృతంగా తీసుకెళ్ళాలని లోకేష్ పిలుపునిచ్చారని కంకణాల శంకర్ అన్నారు. జనసేన పార్టీ కాజా గ్రామ అధ్యక్షులు వెంటకరత్నం నాయుడు,రాగం సుధాకర్,బోనం రామారావు,చెన్నం వీరాంజనేయులు,కట్టిపోగు సురేష్,బద్రి,కంకణాల సాయి గణేష్,హనుమంతరావు,శివబాబు తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా నృసింహుని అర్ధమండల మాల దీక్ష స్వీకరణ మహోత్సవం



మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త : మంగళగిరి పట ్టణంలో వేంచేసియున్న శ్రీ పానకాల లక్ష్మీనరసింహాస్వామి సన్నిధలో మంగళవారం వైభవంగా నృసింహుని అర్ధమండల మాలదీక్ష స్వీకరణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వార్ల సేవ ట్రస్టీ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి,మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల పాల్గొని నృసింహుని భక్తులకు మాలాధారణ దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ మాజీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాసరావు శ్రీలక్ష్మీనరసింహాస్వామి వార్ల సేవ ట్రస్ట్ పేరుతో ప్రతిఏడాది నృసింహుని మాలధారణ భక్తులకు దుస్ ్తలు అందించడమే కాక,వారికి 41రోజులపాటు దిగువ సని ్నధి శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానం ప్రాంగణంలో అన్న వితరణ కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో దుగ్గిరాల ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణి,మునగాల మల్లేశ్వరరావు,ఆలయ కార్యనిర్వాహక అధికారి,ఆకురాతి రాజేష్,చిన్ని తిరుపతయ్య,పాలేటి కృష్ణవేణి,వైసీపీ నాయకులు,వైసీపీ సోషల్ మీడియా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల బ్యాంకులో నకిలీ బంగారం గుర్తింపు

### రూ.1కోటి77లక్షల పేరిట నకిలీ బంగారం తాకట్టు
### –41 ఖాతాల్లో ఉన్నట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు

బాపట్ల,మార్చి 5,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా ప్రదాన కేంద్రం బాపట్లలోని బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో భారీగా నకిలీ బంగారం వ్యవహారాన్ని గుర్తించడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది...బ్యాంకు సిబ్బంది సహకారంతోనే సంఘటన జరిగినట్లు అభిప్రాయం.వివరాలలోకి వెలితే బాపట్ల పట్టణంలోని తవ్వకాలువ సమీపంలో జిబిసి రోడ్డులో గల బ్యాంకు ఆఫ్ మహారాష్ట్రలో సుమారు రూ.1కోటి77 లక్షల నకిలీ బంగారం ఉన్నట్లు గుర్తించారు..బ్యాంకులో ఇంత ఘరానా మోసం జరుగుతున్నా అధికారులు గమనించక పోవడం పట్ల పలు అనుమానాలను ప్రజలువ్యక్తం చేస్తున్నారు.బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమా లేక సరైన పర్యవేక్షణ లేకపోవడమా అనేది తెలియాల్సి ఉంది.ప్రజలు ఎంతో నమ్మకంతో బ్యాంకులో నగదు,బంగారాన్ని దాచుకుంటారు.అటువంటి బ్యాంకులలోనే సరైన పర్యవేక్షణ,రక్షణ లేకపోతే కొంతమంది బ్యాంకు ఉద్యోగుల పనితీరుతో బ్యాంకులపై



ప్రజలకు నమ్మకం పోతుంది.బ్యాంకులో జరిగిన తనిఖీలో నకిలీ బంగారం వ్యవహారం బయట పడినట్లు బ్యాంకుఅ ధికారులు తెలిపారు,బ్యాంకులో 41 ఖాతాలలో నకిలీ బంగారాన్ని అధికారులు గుర్తించారు.బ్యాంకులో ఎవరైనా ఖాతాదారులు బంగారాన్ని తాకట్టుకుంటే బ్యాంకులో తనఖా పెడుతున్న బంగారం నకిలీదా,నాణ్యమైనదా అని పరిశీలించే బ్యాంకులో గోల్డ్ స్మిత్‌గా పనిచేస్తున్న రాఘవేంద్ర అనే వ్యక్తి ఈ ఘరానా మోసానికి పాల్పడినట్లు గుర్తించారు.ఈ మేరకు బ్యాంకు మేనేజర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా పట్టణ సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని,ఖాతాదారుల వివరాలు సేకరించి వారినఇ కూడా విచారించి త్వరలోనే కేసును చేదిస్తామని తెలిపారు. బ్యాంకులో జరిగిన నకిలీ బంగారం కేసులో అనుమానితుడుగా ఉన్న రాఘవేంద్ర ప్రస్తుతం గంజాయి కేసులో ముద్దాయిగా జైలులో ఉన్నాడు,

## నరసింహుని బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు : ఆర్కే

మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంలో వేంచేసి యున్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంలో జరిగిన బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈనెల 16నుంచి 27వ తేది వరకు జరగనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమ నిర్వహణకు సంబంధించి,దేవస్థాన ప్రాంగణంలో సమన్వయ సమావేశం



జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ : ప్రతిష్టాత్మకమైన స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని శాఖాధికారుల మధ్య సమన్వయం ఉండాలని కోరారు.ఇందులో భాగంగా మున్సిపల్,వైద్య,ఆర్టీసి,విద్యుత్,పోలీస్,ఆర్ అండ్ బి,ఇతర శాఖల అధికారులందరూ స్వామివారి బ్రహో ్మత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనిచేయాలని సూచించారు.అధిక ఉష్ణోగ్రత నమోదువుతున్న ఈ తరుణంలో అన్ని వేళలా వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు.25వ తేదినస్వామివారి రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దేవస్థాన అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అనంతరం స్వామివారి బ్రహో ్మత్సవాల గోడప్రతిని ఆవిష్కరించారు.

## అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 5,ప్రభాతవార్త : ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపరు్చనిటీస్ ఇన్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై మూడు రోజుల అంతరా ్జతీయ సదసు ్స బ్రోచర్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మంగళవారం ఆవిష్కరించారు.యూజిసి సౌజన్యంతో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం,ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం లు సంయుక్తంగా మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున ్నట్లు సదస్సు డైరెక్టర్ భట్టు నాగరాజు తెలిపారు.డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహిస్తున్న ఈ కాన్ఫరెన్స్‌కు బ్రోచర్ విడుదల సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి రాజశేఖర్ మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కి దేశ విదేశాల నుంచి వైద్య విజా ్ఞనపరంగా నిష్ణాతులు అనేకమంది వచ్చి వారి ప్రతిభా పాటవాలను తమ లెక్చరర్ ్స ద్వారా ఇస్తారని తెలిపారు.ఇథియోపియా నుంచి ప్రొఫెసర్ గులంబే,యుఎస్ఎ నుంచి డాక్టర్ స్నేహ తదితరులు ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తారు.ప్రొఫెసర్ కె.బాబ్జి వైస్ చాన్సలర్ డాక్టర్ వైసీపీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ముఖ్య అతిధిగాను ,తిరుపతిలోని స్విమ్స్ వైస్ చాన్సలర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్ లు విశిష్ట అతిధులుగా వస్తున్నారు.ప్రొఫెసర్ ఎం.విష్ణువర్ధన్‌రావు,కీలక ఉపన్యాసం చేయనున్నారు.ప్రముఖ కార్డియో సర ్జన్ డాక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి,జేఎస్ఎస్ మెడికల్ కాలేజి మైసూర్ నుంచి డాక్టర్ శ్యామ్ ప్రసాదశెట్టి మొదలైనవారు ఈ కాన్ఫరెన్స్‌లో ముఖ్య ఉపన్యాసాలు ఇవ్వనున్నారు.బ్రోచర్ రిలీజ్ కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ,ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ స్వరూపరాణి,అధ్యాపకులు డాక్టర్ చండి ప్రసాద్,డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ డేవిడ్‌రాజు,హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వి రమణ తదితరులు పాల్గొన్నారు..

# కోటప్పకొండ తిరునాళ్ళ పోలీస్‌శాఖ సిద్ధంగా ఉంది : ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

నరసరావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త : పోలీస్‌శాఖ కోటప్పకొండ తిరునాళ్ళకు బందోబస్తును నిర్వహించేందుకు సిద్ధంగా ఉందని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. కోటప్పకొండలో జరిగిన జిల్లా స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సులు ఉండే స్థలాన్ని, కొత్తగా ఏర్పాటు చేసిన మూడు పార్కింగ్ స్థలాలను వారు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. రాష్ట్ర పండుగ హోదా కలిగిన తిరునాళ్ళకు రాష్ట్ర నలుమూలల నుండి, తెలంగాణ నుండి 25 లక్షల మంది భక్తులు కోటప్పకొండకు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగిన విధంగా బందోబస్తుకు మూడు వేల మంది అధికారులు, సిబ్బందితో ఏర్పాట్లు అమలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఐరన్ బ్రిడ్జిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వలన ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. నరసరావుపేట నుండి వినుకొండ వైపు వెళ్ళేందుకు కొండకావూరు, జెఎన్‌టియు మార్గాన్ని వినియోగిస్తామన్నారు. కోటప్పకొండ ఆర్టీసీ బస్సులకు సంబంధించి వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నియంత్రణకు చర్యలు తీసుకోవడంపై అధికారులతో చర్చించామని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. వారి వెంట సి.ఐ.లు, ఎస్.ఐ.లు ఉన్నారు.



### అంజిరెడ్డి హాస్పటల్స్‌లో చెవిటి, మూగ పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ స్విచ్‌ఆన్ ప్రోగ్రాం

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : పట్టణంలోని అంజిరెడ్డి హాస్పటల్స్‌లో 13 మంది చెవిటి, మూగ పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ స్విచ్‌ఆన్ ప్రోగ్రాం నిర్వహించి రెండు తెలుగు రాష్ట్రాలలో రికార్డు సృష్టించినట్లు మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ రోబోటిక్ సర్జన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. ఆరోగ్యశ్రీ, సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఒకేసారి 13 మంది పిల్లలకు సర్జరీలు చేసి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామన్నారు. సర్జన్ డాక్టర్ వేపూరి రాజేష్ 50 సర్జరీలను ఇప్పటికే పూర్తి చేశారని తెలిపారు. 12 గంటల సమయం పట్టే సర్జరీ ఒక గంటలోనే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఒక్క కేసులో కూడా ఎటువంటి వైద్య, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. హాస్పటల్ వైద్యులతో పాటు సిబ్బంది ఈ విజయానికి కారణమని డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.




### టెట్ ఫలితాల్లో హరిణి అకాడమీ విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : హరిణి అకాడమి సంస్థకు టెట్ పరీక్షా ఫలితాలలో అద్భుతమైన మార్కులు వచ్చాయని అకాడమీ ఛైర్మన్ కంచర్ల నరేంద్ర తెలిపారు. వివరాలను ఆయన మంగళవారం తెలియజేశారు. ఎనిమిది మందికి 150 మార్కులకు 140కు పైగా మార్కులు వచ్చాయన్నారు. 35 మందికి 150 మార్కులకు గాను 130 మార్కులకు పైగా వచ్చాయన్నారు. 70 మందికి 150 మార్కులకు పైగా 120కు పైగా మార్కులు రావడం విశేషమన్నారు. అదే విధంగా 150 మందికి పైగా 150 మార్కులకు 110కి పైగా మార్కులు రావడం తమ అకాడమీకి గర్వకారణం అన్నారు. ఉద్యోగం కోసం తమ అకాడమీకి వస్తే నూరుశాతం ఉద్యోగంతోనే తమ అకాడమీ నుండి బయటకు పంపడం జరుగుతుందని హరిణి అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ కె.నరేంద్ర తెలియజేశారు.

## మునిసిపాలిటీ ప్రభకు ప్రత్యేక పూజలు



నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి ఏడాది సాంప్రదాయంగా నరసరావుపేట పురపాలక సంఘం ప్రభ కోటప్పకొండకు తరలిస్తున్నామని కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రభకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో డిఈ ఓలేటి శ్రీనివాసరావు, మాజీ ఫ్లోర్‌లీడర్ మాగులూరి రమణారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహారావు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రభను నిర్మించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. త్రికోటేశ్వరస్వామి చల్లని దీవెనలు అందరికీ ఉండాలని ఈ సందర్భంగా ఆయన స్వామివారిని వేడుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తెదేపా సీనియర్ నేతకు డాక్టర్ అరవింద్‌బాబు నివాళి



రొంపిచర్ల, మార్చి 5 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రొంపిచర్లకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు పల్లెల గోవిందరెడ్డి గుండెపోటుతో మరణించారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కోడెల శివరామ్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

### కొండవీడు కోట శివాలయం పున:నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



యడ్లపాడు, మార్చి 5, ప్రభాతవార్త : చరిత్ర కలిగిన కొండవీడు కోట పైనున్న పురాతన శివాలయంకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ సత్యనారాయణకు వినతి పత్రం అందజేసిన కొండవీడు కోట అభివృద్ధి కమిటి కన్వీనర్ కల్లి శివారెడ్డి కోరారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ పురాతన శివాలయాన్ని పునరుద్ధరణ చేయటం వల్ల పర్యాటకులు, భక్తులు అధికంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకోవటం జరుగుతుందని, ఇప్పటికే దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని పునరుద్దరించటం వల్ల కొండవీడు కోట అధ్మాత్మికంగా మరింత బల ంచేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అయనకు కొండవీడు కోట చరిత్ర పుస్తకాన్ని అందించారు.

### మహిళ అత్మహత్య



యడ్లపాడు, మార్చి 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో వల్లెపు వెంకటకోటేశ్వరి(34) అత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై జె శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వల్లెపు వెంకటకోటేశ్వరి వివాహం జరిగి 12సంవత్సరాలు కావస్తుందని, భర్త ఏసోబు అలియాస్ ఏసుబాబుగా పిలుస్తారని, వీరికి ఇరువురు సంతానం కలదని తెలిపారు. ఇంటిలో చీరతో ఉరివేసుకొని ఉన్న భార్యను చూసి వెంటనే స్ధానికులకు అమె తల్లిద ండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వటంతో ఎఎస్సై దాసు సంఘటనా స్ధలంకు చేరుకొని విచారణ నిర్వహించటం జరిగిందన్నారు. సంఘటనకు సంబంధించి వెంకటకోటేశ్వరి తల్లి కాకుమాను శ్రీలక్ష్మీ ఫిర్యాదు చేయటం జరిగిందని, గత కొంతకాలంగా అరోగ్య సమస్యలతో బాదపడుతుందని, తదుపరి చికిత్సల నిమిత్తం డబ్బులు చూసుకోవటం కష్టతరంగా ఉందన్న బాధతోనే అత్మహత్యకు పూనుకొని ఉంటుందని ఫిర్యాదులో పేర్కొనటం జరిగిందన్నారు. అమె ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని, పోస్టు మార్టమ్‌కొరకు చిలకలూరిపేట వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.

### రెవెన్యూ దినోత్సవం ఉత్తర్వులపై రెవెన్యూ సంఘాల హర్షం

యడ్లపాడు, మార్చి 5, ప్రభాతవార్త : రెవిన్యూ సంఘాల అభ్యర్ధన మేరకు ప్రతి సంవత్సరం జూన్ 20వ తేదిన అంధ్రప్రదేశ్‌లో రెవెన్యు దినోత్సవముగా పాటించాలని ప్రభుత్వం 4వ తేదిన జిఓ 81ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మండల రెవెన్యు ఉద్యోగులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ ఎన్నో దశాబ్దాల నుండి ప్రతి రెవెన్యు ఉద్యోగి కోరిక అయిన ఈ యొక్క ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ప్రభుత్వ ఉన్నతాధికారులకు, ప్రభుత్వ పెద్దలకు గ్రామ రెవెన్యు అధికారుల సంఘం ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. 20.06.1786వ తేదిన ఏర్పడిన రెవెన్యు శాఖ షుమారుగా 237స ంవత్సరాలను నిరంతరంగా ప్రజలకు, రైతుల సేవలో ఉంటూ ఒక సైనికుడివలె సేవలు అందిస్తున్న విషయం విదితమే అయినా కాలక్రమేనా రెవెన్యు శాఖ కూడ వివిధ రూపాంతరాలు చెందుతూ ప్రస్తుతము గ్రామ నౌకరు, గ్రామ రెవెన్యు అధికారి మొదలు వివిధ హోదాల్లోని రెవెన్యు సిబ్బంది మనిషి పుట్టిన దగ్గరనుండి మరణించేవరకు ప్రజల రోజువారీ జీవితములో మమేకమై పోయిందని, భూ సంబంధిత మరియు లా అండ్ అర్డర్, విద్యార్ధులకు మరియు వివిధ ప్రభుత్వ పథకాలలో లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లు జారీ చేయడం లబ్ధిదారులను గుర్తించడం ప్రకృతి వైపరిత్యాలు, మెజిస్ట్రీరియల్ బాధ్యతల, ప్రజా పంపిణీ ప్రజాస్వామ్యయుతముగా ఎన్నికల నిర్వహణ లాంటి అనేక బాధ్యతలు నిరంతరము సేవలు అందజేస్తున్న నిత్య ప్రజాసేవలోనే ఉంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యు డే సాధించడములో సహకరించిన రెవెన్యు ఉన్నతాధికారులకు, ముఖ్యపాత్ర పోషించిన రెవెన్యు సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నామని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## కోటప్పకొండ తిరునాళ్ళకు సమన్వయంతో ఏర్పాట్లు : కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే ఆదేశాలు

– 25 లక్షల మంది భక్తులకు ఏర్పాట్లు

నరసరావుపేట, మార్చి 5 ప్రభాతవార్త : కోటప్పకొండ తిరునాళ్ళను ప్రభుత్వశాఖలు సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చివరి తిరునాళ్ళ సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్, ప్రభుత్వశాఖల అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఆయా ప్రభుత్వశాఖల ఏర్పాట్లపై వివరాలు తెలుసుకొని సూచనలు చేశారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నిశాఖలు మౌలిక వసతులను కల్పించడం



జరుగుతుందన్నారు. ఈ ఏడాది 25 లక్షల మంది తిరునాళ్ళకు వస్తారని అంచనా వేస్తున్నట్లు, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఆధ్యాత్మిక భావనతో స్వామివారి దర్శనం ప్రశాంతంగా చేసుకొని క్షేమంగా వారు తమ ఇళ్ళకు వెళ్ళేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. మంచినీరు, మజ్జిగ, పులిహోర పంపిణీతో పాటు అన్న ప్రసాదాలు, క్యూలైన్లు, బారికెడ్లు, సంచార వైద్యశాలలు, విద్యుత్ సౌకర్యం, మెట్ల మార్గంలో అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. రెండు వేల మంది రెవిన్యూ, ఇతరశాఖల అధికారులు, మూడు వేల మంది పోలీస్‌శాఖ సిబ్బంది విధుల్లో ఉంటారన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. నరసరావుపేట, ఈటి రోడ్డు, గురవాయపాలెం రోడ్డు, కెనాల్ రోడ్డు, పెట్లూరివారిపాలెం రోడ్డు మార్గాలు కొండకు చేరుకునేందుకు ఏర్పాటు చేశామన్నారు. కొండ నుండి నరసరావుపేటకు చేరేందుకు జెఎన్‌టియు మార్గాన్ని వాహనదారులు వినియోగించుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ సాయంత్రం 4 గంటల్లోపు ప్రభలు కొండకు చేరుకునే విధంగా కమిటీలు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దీని వలన ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉంటుందన్నారు. రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, ఐదు లక్షల వాటర్ ప్యాకెట్లు, వాటర్ ట్యాంకర్లను అందుబాటులో ఉంచుతామన్నారు. అదే విధంగా సాధారణ భక్తులకు స్వామివారి దర్శనం ప్రశాంతంగా జరిపించేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. విఐపి, వెహికల్, దర్శనం పాసులకు సంబంధించి ఈ ఏడాది ఎక్కువ లేకుండా తగ్గించే ప్రయత్నం చేశామన్నారు. ప్రభల నిర్వాహకులు రాజకీయ పార్టీల జెండలు, రెచ్చగొట్టే పాటలు, ప్రసంగాలు చేయవద్దని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. సమీక్షా సమావేశంలో ఆలయ ఛైర్మన్ రామకృష్ణ కొండలరావు బహదూర్, ఈవో గోలమారి శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సరోజిని, డిఎస్పీ వర్మ, ఇతర జిల్లాశాఖ అధికారులు పాల్గొన్నారు.

### మాజీమంత్రి కాసును కలిసిన డిఎస్పీ

నరసరావుపేట టౌన్, మార్చి 5 ప్రభాతవార్త : మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డిని మంగళవారం డిఎస్పీ వర్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన స్వగృహానికి వెళ్ళి పూలబొకేను అందజేసి డిఎస్పీ వర్మ మాజీమంత్రి కాసు క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నరసరావుపేట డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను గతంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ఉద్యోగ బాధ్యతల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కాసు డిఎస్పీ వర్మకు అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నరసరావుపేట నియోజకవర్గంతో పాటు పల్నాడు జిల్లాలో ఉండే రాజకీయ పరిస్థితులు, వాతావరణం, ఇతర అంశాలను ఈ సందర్భంగా వారు కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బత్తుల మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు: పిఆర్కే

మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్తః నియోజకవర్గ పరిధిలో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల మండలంలోని గన్నవరంలో రూ. 4.5 కోట్లతో నిర్మించిన 33బై11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే మండల కేంద్రమైన రెంటచింతలతోపాటు, జెట్టిపాలెంలో రూ. 8.20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన గావించారు. జెట్టిపాలెంలో రూ. 4.50 కోట్లతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్, రూ. 20.08 లక్షలతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆరోగ్య గ్రామీణ కేంద్రాన్ని ప్రారంభించారు. వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడులో 11కేవీ ఎల్‌టి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన గావించారు. గ్రామంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాన్నారు. నియోజకవర్గ పరిధిలో నాణ్యమైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీని గెలిపించుకొని జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. నియోజకవర్గ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.




## 'జయహో బీసీ' సభకు తరలివెళ్లిన నేతలు



మాచర్ల, మార్చి 5 ప్రభాతవార్తః టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలో నిర్వహించిన జయహో బీసీ సభకు మంగళవారం మాచర్ల నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నేతలు, బీసీలు తరలి వెళ్లారు. మాచర్ల పట్టణం నుంచి వీరి ప్రత్యేక వాహనాల్లో మంగళగిరికి వెళ్లారు. టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు నేతృత్వం వహించారు.

### స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



గురజాల, మార్చి 5 ప్రభాతవార్తః పట్టణంలోని పాత పాటేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. రామునాయక్ జ్ఞాపకార్థం షేక్ నాగుల్ షరీఫ్ ఫ్రెండ్ సర్కిల్ ఈ అన్నదానం జరిపింది. ముఖ్య అతిథులుగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు జమ్మిగుంపుల శ్రీనివాసరావు, కృష్ణవేణి దంపతులు హాజరయ్యారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, కటికల నాగేశ్వరరావు, షేక్ అజీజ్, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి సమక్షంలో పలు ఎస్సీ కుటుంబాలు టిడిపిలో చేరిక



చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: రానున్న ఎన్నికలలో ప్రజలు వైకాపాకు ఓటేస్తే రాష్ట్రం, పిల్లల భవిష్యత్ నాశనం చేసినట్టేనని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వైకాపాను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని వేలూరు గ్రామ ఎస్‌సి కాలనీకి చెందిన 40 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారందరికి ప్రత్తిపాటి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వేలూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కె శ్రీనివాసరావు, కే వేణు, బొంతా వేణు, డి రాజేష్, పి జోషి, చిలుకూరి హనుమంతురావు, షేక్ రజాక్, యం శ్రీనివాసరావు, బొంతా బాలకృష్ణల ఆధ్వర్యంలో వీరు పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అసమర్ధపాలన నచ్చక టిడిపిలోకి చేరుతున్నట్లు తెలిపారు. గత 5 సంవత్సరాలుగా వైకాపా సాగించిన అరాచక పాలనలో ఇమడలేక చంద్రబాబు, ప్రత్తిపాటిపై నమ్మకంతో టిడిపిలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ పార్టీలో చేరిన అందరికి సముచిత స్దానం కల్పిస్తానని తెలిపారు.

### రజక సంఘ నాయకుడు బంగారయ్యకు పరామర్శ



చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన రజకసంఘం నాయకులు తాటికొండ బంగారయ్య అనారోగ్యం కారణంగా స్దానిక కొమ్మినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బంగారయ్యను పరామర్శించారు. ప్రత్తిపాటితో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: చాలా కాలం తరువాత చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలను కలుసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ తెలిపారు. గడచిన 5 సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వ హయంలో నియోజకవర్గ ప్రజలకు సంక్షేమపథకాలు సమృద్ధిగా అందాయని వివరించారు.





ఇంతమేలు చేసిన ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకొని రావాలిఅంటే చిలకలూరిపేట అసెంబ్లీ నియోజకవర్గం, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో వైసిపి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీలను గెలిపించి మరోమారు జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పార్టీ గెలుపుభాధ్యతను ప్రతి కార్యకర్త బుజాన వేసుకొని, ప్రతి ఇంటికి జరిగిన మేలునువ వివరించి పార్టీ గెలుపునకు కృషిచేయాలని అన్నారు. యంపి అభ్యర్ధి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం పార్లమెంట్ పరిధిలో ఎంతో కీలకమైన నియోజకవర్గం అని, ఇక్కడ పార్టీకోసం అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు కొదవే లేదని అన్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడును మర్రి రాజశేఖర్ నాయకత్వంలో చిలకలూరిపేటలో తిరుగేలేదని నిరూపిద్దాం అని పిలుపునిచ్చారు. రాజేష్‌నాయుడు మాట్లాడుతూ 3 తరాలుగా నీతినిజాయితీ రాజకీయాలకు మారుపేరుగా సోమేపల్లి కుటంబం నిలుస్తుందని అన్నారు. సోమేపల్లి సాంబయ్య వారసత్వంలో మర్రి రాజశేఖర్ నాడు కాంగ్రెస్‌పార్టీలో, నేడు వైసిపి ఆవిర్భావంనుంచి నేటివరకు పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిట్టా విజయభాస్కరరెడ్డి, వైసిపి నాయకులు షేక్ అలీమియా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నియోజకవర్గ పరిధిలోని 3 మండలాలలకు చెందిన పార్టీ నాయకులు, జడ్‌పిటిసిలు, యంపిపిలు, సొసైటీల అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సభలో బీసి సంఘ నాయకులు పట్టణంలోని బీసి సంఘ భవనానికి కేటాయించిన స్ధలం ఎదురుగా కొంతమంది ఆక్రమణలు చేస్తున్నారని, దానిపై అధికారులకు పిర్యాదుచేసినా పట్టించుకోలేదని, ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని బీసి సంఘనాయకులు మాదాసు పృధ్వీరాజ్, ఆలా శివగోపి, రాచపూడి వెంకట్ తదితరులు అనిల్‌కుమార్ యాదవ్‌కు వినతిపత్రం అందచేశారు.

### శరత్‌బాబు విడుదల కావాలని శాంతినిలయం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు



చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి రాక్షసపాలనకు చిరునామాగా మారిందని నియోజకవర్గ టిడిపి, జనసేన నాయకులు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి కుమారుడు శరత్‌బాబు అక్రమ అరెస్టను నిరసిస్తూ పట్టణంలోని 32వ వార్డులో ఉన్న శాంతినగర్‌లోని శాంతి నిలయం చర్చిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకప్రార్ధనలు చేశారు. శరత్‌బాబు త్వరగా జైలునుంచి విడుదల కావాలని కోరుతూ ప్రార్ధనలు చేశారు. ఏసుక్రీస్తు దయతో వైకాపా ప్రభుత్వం కుట్ర పూరితంగా పెట్టిన అక్రమకేసులౌనుంచి శరత్‌బాబు నిర్ధోషిగా బయటకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జయహోబీసి సభకు తరలివెళ్లిన మహిళా నాయకులు, కార్యకర్తలు



చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: మంగళగిరిలో మంగళవారం జరిగిన టిడిపి జయహోబీసి సభకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఆయన ఆదేశాల మేరకు పెద్దఎత్తున బీసి సంఘ నాయకులు, కార్యకర్తలు వాహనాలలో తరలివెళ్లారు. అదేవిధంగా మహిళా నాయకులు, కార్యకర్తలు, మహిళా కౌన్సిలర్లు, బీసి సదస్సుకు తరలివెళ్లారు.

### యూనివర్సిటీ స్థాయిలో సాఫ్ట్‌బాల్‌లో సిఆర్ కళాశాల జట్టుకు ప్రథమ బహుమతి




నాదెండ్ల, మార్చి5, ప్రభాతవార్త: మండలంలోని గణపవరంలో ఉన్న సిఆర్ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీనందు ఈనెల 1,2 తేదీలలో జరిగిన అంతర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మెన్ పోటీలలో పాల్గొని ప్రధమస్దానాన్ని కళాశాల జట్టు సాధించింది. ఈ జట్టు వరుసగా 9వసారి ఈ విజయాన్ని సాధించి రికార్డు నెలకొల్పారు. ఎంఎయం పార్మసీ కాలేజి ఛైర్మన్ యం శేషగిరిరావు వారి తల్లిదండ్రులు జ్ఞాపకార్ధం నెలకొల్పిన రోలింగ్ ట్రోఫీని రెండవసారి కూడా సిఆర్ కళాశాల జట్టు కైవసం చేసుకుంది. కాగా ఈ జట్టులో పాల్గొన్న విద్యార్దులు యం ప్రేమ్‌కుమార్, బి సాగర్, ఎ సంజయ్‌బాబు, కె కుమార్‌బాబు, యం సంగీత్‌లను యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో యూనివర్సిటీ జట్టుకు ఎంపికైన విద్యార్దులను కళాశాల పాలకవర్గ అధ్యక్షులు చుండి వేణుగోపాల్, ప్రిన్సిపల్ చైతన్య, కళాశాల వ్యాయామ ఉపాధ్యయులు ఐ నాగేంద్రబాబు, గ్రంధాలయ అధికారి నిరంజన్, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ పి రమేష్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

### బిఎల్ఒలకు శిక్షణా తరగతులు

నాదెండ్ల, మార్చి5, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం సిఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు బిఎల్ఒలకు శిక్షణా తరగతుల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి బి నారదముని పాల్గొని పలు సూచనలు చేశారు. బూత్‌లెవల్ అధికారులకు మాష్టర్ ట్రైనర్స్‌చే శిక్షణా తరగతులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండలాల తహసిల్దార్‌లు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### డిఆర్ఎన్ కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు ఘంటా జగన్నాధరావు కన్నుమూత



చిలకలూరిపేట, మార్చి5, ప్రభాతవార్త: పట్టణంలోని డిఆర్ఎన్ కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు, సిఆర్‌క్లబ్ సీనియర్ సభ్యులు, శ్రీశైలం కమ్మసత్రం మాజీ ఉపాధ్యక్షులు, ప్రముఖ పొగాకు వ్యాపారవేత్త ఘంటా జగన్నాధరావు (78) మంగళవారం హైదరాబాద్ ఆసుపత్రిలో కన్నుమూశారు. జగన్నాధరావు మృతిపట్ల మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, డిఆర్ఎన్ కళాశాల పాలకవర్గ అధ్యక్షులు, శ్రీశైలం కమ్మసత్రం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, చిలకలూరిపేట విద్యాసంఘం ప్రధాన కార్యదర్శి మైలవరపు శివానందకుమార్, సహయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, సిఆర్‌క్లబ్ ఉపాధ్యక్షులు చెరుకూరి కాంతయ్య, కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, డిఆర్ఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత, కాకతీయ సేవాసమితి చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు పోట్రు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి దండా గోపి, కార్యవర్గ సభ్యులు తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చారు. జగన్నాధరావు భౌతికకాయాన్ని పట్టణంలోని పండరీపురంలో వారి నివాసంలో ఉంచారు. బుధవారం ఉదయం 10గంటలకు ఆయన అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబసభ్యులు మంగళవారం తెలియచేశారు.

## సమస్యల్లేని గ్రామాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యం: పీఆర్కే

కారంపూడి, మార్చి 5 ప్రభాతవార్త: ప్రతి గ్రామానికి నిరంతర విద్యుత్తు అందించడమే తమ ధ్యేయమని ఆదేవిధంగా రైతులకు వ్యవసాయ విద్యుత్తు పూర్తి స్థాయిలో అందించే బాధ్యత తమదేనని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మిరియాల గ్రామంలో రూ.4.5 కోట్లతో నిర్మించిన విద్యుత్తు సబ్‌స్టేషన్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ



సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అడిగొప్పల గుడి- మిరియాల, చర్లగుడిపాడు రోడ్డు నిర్మాణానికి రూ.10 కోట్లతో, పురం గుడి నిర్మాణానికి రూ.15 లక్షలు, కట్ట నుంచి శివాలయం వరకు రూ.15 లక్షలు, ఎస్సీ కాలనీలో బ్రహ్మం గారి గుడి వద్ద రూ.15 లక్షలతో రోడ్డు పనులు చేయాలని గ్రామపెద్దలు ఎమ్మెల్యే పిన్నెల్లి దృష్టికి తెచ్చారు. మడేలుస్వామి ప్రహరీగోడ, చర్చి ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే పీఆర్కే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చేయాలన్నదే తమ ధ్యేయమని, ప్రతి గ్రామంలో కూడా నిరంతర విద్యుత్తు అందించి సమస్యల్లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి మండలంలో కూడా విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టి లోవోల్టేజీ సమస్య లేకుండా విద్యుత్తు శాఖ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. కిందకి ఉన్న విద్యుత్తు తీగలు తొలగించి వాటి స్థానంలో హైలెవల్ పోల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలు లేకుండా అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా 24 గంటలు విద్యుత్తు అందించాలన్న ఉద్దేశంతో విద్యుత్తు అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల ఏడుకొండలు, మాజీ సర్పంచ్ దారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేకల కోటిరెడ్డి, అలవాల వెంకటరెడ్డి, ఆరికట్ల రాజశేఖరరెడ్డి, అల్లు శ్రీనివాసరెడ్డి, ముత్తం కోటిరెడ్డి, ఎంపీపీ సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షేక్ షఫీ, కొమ్ము చంద్రశేఖర్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, పాతూరి రామిరెడ్డి, పాశం భాస్కరరెడ్డి, వల్లా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. కారంపూడిలో జరిగిన ఎల్‌టీ లైన్ ప్రారంభోత్సవ పనుల్లో ఎమ్మెల్యే పీఆర్కే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజానాయక్, విద్యుత్తు శాఖ ఏఈ కోటేశ్వరరావు, విద్యుత్తు శాఖ సిబ్బంది పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ పాత కమిటీ రద్దు: పలుకూరి జోసెఫ్‌బాబు



విజయపురిసౌత్, మార్చి 5 ప్రభాతవార్త: నాగార్జునసాగర్ విజయపురిసౌత్ ఎమ్మార్పీఎస్ పాత కమిటీ రద్దయినట్లు పల్నాడు జిల్లా ఎంఎస్పీ ప్రధాన కార్యదర్శి పలుకూరి జోసెఫ్‌బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పార్క్ సెంటర్ వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు త్వరలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలను ప్రకటిస్తామన్నారు. అప్పటి వరకు గతంలో ఉన్న పాత కమిటీలు పూర్తిగా రద్దయ్యాయన్నారు. ఎవరైనా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులమంటూ పత్రికా ప్రకటనలు చేసినా, అనధికారంగా చెప్పుకుంటూ తిరిగినా వారిపై మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కఠిన చర్యలు ఉంటాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ సదరు విషయాన్ని గమనించాలని వారు కోరారు. మీడియా సమావేశంలో గురజాల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాతంగి సత్యానందం మాదిగ, కుమార్ మాదిగ, మీసాల బాబు మాదిగ పలువురు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం



గురజాల, మార్చి 5 ప్రభాతవార్త: పట్టణంలోని కోర్టు హాలులో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై పదో అదనపు జిల్లా కోర్టు న్యాయాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన సమీక్షా సమావేశం నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన జరగాల్సిన అదాలత్‌లో 16వ తేదీకి వాయిదా వేసినట్లు చెప్పారు. అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించి రాజీపడదగిన కేసులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు జానీబాషా, కలివెల ప్రభుదాసు, చెన్నకేశవరావు, కోటేశ్వరరావు, సురేష్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పోలీస్ బలగాలతో కవాతు



సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. పోలీస్ బలగాలు పట్టణ వీధుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కోరారు. పోలీస్ అధికారులకు తప్పకుండా సహకారం ప్రజలు అందించాలన్నారు. ఎన్నికల సమయంలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## జనసేన కార్యకర్త గోపిరాజుకు నివాళి



సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలో ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామంలో జనసేన కార్యకర్త వల్లపు గోపిరాజు మృతిచెందారు. మృతి సమాచారం తెలుసుకున్న గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపిరాజు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని నాగరాజు తెలియజేశారు. నాగరాజు వెంట తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కుటుంబాన్ని ఏకతాటిపై నడిపిస్తాం : కన్నా

సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : తెలుగుదేశం కుటుంబసభ్యులందరిని ఏకతాటిపై నడిపించి విజయం సాధిస్తామని మాజీమంత్రి, టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.



పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మొదటి విడత అభ్యర్థుల జాబితాలోనే సత్తెనపల్లి పార్టీ అభ్యర్థిగా తన పేరును ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో గతంలో రాజకీయాలు చేసినవారు చిన్నచిన్న విభేదాలతో ఉన్నప్పటికీ వారిని కూడా కలుపుకుపోయే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీంతో పార్టీలో ఉండి కార్యక్రమాలకు దూరంగా ఉండేవారు తిరిగి పార్టీ సేవలకు ముందుకు రావడం సంతోషంగా ఉందని కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. రాబోయే కొద్ది రోజుల్లోనే పార్టీ నాయకులు, కార్యకర్తలను పూర్తి స్థాయిలో ఐక్యంగా ముందుకు నడిపిస్తామని కన్నా లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా అన్నారు.

## శివరాత్రికి గోవాడకు వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు: ఇఓ అశోక్‌రెడ్డి

అమృతలూరు, మార్చి 5, ప్రభాత వార్త: మార్చి 8వ తేది మహాశివరాత్రిని పురస్కరించుకొని బాపట్ల జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే





భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆలయ ఇఓ ఈమని అశోక్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమాదేవి తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ గత సంవత్సరం మహాశివరాత్రికి శ్రీ బాలకోటేశ్వరస్వామి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి సుమారు 2లక్షల మంది భక్తులు గోవాడ వచ్చారని తెలిపారు. ఈ సంవత్సరం మహాశివరాత్రికి సుమారు 2లక్షల 50వేల మంది భక్తులు వస్తారని తెలిపారు. శివరాత్రికి వరుసగా మూడు రోజులు సెలవులు కారణంగా భక్తుల సంఖ్య పెరగవచ్చని తెలిపారు. ఈ సంవత్సరం ఆదాయం రూ.50లక్షలకు పైన వస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని చెప్పారు. భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఆలయం చుట్టూ ఐరన్ బారికేడ్లతో క్యూలైన్లు నిర్మించామని తెలిపారు. భక్తులు ఎండతీవ్రతకు తట్టుకోలేకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేశామని, భక్తులకు ఉక్కపోత లేకుండా చల్లటి గాలికోసం 50సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి ఆలయ ప్రాంగణంలో మినరల్ వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. భక్తుల కోసం ఆలయం తరుపున లడ్డు, ప్రసాదం తయారు చేస్తున్నామని చెప్పారు. భక్తులకు సేవలందించేందుకు 40మంది దేవాదాయ, ధర్మాదాయ శాఖల సిబ్బందిని ఏర్పాటు చేశామని, వీరితో పాటు తెనాలి, చినపరిమి, పొన్నూరు, చెరుకుపల్లి గ్రామాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల వాలంటీర్లు 350మంది సేవలందిస్తారని తెలిపారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ పరిసరాల్లో నిఘా ఉంచేందుకు ఆలయం చుట్టూ 50సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. శివరాత్రి రోజు రాత్రికి లింగోద్భవకాలంలో 5కుటుంబాలకు ప్రత్యేక అభిషేకం ఉంటుందని, శివరాత్రి ముందు రోజు 7వ తేది నుండి 10వ తేది వరకు రాహుకేతు మండపములో, గర్భాలయంలో, అభిషేక మండపంలో, అభిషేకాలు జరుగుతాయని చెప్పారు.

## 'శాశ్వత చిరునామా ఉంటేనే ఓటు హక్కు'

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: ఇకపై వచ్చే ప్రతి ఓటు నమోదుపై శాశ్వత చిరునామా ఉంటేనే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం పట్టణ పరిధిలోని సూపర్ వైజర్లు,



బిఎల్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన రేషన్ కార్డు మాత్రమే ఓటు నమోదుకు ప్రాతిపదికగా తీసుకొంటున్నట్లు చెప్పారు. బిఎల్వోలు కూడా వీటిని మాత్రమే పరిశీలించి ఓటు నమోదుకు సిఫారసు చేయాల్సి ఉంటుందన్నారు. 18నుంచి20సంవత్సరాల లోపు ఉన్నవారికి మాత్రమే నూతన ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే పలు మార్లు ఓటర్ల జాబితాలో పేరు నమోదు, మార్పు తదితరాలకు అవకాశం ఇచ్చినప్పటికీ ఇంకా వివిధ రకాల క్లెయిములు రావడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఇసుకపల్లి ప్రశాంతి, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

## రాజకీయంగా అన్ని హంగులతోనే ముందడుగు: అంబటి మురళీ కృష్ణ

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: పట్టణంలోని పంచాయితీరాజ్ అతిథి గృహంలో పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన పొన్నూరు రూరల్ కార్యకర్తలు, ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ శాసనసభ్యత్వం అంటే



అధికారం, హోదాగా తాను భావించడం లేదన్నారు. వైకాపా భవిష్యత్తు, తన భవిష్యత్తు, కార్యకర్తల భవిష్యత్తు తనపై ఆధారపడి ఉందన్నారు. నాయకులను, కార్యకర్తలను ముందు వరుసలో నిలబెట్టడమే ధ్యేయంగా తాను చూస్తానన్నారు. తారతమ్యబేధాలు మరచి ప్రజలతో మమేకమై ముందడుగు వేయాలన్నారు. తాను ఈ మూడు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేసుకొంటూ పోయానన్నారు. 1989నుంచి ఎన్నికల ప్రక్రియలో ఉన్నానన్నారు. ఎన్నికలు నిర్వహించే అన్ని హంగులు తన వద్ద ఉండబట్టే మీ ముందుకు వచ్చానన్నారు. నాయకులు, కార్యకర్తలకు మంచి గుర్తింపు తెస్తానన్నారు. జిల్లాలో ఊహించని విధంగా వైకాపా గెలుస్తుందన్నారు. తనను సమన్వయకర్తగా నియమించిన మరుక్షణమే 99శాతం మంది నాయకులు, కార్యకర్తలు తన స్వగ్రామమైన మామిళ్ళపల్లికి వచ్చి శుభాకాంక్షలు తెలిపారన్నారు.

ఈ నెల 10వ తేదీన మేదరమెట్లలో జరిగే సభకు నియోజకవర్గం నుంచి 15వేల మంది తరలి రావాలన్నారు. జడ్పీటీసీ కర్లపూడి రమేష్, దండమూడి సర్పంచి భవనం వంశీరెడ్డి, కోట శ్రీనివాసరావు, జాలాది యానాదిరావు, వడ్రాణం ప్రసాదరావు, లంకపోతు పిచ్చిరెడ్డి, బొనిగల నాగమల్లేశ్వరరావు, అమిరినేని సాంబశివరావు, అంబటి రాఘవయ్య, పెరికల కృష్ణమోహన్, రుద్రపాటి ఆదిశేషు, బత్తుల గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనల అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండి

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: విద్యార్థులందరూ పరిశోధనలు, అభివృద్ధిపై పెట్టుబడి పెట్టండని యూఎస్ఏలోని డబ్ల్యూఏఎంఎస్ లైఫ్ ఫెల్లో ప్రెసిడెంట్ అండ్ సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకరరావు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫండమెంటల్స్, అనాలిసిస్, డిజైన్,ఫ్యాబ్రికేషన్ అండ్ టెస్ట్ ఆఫ్ అడ్వాన్స్డ్ యాంటినాస్ ఫర్



స్పేస్ ఎయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్ అనే అంశంపై అంతర్జాతీయస్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సుధాకరరావు మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు రోజువారి దినచర్యగా ఉండాలన్నారు. పులివెందులలోని జెఎన్‌టియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రమణారెడ్డి మాట్లాడుతూ ఎప్పుడే ఒకే విధంగా మూస ధోరణిలో పనులు చేసుకొంటూ పోతే కొన్నాళ్ళకే విద్యార్థులకు బోరు కొట్టేస్తుందన్నారు. జేపిఎల్ సీనియర్ ఇంజనీర్ డాక్టర్ నాసెర్ చమత్, జెపిల్ యాంటీనా ఇంజనీర్ డాక్టర్ గౌరాంగి గుప్త, విజ్ఞాన్స్ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎజిపిగా నాగిశెట్టి శ్రీనివాసరావు



పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది నాగిశెట్టి శ్రీనివాసరావు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఎజిపి)గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. స్థానికంగా ఉన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎజిపిగా నియమితులయ్యారు.

## టిడిపితోనే భవిష్యత్తు: నరేంద్ర కుమార్తె నాగసాయి వైదీప్తి



పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కుమార్తె నాగసాయి వైదీప్తి అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో ఆమె పర్యటించారు. బాబూ షూరిటి, భవిష్యత్తుకు గ్యారెంటీ అని, సూపర్ సిక్స్‌లోని సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్ళి వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి రావాలంటే ముఖ్యమంత్రి యువత, మహిళలు ఆలోచన చేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమైందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పథకాలను అమలు చేసిన ఘనత టిడిపిదేనన్నారు. పొన్నూరు నియోజకవర్గం సుభిక్షంగా ఉండాలంటే తన తండ్రి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నరేంద్రకుమార్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి చెందిందన్నారు. పాలక పక్షం మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని, 2019లో చేసిన తప్పే మళ్ళీ చేయవద్దని సూచించారు. నాగసాయి వైదీప్తికి వార్డులోని ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అహమ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## పారామిలటరీ దళాల రూట్ మార్చ్‌ఫాస్ట్



పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మీకు మేమున్నామంటూ ధైర్యం చెప్తూ పారా మిలటరీ దళాలు మండలంలో రూట్ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. సిఐఎస్ఎఫ్-884 దళానికి సంబంధించిన అధికారులు, సభ్యులు మండల పరిధిలోని వెల్లలూరు, కట్టెంపూడి, చింతలపూడి తదితర గ్రామాల్లో పర్యటించారు. ఓటు హక్కును ధైర్యంగా వినియోగించుకోవాలని, మంచి నాయకుడిని ఎన్నుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెనాలి డిఎస్పీ పి.రమేష్, రూరల్ సిఐ యాదాల కోటేశ్వరరావు, ఎస్సై బండ్ల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అన్న ఆర్యోక్తినుసరించి బజరంగ్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు, నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలో మంగళవారం బజరంగ్ ఫౌండేషన్




ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి పేదవాడికి చూపును అందించాలన్న ఉద్దేశంతోనే ఈ అంశంలో పనిచేస్తున్నట్లు చెప్పారు. అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల అభ్యున్నతికి, వారిని ఆర్థికంగా పరిపుష్టం చేసేందుకు నవరత్నాలు ప్రవేశపెట్టారని, వాటిని చూసి ఆకర్షితులైన తాను కూడా సేవా కార్యక్రమాలు చేయాలని తలచినట్లు చెప్పారు. వైద్యశిబిరంలో అక్కడికి వచ్చిన వారితో మాట్లాడి పలుకరించారు. పరీక్షలు నిర్వహించిన తర్వాత అవసరమైన వారికి కళ్ళజోళ్ళను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## నేడు కానుకల లెక్కింపు

పొన్నూరు, మార్చి 5,ప్రభాతవార్త: మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామ శివారు జీబిసి రోడ్డు పక్కన వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి వారి దేవస్థానం(పుట్ట)లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపు కార్యక్రమం బుధవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వి.శ్యామల పర్యవేక్షిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొనాలని మేనేజర్ కోరారు.

## ఉమ్మడి తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ ఎన్నికల సమర శంఖారావం



కొల్లూరు, మార్చి 5, ప్రభాత వార్త : వేమూరు నియోజకవర్గం ఉమ్మడి టిడిపి, జనసేన పార్టీ ఎన్నికల శంఖారావం ప్రారంభం అవుతుందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బుధవారం కొల్లూరు మండలం చిలుమూరు గ్రామం నుండి ఎన్నికల ప్రచారం మొదలవుతుందని అన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త ఊసా రాజేష్, కొల్లూరు మండలం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూధన్‌ప్రసాద్, జనసేన అధ్యక్షులు బొందలపాటి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటోనగర్ యూనియన్ ఐక్యంగా ముందుకెళ్ళాలి : మంత్రి అంబటి

సత్తెనపల్లి, మార్చి 5 ప్రభాతవార్త : ఆటోనగర్ యూనియన్ ఐక్యంగా ముందుకెళ్ళాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి



రాంబాబు అన్నారు. రానున్నది తిరిగి వైకాపా ప్రభుత్వమన్నారు. మంగళవారం ఆటోనగర్ యూనియన్ నాయకుల, సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆటోనగర్‌కు అవసరమైన సి.సి.రోడ్డును నిర్మించామన్నారు. విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా ఆటోనగర్‌కు అవసరమైన వనరులను కల్పిస్తామన్నారు. బలహీన వర్గాలపక్షాన నిలబడిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలలో విశేషమైన ఆదరణ ఉందని తెలిపారు. ఇచ్చిన హామీలు, పారదర్శక సంక్షేమం అందించిన ముఖ్యమంత్రి జగన్‌కు అందరూ అండగా నిలవాలని మంత్రి అంబటి రాంబాబు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆటోనగర్ వర్కర్స్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## బండ్లమమ్మ ఆలయంలో వేలంపాట



పిట్టలవానిపాలెం,,మార్చి, 5,ప్రభాతవార్త: మండల పరిదిలోని చందోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బండ్లమ్మ అమ్మవారి దేవాలయంలో మంగళవారం కళ్యాణ మండపం ఫ్లవర్ డెకరేషన్,ఎలక్ట్రికల్ డేకరేషన్ లైసెన్సుకు బహిరంగ వేలంపాట నిర్వహించినట్లు అలయ ఈవో నరశింహమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేకరేషన్‌కు సంభందించి లైసెన్సు హోక్కులు పొందడానికి నిర్వహించిన వేలంపాటలో కొండవీటి సుదర్శనం రూ.86.500 రూపాలయకు హెచ్చుపాటగా పాడుకుని హోక్కులను పొందారన్నారు. గత ఏడాది కంటే పాట ఈ ఏడాది రూ.10500 రూపాయలు అదాయం దేవస్థానానికి అధికంగా రావడం జరగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ బాపట్ల డివిజన్ ఇన్స్‌పెక్టర్ వి.శ్యామల,మోదుగుల ప్రభాకర్‌రెడ్డి,మండల వైసిపి కన్వీనర్ ఉయ్యూరు లీల శ్రీనివాసరెడ్డి,హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల్లో అవాంతరాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

బాపట్ల,మార్చి 5,ప్రభాతవార్త: ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎటువంటి అవాంతరాలు, చూచిరాతలు జరుగకుండా అధికారులు



కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.బాపట్ల పట్టణంలో ఇంటర్మీడియట్ పరిక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష మంగళవారం పరిశీలించారు. దీనిలో బాగంగా పట్టణంలోనిబాపట్ల జూనియర్ కళాశాల కేంద్రాన్ని ఆయన అకస్మీకంగా తనీఖీ చేసి పరీక్షా కేంద్రంలోని పరీక్ష నిర్వహణ పై ఆయన ఆరాతీసారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలల్లో పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు.వేసవి దృష్ట్యా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పరిక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని అదేశించారు .ఇంటర్మీడియట్‌లో 8.307 మంది విద్యార్థులు హాజరు కాగా ,255 మంది గైర్హాహాజరయ్యారు. అదే విధంగా ఒకేషనల్ ఇంటర్మీడియట్‌లో 433 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారన్నారు.సాదారణ ఇంటర్మీడియట్,ఒకేషనల్ పరీక్షలు మొత్తం మంగళవారం 8740 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 277 మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఆయన వెంట ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐవో యర్రయ్య,బాపట్ల తహశీల్దార్ శ్రావణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు సులభంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలు ఉండాలి

బాపట్ల,మార్చి 5,ప్రభాతవార్త: ఓటర్లు సులభంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రాలు ఉండాలని జిల్లా



కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.పట్టణంలోని బాపట్ల ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ని 5 పోలింగ్ కేంద్రాలు,మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని ఎనిమితి పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పార్లమెంట్,ఏపి శాసన సభ 2024 సాదారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయన్నారు. స్వేచ్ఛాయుత వాతారణంలో ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం కసరత్తు చేస్తుందనాన రు. సమస్యాత్మక,తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు ప్రక్రియ చేపట్టామన్నారు. ఒకే ప్రాంతంలో మూడు లేదా ఐదు కేంద్రాలకు మించి పోలింగ్ కేంద్రాలు ఉంటే పూర్వ పరిస్థితులను అదికారులు పరిగణలోకి తీసుకోవాలన్నారు.ప్రభావితం చేసన సంఘటనలు గత ఓటింగ్ సరళీ అధారంగా సదరు పోలింగ్ కేంద్రాన్ని మాత్రమే తీవ్ర సమస్యాత్మక పోలింగ్ కేంద్రంగా గుర్తించాలన్నారు. అటువంటి కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కొరకు ప్రణాళికలు రూపోందించి నివేదిక పంపాలన్నారు. రిజర్వ్ ఈవిఎంలు,మాక్ పోలింగ్ ఈవిఎం యంత్రాలను భద్రపరచడానికి జిల్లా కేంద్రమైన బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల భవనంలో స్టాంగ్‌రూమ్ లను సిద్దం చేయాలన్నారు. అ పాఠశాల అవరణలోనే పదో తరగతి స్పాట్ వాల్యూషన్ సెంటర్ ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాకాధికారి నారాయణ,పట్టణ మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్,తహశీల్దార్ శ్రావణ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## తీరంలో కొట్టుకుపోతున్న యువకుడ్ని కాపాడిన పోలీసులు

బాపట్ల,మార్చి 5,ప్రభాతవార్త: బాపట్ల సముద్రతీరంలో కొట్టుకుపోతున్న యువకుడి ప్రాణాలను పోలీసులు కాపాడారు.యువకుడి ప్రాణాలు కాపాడిన పోలీసులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరంలో



యాత్రికులు, పర్యాటకుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. నిత్యం సముద్రతీరం వెంబట పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తూ సముద్ర అటుపోటులకు గురి అవుతుంటే వెంటనే యాత్రికులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. గజ ఈతగాళ్ళను ప్రజల రక్షణ కోసం తీరం వెంట నియమించామన్నారు. యాత్రికులు పోలీస్ శాఖ సూచనలు,హెచ్చరికలను తప్పని సరిగా పాటించాలన్నారు. సముద్రతీరంలో జిల్లా ఎస్పీ అదేశాల మేరకు సూర్యలంక అవుట్‌పోస్టు పోలీస్ సిబ్బంది,మెరైన్ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.ప్రజల రక్షణ కొసం ప్రతి 50 మీటర్ల కు ఒక్కరి చోప్పున తీరం వెంట గజ ఈతగాళ్ళను నియమించారు. బాధితుల కధనం మేరకు గుంటూరు పట్టణానికి చెందిన 6గురు యువకులు సముద్రంలో స్నానమాచరిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన పెద్ద అలల తాకిడికి వారిలో 20 సంవత్సరాల వయస్సు కల్గిన మామిడి జాన్సన్ లోతుకు కొట్టుకుపోతూ పెద్దపెద్దగా కేకలు వేయడాన్ని గమనించిన సిబ్బంది,గజ ఈతగాళ్ళ స్పందించి సముద్రంలో మునిగిపోతున్న యువకుడి ప్రాణాలను కాపాడి ఒడ్డుకు చేర్చారు. తీరంలో విదులు నిర్వహిస్తూ యువకుడి ప్రాణాలను కాపాడిన హెడ్‌కానిస్టేబుల్ ఎం .పోతురాజు,మెరైన్ హోంగార్డు శ్రీనివాసరావు,గజ ఈతగాళ్ళు కొటయ్య,నాగేశ్వరరావులను ఎస్పీ అభినందించారు.

## జయహో బీసీ సభకు తరలివెల్లిన నియోజకవర్గ నాయకులు

బాపట్ల,మార్చి 5,ప్రభాతవార్త: బీసి అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి,జనసే ఉమ్మడి అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు తలపెట్టిన జయహో బీసి భారి బహిరంగ సభలకు తరలివెలుతున్న ర్యాలీకి మంగళవారం వేగేశన జెండా ఊపి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన



మాట్లాడుతూ బీసీలు అన్నిరకాలుగా తెలుగుదేశం పార్టీలోనే అభివృద్ధి చెందారన్నారు. బీసి డిక్లరేషన్,బీసిలకు రక్షణ చట్టం అమలు గురించి నాగార్జున యూనివర్శిటి ఎదురుగా (కాజాటోల్‌గేట్)వద్ద జయహో బీసి బారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారన్నారు.ఈ సభకు బాపట్ల నియోజకవర్గం నుంచి భారీగా బిసి సోదరులు,బీసీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలివెల్లారని ఆయన తెలిపారు.

## కర్లపాలెం గంగా గౌరీ సమేత బద్రీ కేదారేశ్వర దేవాలయంలో వేగేశన పూజలు

బాపట్ల(కర్లపాలెం),మార్చి 5,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని కర్లపాలెంలో వేంచేసి యున్న గంగా గౌరీ సమేత బద్రీ కేదారేశ్వర దేవాలయంలో టిడిపి.జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివయ్య దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ



సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం శివస్వాములకు ఏర్పాటుచేసిన అన్న దాన కార్యక్రమంలో ఆయన పాలొన్నారు.


# ఎన్టీఆర్, హృతిక్ 'వార్ 2'





యంగ్ టైగర్ ఎన్టీఆర్, బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్‌ల కలయికలో అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'వార్ 2'. ఇండియన్ సినిమా వద్ద మోస్ట్ అవైటెడ్‌గా ఉన్న మల్టీస్టారర్ మూవీగా పేరొందింది.. ఈచిత్రంపై ఓ సాలిడ్ అప్‌డేట్ ఒకటి హృతిక్‌కు సంబంధించి వైరల్ అవుతోంది. దీని ప్రకారం మార్చి 7 నుంచి వార్2 లో హృతిక్‌పై సన్నివేశాల చిత్రీకరణను జపాన్‌లో స్టార్ట్ చేయను న్నారని తెలిసింది.. జపాన్ లోని షావోలిన్ టెంపుల్ వద్ద హృతిక్ ఎంట్రీ సీన్స్ చిత్రీకరించనున్నారు.. కాగా ఎన్టీఆర్ విషయానికొస్తే,, ఆయన ఈచిత్రం కోసం ఏప్రిల్‌లో జాయిన్ అవుతారని తెలుస్తోంది.. ఈ విషయాలు సోషల్ మీడియాలో ఫ్యాన్స్‌లో వైరల్ అవుతు న్నాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాణం వహిస్తుండగా, వచ్చే ఏడాది ఆగస్టులోఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసింది.

# నేనూ ఎదురుచూస్తున్నా...



స్టార్‌యాక్టర్ మహేష్‌బాబు తాజాగా గుంటూరు కారం మూవీతో ప్రేక్షకులను మెప్పించారు.. తన తదుపరి చిత్రాన్ని దిగ్గజ దర్శకుడు రాజమౌళితో ఎస్‌ఎస్‌ఎంబి 29వ మూవీ చేయబోతున్నారు. తాజాగా ప్రముఖ జాతీయ దినపత్రికతో ఆయన ముచ్చటించారు.. ఇటీవల తాను నటించిన గుంటూరు కారం మూవీ కొన్ని సవాళ్లను ఎదుర్కొన్నాకూడా మొత్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుని విజయవంతం కావటం ఆనందంగా ఉందన్నారు. అలాగే నా కెరీర్‌లో మురారి, పోకిరి , శ్రీమంతులు సినిమాలు కెరీర్‌న గణనీయంగా మార్చేశాయన్నారు.. ఈ మూడు ప్రాజెక్టుల్లో ప్రతి ఒక్కటి ముఖనయంగా కథాకథనం, విభిన్న కోణాలను అన్వేషించటానికి, ప్రేక్షకులతో ఎంతో కనెక్ట్ అవ్వటానికి ఉపయోగప డ్డాయని వ్యాఖ్యానించారు. త్వరలో చేయనున్నరాజమౌళిగారి సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలో ప్రారంభంకానున్న ఈ సినిమా కోసం ఎంతోఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని మహేష్ పేర్కొన్నారు.

# మిడిల్ క్లాస్ రాముడు

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'ఫ్యామిలీ స్టార్' సినిమా టీజర్‌ను విడుదల చేశారు. ఈచిత్రంలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఫ్యామిలీ స్టార్ సినిమాను, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈసినిమాను హోల్‌సమ్ ఎంటర్‌టైనర్‌గా డైరెక్టర్ పరశురామ్ పెట్ల రూపొంది స్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరి స్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబో తున్నారు. తాజాగా విడుదలైన ఫ్యామిలీ స్టార్ టీజర్‌లో గోపీసుందర్ కంపోజ్ చేసిన దేఖోరో దెఖో.. సాంగ్‌తో హీరో క్యారెక్టరై జేషన్‌ను వర్ణిస్తూ సాగిన ఈ టీజర్ ఆకట్టుకుంది.. సర్ నేమ్‌కు సరెండర్ అయి, ఫ్యామిలీ అంటే వీక్‌నెస్ ఉన్న కలియుగ రాముడిగా హీరోగా విజయ్ దేవరకొండను ఈ టీజర్‌లో చూపిం చారు.. దేవుడి పూజలతో సహా ఇంటిపనులన్నీ చెసుకుంటూ, తన కుటుంబ సభ్యులను జాగ్రత్తగా చూసుకుంటాడు హీరో.. వాళ్ల జోలికి ఎవరైనా వస్తే మడత పెట్టికొడ తాడు.. అతను వేస్తే బడ్జెట్ షాక్, ప్లాన్ గీస్తే ప్రాజెక్టు షేక్ అవుతుంది. టీజర్ చివరలో హీరోయిన్ మృణాల్ 'నను కాలేజ్‌కు వెళ్లాలి.. కొంచెం దించేస్తారా? అని అడిగితే.. లీటర్ పెట్రల్‌కొట్టిస్తే దించేస్తా... అంటాడు హీరో.. ఇలా హీరోక్యారెక్టర్‌లో ఉన్న హోమ్లీ, మ్యాన్లీ లవ్‌లీనెస్‌తో టీజర్ ఆకట్టుకుంది..ఫ్యామిలీ, క్లాస్, మాస్ లవ్, యాక్షన్ ఎలి మెంట్స్‌తోకట్ చేసిన టీజర్ కంప్లీట్ మూవీని షార్ట్‌గా చూసిన ఫీలిగ్ కల్గించింది.. ఈ సమ్మర్‌కు కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ ఇచ్చింది.



**విశ్వక్‌సేన్ తాజా చిత్రం గామి.. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహించారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పైకారీనతక్ శబరీష్ నిర్మించారు.. చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈసినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు.. వి.సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది... ఈచిత్రం మార్చి 8న విడుదలకానుంది. ఈనేపథ్యంలో దర్శకుడు విద్యాధర్ కాగిత మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## 'గామి' మూవీ ఎంగేజింగ్‌గా ఉంటుంది



నిజంగా జరిగిన ఓ సంఘటన నాకు చాలా ఎక్సయిట్ చేసింది. ఆ ఐడియానే రాసిపెట్టు కున్నాను.. దీంతోపాటు హిమాలయాల పర్వాతాలు, మంచు అక్కడి ప్రయాణం అంటే నాకు చాలా ఇష్టం.. అలాగే విఠలాచార్య లాంటి సాహస కథలు ఇష్టం. ఇవన్నీ కలసి ఒక ఆలోచనగా మారాయి.. మనకి దొరికిన బడ్జెట్‌లో తీసేద్దామనే ఆలోచనతో స్టార్ట్‌చేశాం. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో చేశాం.. దాని ద్వారా వచ్చిన డబ్బులతో సినిమాను స్టార్ట్‌చేశాం. ఒక గ్లింప్స్ చూసి యూవీ క్రియేషన్స్‌వారు రావటం జరిగింది. విశ్వక్‌ను అనుకు న్నాం.. మాకు ఒకటి కావాలి అందుకోసం ఎంతవర కైనా చేసుకుంటూ వెళ్లాం.అవతార్‌ను కూడ పదేళ్ల తీస్తారు.. దాన్నిడిలే అని చెప్పలేం కదా.. కొత్తగా చేస్తున్నాని భావించాం.. కాబట్టి సమయంపట్టిందనే భావన రాలేదు. గామి మూవీ అంతా ఎంగేజింగ్‌గా ఉండనుంది.. తర్వాత ఏం జరగబోతుందనే క్యూరి యాసిటీ ప్రేక్షకుల్లోఉంటుంది.. డ్రామా చాలా అద్భుతంగా ఉంటుంది. గామి అంటే సీకర్. గమ్యాన్నిచేర్చేవాడు.. ఇందులో ప్రధాన పాత్రకు ఒక గమ్యం ఉంటుంది.. దాన్ని ఎలా చేశాడనేదిచాలా ఆసక్తికరంగా ఉంటుంది.


# 'మనం సైతం' కాదంబరి కిరణ్‌కు రోటరీ అవార్డు

'మనం సైతం'అంటూ పదేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నటుడు కాదంబరి కిరణ్‌కు అరుదైన గౌరవం లభించింది.. ఆయన రోటరీ క్లబ్ ఒకేషన్ ఎక్సలెన్స్ అవార్డును అందు కున్నారు. హైదరాబాద్ ఎఫ్‌ఎన్‌సిసిలో జరిగిన రోటరీ క్లబ్ ఒకేషనల్ ఎక్సలెన్స్ అవారునడ వేడుకల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం చేతులమీదుగా ఈ అవార్డును కాదంబరికి అందించి సత్కరించారు.. కాందబరి సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని



ప్రశంసించారు.. కార్యక్రంలో రోటరీ క్లబ్ హైదాబాద్ ఈస్ట్ జోన్ నిర్వాహకుడు సీవీ సుబ్బారావు, సుదేష్‌రెడ్డి, టిఎన్‌ఎం చౌదరి తదితరులు మాట్లాడుతూ, సేవా రంగం నుంచి కాదంబరి కిరణ్, సినిమా రంగం నుంచి జయసుధ, సంగీతం నుంచి విజల్ రమణారెడ్డి వైద్యరంగం నుంచి డాక్టర్ సాయి పద్మ అవార్డులు అందుకున్నవారిలోఉన్నట్టు తెలిపారు. అనంతరం కాదంబరి మాట్లాడుతూ, ఒకరికొకరం సాయం చేసుకోకపోతే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.. కరోనఆ సమయంలో 50వేల మంది నిస్సహాయకులకు సాయం చేసినట్టు తెలిపారు. అనాథ, వృద్ధాప్య అశ్రమం, ప్రారంభించి వారికి సేవ చేసుకోవటమే నా జీవిత లక్ష్యమన్నారు.

# సరికొత్తగా రాబోతున్న నవదీప్ 2.0 లవ్, మౌళి



నవదీప్ కొంత విరామం తర్వాత హీరోగా, సరికొత్తగా నవదీప్ 2.0గా కన్పించబోతున్న చిత్రం లవ్,మౌళి . విభిన్నమైన వైవిధ్యమైన ఈచిత్రానికి అవనీంద్ర దర్శకుడు. నైరా క్రియేషన్స్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి నిర్మాణ పనులు సిస్పేస్ బాధ్యతలు తీసుకుంది.. ఈచిత్రం నుంచి అప్‌డేట్ ఆకట్టుకున్నాయి.. తాజా గా ఈచిత్రం నుంచి షీ ఈజ్‌రియల్ ..అనే లిరికల్ వీడియోను విడుదల చేశారు.. గోవింద్ వసత్ స్వరాలు అందించారు.. అనంత్ శ్రీరామ్ సాహి త్యం అందించారు.. శరత్ సంతోష్, జిబా టామీ ఆలపించారు.. దర్శకుడు మాట్లాడుతూ, ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన నవదీప్‌లుక్‌తోపాటు, సాంగ్, టీజర్‌కు మంచిస్పందన వచ్చిందన్నారు. డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో ఉంటుందన్నారు.నా లఫ్‌లో జరిగిన ప్రేమకథలకు ఫలితమే ఈచిత్రమని ఆయన వెల్లడించారు.





న్యూ ఫొటో లుక్: అనన్యా పాండే

**పాన్ ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్'. నిహిర్‌కపూర్ హీరోగా నటిస్తున్నారు..ఈచిత్రానికి చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 9న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో చదలవాడ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు..**

## 'రికార్డు బ్రేక్' మంచి సినిమాగా నిలిచిపోతుంది



**రెండేళ్లపాటుగా నిర్మించటం అదేవిధంగా ఈసినిమాపైన ఇంత ఖర్చు పెట్టటానికి కారణం?**

గతంలో హీరోలు, హీరోయిన్ల రెమ్యూనరేషన్‌లుతక్కువగా ఉండేవి. డైరెక్టర్లు., నిర్మాతలు కూడ ఇంతమంది లేరు.. కానీ ప్రస్తుత పరిస్థితులు మారిపో యాయి.. బిచ్చగాడు లాంటి సినిమా నిర్మించిన తర్వాత కంటెంట్ ఉంటే ప్రేక్షకులు ఏ సినిమానైనా సక్సెస్ చేస్తారు అన్పించింది.. అందుకే ప్రజలు, మనసుకి హత్తుకునే విధంగా నిజానికి దగ్గరగా నమ్మకతో చాలా ఖర్చుపట్టి ఈసినిమాను నిర్మించాం.

**'రికార్డు బ్రేక్' అనే టైటిల్ ఈసినిమాకు జస్టిఫికేషన్ ఎలా అనుకున్నారు?**

> ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.

> నేను బ్రతికుండగా పెద్ద హీరోలతో పెద్ద బడ్జెట్ సినిమాలు చేయను. నేను ఇంత ఆరోగ్యంగా ఉండటానికి కారణం పెద్ద బడ్జెట్ పెద్ద హీరోల సినిమాలు చేయకపోవటమే.

ట్రైలర్ రిలీజ్ అయినపుడు వచ్చిన స్పందన .. అలాగే శనివారం మీడియాకు వేసినషోలో వచ్చిన స్పందన చూసి అందరూ ఈ సినిమాకు ఇది కరెక్ట్‌టైటిల్ అనిచెప్పటంతోమాకు శాటిస్ఫాక్షన్ అన్పించింది... ఈసినిమాకు ఇదే యాప్ట్ టైటిల్ అని అందరూ అన్నారు.. సినిమా రిలీజ్ అయ్యాక ప్రేక్షకుల కూడ ఇదే ఫీలవుతారు.

**ఈసినిమాకు హీరోలు వీళ్లు అని ముందే అనుకున్నారా?**

ప్రజెంట్ ఉన్న హీరోల్లో అంతా బాడీ ఉన్న వాళ్లు వెయిట్ పుటప్ చేయగలిగినవాళ్లు ఎవరూలేరు.. అప్పటి కాలానికి ఒక రామారావుగారు, కృష్ణంరాజుగారు ఉంటే కరెక్టుగా సరిపోతుంది. ఇపుడు వీళ్లు కరెక్ట్‌గా సెట్ అయ్యారు.

**కొత్త హీరోల పైన ఇంత బడ్జెట్ పెట్టటం అనేది కరెక్ట్ అన్పించిందా?**

సినిమా రిలీజ్ అయ్యాక ప్రజలకు గుండెల్లో రికార్డు బ్రేక్ మంచిసినిమాగా నిలిచిపోవాలి.. అందుకోసమే ఎక్కడా రాజీపడకుండా తీసిన సినిమా ఇది.

**ఈసినిమాను 8 భాషల్లో రిలీజ్‌చేయటానికి మీ పాషన్ ఏంటి?**

ఎక్కడో తెనాలిలో చిన్న కర్రల వ్యాపారం చేసేవాడిని.. సినీ కళామతల్లి వల్ల ఇండస్ట్రీలోకి నిలదొక్కుకున్నాను.. నాకు మంచిమిత్రులు దొరికారు.. వాళ్లు నాకు సపోర్ట్ చేయటం నేను వాళ్లకు సపోర్ట్ చేయటం ఇలా ఇండ్రస్ట్రీలో ఎదిగి ఈ పొజిషన్‌లో ఉన్నాను.. నాకు నిద్రలో కూడ సినిమాలంటే ఇష్టం.

**అప్పట్లో 'హెడ్‌కానిస్టేబుల్ వెంకట్రామయ్య' తీశారు. ఇపుడేమో రికార్డు బ్రేక్ .. ప్రజెంట్ జనరేషన్‌కు సినిమా ఎలా నచ్చుతుందని అనుకుంటున్నారు?**

అప్పట్లో ఆసినిమా మంచి సినిమా.. విజయవాడ, వైజాగ్ లాంటి ప్రాంతాల్లో బాగా ఆడింది.. అపుడున్న కాంపిటీషన్‌కి పెద్ద సినిమాలతో కొంతవరకు పోటీపడలేకపోయింది.. కానీ ఇపుడు ఈ రికార్డుబ్రేక్ కచ్చితంగా మంచిసినిమాగా నిలుస్తుంది.

**ప్రస్తుతం నిర్మాత, దర్శకుడు రిలేషన్ ఎలా ఉందనుకుంటున్నారు?**

గతంలో డైరెక్టర్, ప్రొడ్యూసర్ భార్యభర్తలుగా ఉండేవారు.. ఇపుడు డైరెక్టర్, హీరో ఒకటయ్యి ప్రొడ్యూసర్‌కి అంత విలువ ఇవ్వట్లేదు. సినిమాల సక్సెస్‌రేట్ తగ్గటానికి ఇదే మెయిన్ ప్రాబ్లమ్.

**ఈ సినిమాతో డైరెక్టర్‌గా కంటిన్యూ అవుతారా?**

ఈసినిమా ద్వారా నేను డైరెక్షన్ నేర్చుకున్నా.. ఇది సక్సెస్ తర్వాత మంచి టెక్నికల్ వాల్యూస్‌తో వార్నర్ బ్రదర్స్ తీసే సినిమా కంటే గొప్ప సినిమా తీసి చూపిస్తా.. ప్రేక్షకులందరూ సినిమా చూసి పాస్ మార్కులు ఇస్తే డైరెక్షన్‌లో ఇంకా మంచిసినిమాలు తీస్తా.

**మాచో హీరో గోపీచంద్ తాజాయాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా..ఎ.హర్ష దర్శకత్వం వహించారు.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోమన్ లావిష్‌గా నిర్మించారు. ప్రియాభవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. మహాశివరాత్రి సందర్భంగా మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం హీరో గోపీచంద్ మీడియాతో మాట్లాడారు.**

## 'భీమా' కమర్షియల్ ప్యాక్డ్‌మూవీ..



**'భీమా'జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సినిమా సహనిర్మాత శ్రీధర్‌గారు, కోవిడ్ సమయంలో దర్శకుడు హర్షని పరిచయంచేశారు. అపుడు ఒక కథ చెప్పారు.. కథ బాగుంది కానీ, ఇలాంటి సమయంలో వద్దనిపించింది.. పోలీసుకి సంబంధించి ఏదైనా డిఫరెంట్ కథ ఉంటేచెప్పమన్నాను.. ఎనిమిది నెలల తర్వాత భీమా కథ చెప్పారు. క్యారెక్టరై జేషన్ చాలా నచ్చింది.. అలాకథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్ కూడ నచ్చిం ది.. అలా భీమా ప్రారంభమైంది.

**'భీమా'ని బ్రహ్మారాక్షసుడు అంటున్నారు.. పాత్ర ఎలా ఉండబోతుంది?**

రాక్షసుడిని చంపాలంటే బ్రహ్మారాక్షసుడు రావాలని అలా పెట్టారు. భీమా కమర్షియల్ ప్యాక్డ్ మూవీ.. పాత్రలో చాలా ఇంటెన్సిటీ ఉం టుంది.. ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి... సినిమా చూసి బయటికి వచ్చాక భీమా ప్రేక్షకుడి మనసులో నిలబడిపోతాడనే నమ్మకం ఉంది.. ఈ కథలోసెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ను దర్శకుడు చాలా అద్భుతంగా ట్రెండ్ చేశాడు... ప్రతియాక్షన్ సీక్వెన్స్‌లో అద్భుతమైన ఎమోషన్ ఉంటుంది..ఎమోషన్ ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**ఇప్పటికే మీరు పోలీసు పాత్రలు చేశారు కదా.. వాటికీ భీమాకి ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

గోలీమాంలో డిఫరెంట్ కాప్. ఆంధ్రుడు లవ్‌స్టోరీ మీద నడుస్తుంది.. కానీ దాని నేపథ్యం పోలీసు కథే.. శౌర్యం కూడ భిన్నమైన కథ. ఈ మూడు చిత్రాలకు పూర్తి వైవిధ్యమైన పాత్ర భీమా.. ఇలాంటి పోలీసు కథలోసెమీ ఫాంటసీ, ఎలిమెంట్ చాలా కొత్తగా ఉంటుంది.. అదే నాకు చాలా ఆసక్తిని కల్గించింది.. ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**చాలా మంది అఖండతో పోలుస్తున్నారు కదా.. కథ విన్నపుడు మీకు అలా అన్పించిందా?**

లేదు. అఘోరాలు, కలర్ పాలెట్, మ్యూజిక్ వలన అలా అన్పించవచ్చు... ఏమో కానీ భీమా పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయితే నిజంగా అఖండ పోలిస్తే మంచిదేగా (నవ్వుతూ), భీమా పరశు రామ క్షేత్రంలో జరిగే కథ.. అందుకే అలాంటి నేపథ్యం తీసుకున్నాం.

**ఈ కథ విన్నపుడు మీరు ఎలాంటి ఇన్‌పుట్స్‌ఇచ్చారు?**

కథ విన్న తర్వాత నాకు అన్పించింది చెప్పాను.. అయితే హర్ష చాలా అనుభవం ఉన్నదర్శకుడు. చాలా అద్భుతంగా తీశాడు.. చాలా ఆసక్తికరమైన్ స్క్రీన్‌ప్లే చేశాడు.. చాలా గ్రిప్పింగ్‌గా ఉంటుం ది.. మలుపులు, సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా ఉంటాయి..

**హీరోయిన్ల పాత్రలు ఎలా ఉంటాయి?**

ప్రియాభవానీ శంకర్, మాళివిక శర్మ ఈ రెండు పాత్రలు సినిమాలోచాలా కీలకంగా ఉంటాయి.. కథకు కావాల్ని పాత్రలు, పాత్రలకు ఒక పర్పస్ ఉంటుంది.

**మీరు ప్రభాస్‌కలసి సినిమా చేసే ప్లానింగ్ ఉందా?**

మేం కలిసి సినిమా చేయాలని అనుకుంటున్నాం. ఎపుడు టైం వస్తుందో తెలీదు. చేస్తాం

**కొత్త సినిమాల గురించి?**

శ్రీను వైట్ల గారితో చేస్తున్న సినిమా ముప్పైశాతం పూర్తయింది.. తర్వాత ప్రసాద్‌గారితో ఒక సినిమా ఉంటుంది. రాధతో ఒక కథ వర్క్ జరుగుతోంది.. అది యూవీ క్రియేషన్స్‌లో ఉంటుంది.

# ప్రేక్షకులకు కొత్త అనుభూతి...

వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచం చేస్తూ ముత్యాల రామదాసు , నున్నా కుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం రాజుగారి అమ్మాయి. నాయుడుగారి అబ్బాయి. నూతన తారలు రవితేజ నున్నా హీరోగా, నేహా జురెల్ హీరోయిన్‌గా నటించారు. రామిశెట్టి వెంకట సుబ్బారావు కలవకొలను సతీష్ సహనిరానమతలు. మార్చి 9న ఈచిత్రం విడుదలకానుంది. నేపథ్యంలో హీరో రవి తేజ, దర్శకుడు సత్యరాజ్ మీడియాతో మాట్లాడారు. ముందుగా దర్శకుడు మాట్లాడుతూ, సినిమాలపై ఆసక్తి ఎక్కువ అని, ఏడాది క్రితం ఈసినిమా కథను జబర్దస్త్ బాబీ మేమంతా కలిసినపుడు ఈ స్టోరీ లైన్ చెప్పానని , అందరూ బాగుందన్నారని అన్నారు. వారం రోజుల్లో డెవలప్ చేసి చెప్పిన తర్వాత వాళ్లకు ఇంకా నచ్చిందని ఇది సినిమాగా చేస్తే బాగుంటుందని అనుకుని ఆ తర్వాత హీరోని కలవటం జరిగిందని తెలిపారు. సినిమాలోని రెండు పాత్రలను ఆధారం చేసుకుని టైటిల్ పెట్టా మన్నారు.రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ అన్నారు. కులాల ప్రస్తావన ఉండదని, కథ ఎంత కొత్తగా ఉంటుందనేది స్క్రీన్‌పై చూస్తేనే అర్థమవుతుందన్నారు. హీరో తేజ నున్న మాట్లాడుతూ, రొమాం టిక్ సన్నివేశాల్లో కొంచెం భయపడ్డానని అన్నారు. మేకర్స్ ఈసినిమాకు రెండుకళ్లుగా నిలిచారని వారి వల్లే ఈచిత్రం ఇంతలా ముందుకు వెళ్లిందన్నారు. చిన్న సినిమా కాస్త పెద్ద సినిమాగా మారి పోయిందన్నారు. దర్శకుడు నా నుంచి ఆయనకు కావాల్సిన నటనను బాగా రాబట్టుకున్నారని అన్నారు. హీరోగా నూటికి నూరుశాతం సంతృప్తిచెందానని తెలిపారు.



# ఘనంగా 'మాయ' ప్రీరిలీజ్ ఈవెంట్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీలక్ష్మీ పిక్చర్స్ పతాకంపై జీరోప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తు న్న చిత్రం 'మాయ' .రాజేష్ గొరిజవోలు నిర్మాణ సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన మాయ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. మిస్టీరియస్ థ్రిల్లర్ ఎమోషనల్



డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందని తాజాగా విడు దలైన ట్రైలర్ తెలియజేసింది.. దర్శకుడు రమేష్ నాని మొదటిసారి ఇంటికొచ్చి, ఈస్టోరీ చెప్పి నపుడు , స్క్రీన్‌ప్లే విన్న వెంటనే సినిమా మంచి విజయం సాధిసనఉతందని నమ్మినట్టుహీరో కిరణ్ అవల తెలిపారు.. ప్రివ్యూ చూసినపుడు నా నమ్మకం నిజమైందని తెలిసిందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సత్యం రాజేష్, అనుదీప్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, నిర్మాత రాజేష్ గిరిజవోలు, దర్శకుడురమేష్ పాల్గొన్నారు.

# అబార్షన్ మహిళల రాజ్యాంగ హక్కు

## ఫ్రాన్స్ చరిత్రాత్మక నిర్ణయం



**పారిస్, మార్చి 5:** అబార్షన్‌ను మహిళల రాజ్యాంగ హక్కుగా నిర్ణయిస్తూ తీసుకొచ్చిన చరిత్రాత్మక బిల్లును ఫ్రాన్స్ పార్లమెంట్ ఆమోదించింది. ఉభయసభల సంయుక్త సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లుకు మద్దతుగా 780 ఓట్లు రాగా వ్యతిరేకంగా 72 ఓట్లు వచ్చాయి. ఆమోదం అనంతరం సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో సంఘీభావం తెలిపారు. దీంతో ప్రపంచంలో అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తించిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. పలు వర్గాల నుంచి వ్యతిరేకించినా ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వెనక్కి తగ్గలేదు. బిల్లు ఆమోదం పొందడంతో ఫ్రాన్స్ అంతటా సంబరాలు జరిగాయి. పారిస్ వీధుల్లో ఈఫిల్ టవర్ వద్ద సామాజిక కార్యకర్తలు 'మైబాడీ మైఛాయిస్' అనే నినాదాలు రాసి ఉంచిన ప్లకార్డులను ప్రదర్శించారు. అబార్షన్ హక్కులను ఫ్రాన్స్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్దతు లభించింది. చట్టబద్ధత కోసం నిర్వహించిన ఓటింగ్‌లో 80 శాతం మంది మద్దతు తెలిపారు. మేము మహిళలందరికీ సందేశం పంపాం.. మీ శరీరం మీదే.. ఎవరూ మిమ్మల్ని నిర్ణయించలేరు అని ఓటింగ్‌కు ముందు ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ అన్నారు. అబార్షన్ హక్కు కోసం 1974 నుంచి ఫ్రాన్స్‌లో మహిళలు పోరాడుతున్నారు. కానీ, దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ, 2022లో అమెరికా సుప్రీంకోర్టు అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు చట్టం చేయడంలో ఫ్రాన్స్‌కు మార్గదర్శకంగా నిలిచింది. ఈ హక్కు అమెరికాలో వెనక్కి తగ్గింది. కాబట్టి ఫ్రాన్స్ ఈ ప్రమాదం నుంచి మినహాయింపు ఇచ్చిందని ఆలోచించడానికి మాకు ఏమీ అధికారం ఇవ్వలేదు అని హక్కుల సంస్థ ఫాండేషన్ డెస్ ఫెమ్మెస్ చైర్మన్ వ్యాఖ్యానించారు. స్త్రీవాదిగా, మహిళగా కూడా చాలా ఉద్వేగంగా ఉందని స్లిమాని అన్నారు. ఫ్రాన్స్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 34లో అబార్షన్‌ను ఆశ్రయించడానికి మహిళకు హామీ ఇచ్చే స్వేచ్ఛ ఉన్న పరిస్థితులను చట్టం నిర్ణయిస్తుంది పార్లమెంట్ ఆమోదించిన బిల్లులో పొందుపరిచారు. ఫ్రాన్స్ ముందంజలో ఉంది అని మెక్రాన్ సెంట్రిస్ట్ పార్టీకి చెందిన పార్లమెంటు దిగువ సభ స్పీకర్ యేల్ బ్రాన్ పివెట్ అన్నారు. దేశంలో అబార్షన్ హక్కుకు పెద్ద ఎత్తున మద్దతు ఉన్నందున రాజకీయ లబ్ధి కోసం మెక్రాన్ దీనిని వాడుకుంటున్నారని అతివాద నేత మెరైన్ లే పెన్ అన్నారు. మేము రాజ్యాంగంలో చేర్చడానికి ఓటు వేస్తాం ఎందుకంటే దానితో మాకు ఎటువంటి సమస్య లేదు. అయితే దీనిని చారిత్రాత్మక చర్య అని పిలవడం అతిశయోక్తి. ఎందుకంటే ఫ్రాన్స్‌లో అబార్షన్ హక్కును ఎవరూ ప్రమాదంలో పడేయరు అని వ్యాఖ్యానించారు.



## పాక్, అఫ్గాన్‌లో హిమపాతం
# డజన్ల సంఖ్యలో మృతులు

**ఇస్లామాబాద్,మార్చి 5:** పాకిస్థాన్‌లో ఇటీవల కురిసిన మంచువాన డజన్ల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి. ఈఘటనలో మృతులు సంఖ్య 36కి చేరింది. మరో 43మంది గాయపడ్డారని డాన్ పత్రిక పేర్కొంది. మృతుల్లో 22 మంది వరకు చిన్నారులున్నారు. చాలా మంది మంచు పెళ్లల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా మార్చిలో పాక్ మార్చిలో పాక్ పశ్చిమ, ఉత్తర భాగాల్లో వేడి ఉక్కపోత అధికంగా ఉంటుంది. పర్యావరణ మార్పుల్లో భాగంగానే ఇలా జరిగినట్లు వాతావరణ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ ముస్తాక్ అలీషా వెల్లడించారు. కొన్ని క్షణాలపాటు వడగళ్ల వాన పడటం, సాధారణమే.కానీ, ఈసారి 30 నిమిషాల పాటు అది కొనసాగడం ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. బజార్, మలనకండ్, స్వాత్,ఖైబర్, పెషా వర్, లక్కీ మర్వాత్,చిత్రాల్,మర్దాన్ ప్రాంతాల్లో దీని తీవ్రత నమోదైంది. బజార్‌లో అధికారులు నష్టాన్ని అంచనా వేసే కార్యక్రమం మొదలు పెట్టారు. గత 25 ఏళ్లలో ఖైబర్ ప్రాంతంలో ఒక్కసారి మాత్రమే హిమపాతం చూశామని స్థానికులు చెబుతున్నారు. తాజాగా గడగళ్ల వానకారణంగా ఖైబర్, బోచిస్థాన్ ప్రావిన్సుల్లో 150ఇళ్లు ధ్వంసం కాగా.. దాదాపు 500 గృహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. ఇక్కడ కొన్ని జిల్లాకు విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇక అఫ్గానిస్థాన్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ 39మంది మరణించగా మరో 30 మంది గాయపడినట్లు సమాచారం. దీనిపై అక్కడి ప్రతిస్పందన నిర్వహణశాఖ ప్రతినిధి జనాన్ సయిక్ మాట్లాడుతూ 637 ఇళ్లు కూలిపోగా .. 14,000 పశువులు మరణించాయన్నారు. 2022లో పాకిస్థాన్‌లోని ప్రముఖ హిల్‌స్టేషన్ ముర్రేలో భారీగా మంచు కురిసిన 22మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతాన్ని ఒక్క రాత్రిలోనే నాలుగు అడుగుల మేర మంచు దుప్పటి కప్పేసింది.

# జ్ఞానవాపిలో శివలింగానికి పూజలపై 8 వారాల్లో తేల్చండి

## అలహాబాద్ హైకోర్టు



**లక్నో, మార్చి 5:** జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో మే 2022న గుర్తించిన శివలింగానికి పూజలు విషయంలో ఎనిమిది వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని వారణాసి జిల్లా కోర్టును అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. వారణాసిలోని కాశీ విశ్వనాథుడి ఆలయానికి సమీపంలోని జ్ఞానవాపి మసీదును హిందూ ఆలయంపై నిర్మించినట్లు ఇటీవల ఆర్కియాలాజికల్ సర్వే నివేదిక స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మసీదు వాజూఖానాలో శివలింగం ఆకారం బయటపడటంతో దానికి పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని హిందూ పక్షాలు కోర్టును ఆశ్రయించాయి. భోగం, ప్రసాదం, శయనహారతి, మంగళహారతి, దుగ్ధ అభిషేకం, దండలు వేయడం, కీర్తనలతో సహా శివలింగాన్ని ఆరాధించడంలో అంజుమన్ ఇంతేజామియా మసీదు జోక్యం చేసుకోకుండా నిరోధించడంపై శాశ్వత నిషేధం విధించాలని కోరుతూ వారణాసి సివిల్ జడ్జి ముందు వివేక్ సోని, మరో వ్యక్తి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, విచారణను త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఇరువురూ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మనీష్‌కుమార్ నిగమ్ ఉత్తర్వులు వెలువరించారు. ఇక జ్ఞానవాపి మసీదును నిర్మించడానికి ముందు అక్కడ ఒక హిందూ దేవాలయం ఉండేదని ఆ ప్రాంగణంలో సర్వే నిర్వహించాలని నిరుడు జులైలో వారణాసి జిల్లా కోర్టు ఎఎస్ఐను ఆదేశించింది. దీంతో నాలుగు నెలల పాటు శాస్త్రీయంగా అధ్యయనం చేసి పురాతన శిథిలాలు, శకలాలు, శాసనాలు, శిల్పాలు వంటి వాటిని పరిశీలించి ఎఎస్ఐ నివేదిక తయారు చేసింది. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత ప్రస్తుత ఉన్న నిర్మాణానికి ముందు హిందూ ఆలయం ఉండేదని తేల్చిచెప్పే నిర్ధారించవచ్చని నివేదికలో పేర్కొంది.



గాల్లో ఢీ కొన్న రెండు విమానాలు

## ఇద్దరు మృతి

**కెన్యా,మార్చి 5:** రెండు విమానాలు గాల్లో ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కెన్యాలోని నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సఫారిలింక్ ఏవియేషన్ చెందిన ఫ్లైట్‌లో ఐదుగురు సిబ్బంది సహా 44 మందితో మంగళవారం ఉదయం నైరోబీలోని విల్సన్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ తీసుకుంది. అప్పటికే అక్కడి నుంచి బయల్దేరిన ఓ చిన్నపాటి శిక్షణ విమానం గాల్లో వచ్చిన్న కొద్దిసేపటికే ఢీకొట్టింది. ఈ క్రమంలో నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఉన్నశిక్షణ విమానాన్ని మరొకటి వచ్చి ఢీ కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో చిన్న విమానం నేల కూలగా.. అందులోని ఇద్దరు పైలెట్లు మృతిచెందినట్లు చెప్పారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే భారీ శబ్దం వినిపించింది. దీంతో సిబ్బంది వెంటనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించింది. సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని సఫారిలింక్ తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించండి
### బెంగాల్ పోలీసులకు హైకోర్టు ఆదేశాలు!



**కలకత్తా, మార్చి 5:** సందేశ్‌ఖాలీ వివాదరంలో బెంగాల్ పోలీసులు అరెస్టు చేసిన టీఎంసీ నేత షాజహాన్‌షేక్‌ను సీబీఐ తన కస్టడీలోకి తీసుకోనుంది. సందేశ్‌ఖాలీలో ఇటీవల ఈడీ అధికారులపై జరిగిన దాడి కేసును కలకత్తా హైకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ బదిలీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ బలమైన నాయకుడు షాజహాన్ షేక్‌ను సీబీఐ కస్టడీకి అప్పగించాలని బెంగాల్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. 'రేషన్ బియ్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే ఈ ఘటన తర్వాత ఆయన పరారయ్యారు. ఈ క్రమంలో పాషా హన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ సందేశ్‌ఖాలీ మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంలో చివరకు ఫిబ్రవరి 29న ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.అయితే, ఈడీ అధికారులపై షాజహాన్ అనుచరులు జరిపిన దాడి కేసులో దర్యాప్తు నిమిత్తం సీబీఐ, రాష్ట్ర పోలీసుల సంయుక్త సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు జనవరి 17న తీర్పు నిచ్చింది.దీన్ని సవాలేచేస్తూ ఈ బెంగాల్ ప్రభుత్వం విడివిడిగా పిటిషన్లు ఇవ్వాలని టీఎంసీ సర్కారు అభ్యర్థించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఊరట

## అక్రమాస్తుల కేసు



**బెంగళూరు, మార్చి 5:**లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టి వేసింది.పన్ను ఎగవేత,హవాలా లావాదేవీల ఆరోపణల ఆరోపణలతో ఆయనపై మోపిన అభియోగాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు అనుగుణంగా లేవని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి సెప్టెంబర్ 2019లో డీకేను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.కాంగ్రెస్ సీనియర్ నేత డీకే.శివకుమార్‌తోపాటు ఆయన సన్నిహితుల నివాసాలపై 2017లో ఆదాయ పన్ను శాఖ దాడులు జరిపింది. దేశవ్యాప్తంగా చేసిన ఆ దాడుల్లో భారీ నగదు ఐటీ శాఖ గుర్తించింది. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో ఈడీ ఇచ్చిన సమన్లు కొట్టి వేయాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును డీకే ఆశ్రయించారు. అక్కడ ఆయనకు ఊరట లభించ పోవడంతో 2019లో సుప్రీం కోర్టు తలుపు తట్టారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. రికార్డ్ చేసిన నగదు మనీ లాండరింగ్‌కు సంబంధించిందని నిరూపించడంలో దర్యాప్తు సంస్థ విఫలమైందని పేర్కొంటూ ఈ కేసులను కొట్టివేసింది.ఈ కేసు ఈడీ విచారణ చేస్తోన్న సమయంలోనే డీకే ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీబీఐ గతంలో కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. అందుకు అప్పటి ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అయితే, ఇటీవల ఏర్పడిన కర్ణాటక ప్రభుత్వం ఈ కేసునుసీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.ఇలా తనపై నమోదైన కేసుపై గతంలో పలుమార్లు స్పందించిన శివకుమార్ తప్పుడు అభియోగాలు మోపారని, ఇది బీజేపీ ప్రతీకారరాజకీయాల్లో భాగమేనని ఆరోపించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీష్‌కుమార్



**పాట్నా,మార్చి 5:** ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించారు. ఈ ఏడాది మే తొలివారంలో నితీష్‌కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. ఎన్డీయేకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. వారిలో రబ్రీదేవి, సయ్యద్ షానవాజ్, జేడీయూకు చెందిన ఖలీద్, మంగళ్ పాండే, రామ్ చంద్ర పుర్వే,రామేశ్వర్ మహతో,సంజయ్ పాశ్వాన్ పేర్వే,అన్వర్,జితన్ రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ సైతం శాసన మండలికి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిపదవీకాలం మే నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14 మార్చి 21వ తేదీన ఉదయం నుంచి 9గంటల నుంచి సాయంత్రం 4గం.వకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.



## 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి 5:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో తమ పార్టీ ఆధిపత్యాన్ని గురించి వివరిస్తూ ఎన్నికలు రావచ్చు, పోవచ్చు కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని కొనసాగిస్తుందని ఉద్ఘాటించారు. తూర్పు మేదినీపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు నినాదాలు చేసే వారు కూడా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ తప్పకుండా అధికారంలో కొనసాగుతుందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి కొందరు వస్తుంటారు, ఎన్నికల తరువాత మళ్లీ కనిపించరని, ఎవరైనా చనిపోయినా రారు అని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ టార్గెట్ చేస్తూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. పార్టీలో తనకు గౌరవం లేదని భావించి రాజీనామా చేసినట్లు రాయ్ స్పష్టం చేశారు.

## భారత్ ఎప్పటికీ మిత్రదేశమే
## మరోసారి ప్రకటించిన రష్యా



**మాస్కో, మార్చి 5:** భారత్ ఎప్పటికీ తమ చిరకాల మిత్రదేశమేనని రష్యా మరోసారి ప్రకటించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలుఅంశంలో యూరోప్ నేతల నుంచి వచ్చిన విమర్శలను భారత్ తిప్పికొట్టిన తీరును గుర్తుచేసింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ భారత్ సమర్థతను ప్రశంసించారు. సోచిలో జరిగిన వరల్డ్ యూత్ ఫోరమ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నలకు లావ్‌రోవ్ బదులిచ్చారు. రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో నాడు యూరోప్ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. ఏ దేశం కూడా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదంటూ ప్రకటించాయి. అయినప్పటికీ రష్యాతో భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఈ అంశంపై తలెత్తిన ప్రశ్నకు లావ్‌రోవ్ స్పందించారు. 'యుద్ధసమయంలో ఐక్యరాజ్యసమితి లో జరిగిన సమావేశంలో నా స్నేహితుడు, భారత విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్ ప్రసంగించారు. రష్యా నుంచి చమురు కొను గోళ్లను ఎందుకు ప్రారంభించారని పశ్చిమ దేశ నేతలంతా ఆయన్ను ప్రశ్నించారు. 'మీ పని మీరు చూసుకోండి' అంటూ అక్కడున్న వారికి జైశంకర్ సూచించారు.ఇక అప్పటి నుంచి పాశ్చాత్య దేశాలు సైతం రష్యానుంచి చమురు కొనుగోలును ప్రారంభించాయి. ఇది భారత్‌ గౌరవం' అంటూ లావ్‌రోవ్ గుర్తుచేసుకున్నారు. మాస్కో దండయాత్ర కారణంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలవేళ భారత్ చమురు దిగుమతి చేసుకోవడం రష్యాకు అనుకూల అంశం. 2022-2023 మధ్య రోజుకు 1.27 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు జరిగాయి. భారత్‌కు అవ్వటివరకు గల్ఫ్‌దేశాల నుంచి చమురు దిగుమతులు ఉండగా వాటిని అధిగమించి రష్యా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భారత్ కీలక నిర్ణయం
## ఇరు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇస్తాం



**జెరూసలెం, మార్చి 5:** గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాడాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి తమ మద్దతు ఉంటుందని భారత్ వెల్లడించింది. ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు అనేక దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం కొత్త ప్రతిపాదనలు తీసుకొస్తున్నాయి. అయితే పరిస్థితి మాత్రం ఇంకా మెరుగుపడలేదు. ఈ క్రమంలోనే భారత్ తరఫున కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారత్ కట్టుబడి ఉందని ఐరాస (యుఎన్)లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు. టెట్ వినియోగంపై సోమవారం జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కాంబోజ్ ఈ మేరకు వెల్లడించారు. ఈ వివాదంపై భారతదేశం వైఖరి స్పష్టంగా ఉందని చెప్పారు. రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష, అర్థవంతమైన చర్చల ద్వారా మాత్రమే శాశ్వత శాంతి లభిస్తుందని ఆమె అన్నారు. ఇజ్రాయెల్ భద్రతా అవసరాలను గౌరవిస్తూ సురక్షితమైన సరిహద్దులలో స్వతంత్ర దేశంలో పాలస్తీనా ప్రజలు స్వేచ్ఛగా జీవించగలిగే రెండు రాష్ట్రాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలను తగ్గించాలని భారత్ శాశ్వత రాయబారి అభ్యర్థించారు. శాశ్వత పరిష్కారం కోసం చర్చలు, దౌత్యం అనుసరించాలని అన్నారు. మానవతా సాయం అందించాలని, బందీలందరినీ విడుదల చేయాలని కోరారు. రెచ్చగొట్టే చర్యలను నివారించాలని, ప్రత్యక్ష శాంతి చర్చలను త్వరగా పునఃప్రారంభించేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామని రుచిరా కాంబోజ్ అన్నారు. అంతేకాదు ఈ ఘర్షణలో పౌరుల మరణం దురదృష్టకరమని అన్నారు. హింస, శత్రుత్వం మరింత పెరగకుండా నిరోధించడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఎలాంటి ఘర్షణ జరిగినా సామాన్యుల ప్రాణాలను కాపాడటం ముఖ్యమని గుర్తు చేశారు. గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. గత అక్టోబరు 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత మొదలైన యుద్ధంలో 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు..

## ధీటుగా బదులిచ్చిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 5:** కొద్దివారాల్లో మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం అధిపతి చేసిన వ్యాఖ్యలపై భారత్ దీటుగా బదులిచ్చింది. అది అసంబద్ధ ఆందోళన అని వ్యాఖ్యానించింది.



జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 55వ సమావేశంలో మానవ హక్కుల విభాగం అధిపతి వోకర్ టర్క్ మాట్లాడుతూ, మైనార్టీలపై వివక్ష, మానవ హక్కుల పరిరక్షకులు, పాత్రికేయులపై పరిమితులు, విమర్శకుల లక్ష్యంగా దాడి ఘటనలు పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో శాశ్వత రాయబారి అరిందమ్ బాగ్చి స్పందించారు. 'ఈ ఆందోళనలు అసంబద్ధమైనవి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. ప్రజాస్వామ్యంలో వాదనలు సహజమే. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు మా అనుభవాల నుంచి నేర్చుకోవాలని, అనుకరించాలని కోరుకుంటున్నాయి. భారత ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు ను వినియోగించుకుంటారు. గతంలో మాదిరిగానే ఈ ప్రక్రియ జరుగుతుందనడంలో ఎలాంటి అనుమానాలుఅక్కర్లేదు'అని బాగ్చి వెల్లడించారు.

గగనతలంలో మహిళకు పురిటినొప్పులు..

# డెలివరీ చేసిన పైలెట్

**వాషింగ్టన్, మార్చి 5:** విమానంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు పైలెట్ విజయవంతంగా డెలివరీ చేశారు. ఈ అనూహ్య ఘటన వీట్‌జెట్‌కు చెందిన విమానంలో చోటు చేసుకొంది. తైవాన్ నుంచి బ్యాంకాక్‌కు బయలుదేరిన విమానంలో ఒక గర్భిణి కూడా ఉన్నారు. టేకాఫ్ అయిన కాసేపటికే ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. బాత్‌రూంలో ఆమెను గమనించిన సిబ్బంది విషయాన్ని పైలెట్ జాకరిన్‌కు తెలియజేశారు. ల్యాండింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో డెలివరీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సమయానికి విమానంలో వైద్యులు కూడా లేకపోవడంతో పైలెట్ తల్లి బిడ్డలను కాపాడే ప్రయత్నం చేశారు. ముందుగా తన బాధ్యతలను కో-పైలట్‌కు అప్పగించారు. సెల్‌ఫోన్‌ద్వారా వైద్యులను సంప్రదించిన పైలెట్ వారి సూచనలతో పురుడు పోశారు. పైలెట్ చర్యను తోటి ప్రయాణికులంతా ప్రశంసించారు. విమానంలో జన్మించిన ఆ చిన్నారికి సిబ్బంది ముద్దుగా 'స్కై' అని పేరు పెట్టారు. ల్యాండింగ్ అనంతరం తల్లిబిడ్డలను వైద్య సిబ్బంది పరీక్షించి ఆరోగ్యంగానేఉన్నట్లు తెలిపారు. 28 యేళ్ల గా పైలెట్‌గా వ్యవహరిస్తున్న జాకరిన్ గతంలో ఎప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేదని తెలిపారు.

## హైకోర్టు జడ్జి రాజీనామా..ఇక రాజకీయాల్లోకి!

**కోల్‌కత్తా, మార్చి 5:** కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి పోస్టుకు జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ రాజీనామా చేశారు. తన రాజీనామాను రాష్ట్రపతికి పంపించినట్లు వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని వ్యక్తిగతంగా కలిసినట్లు చెప్పారు. జస్టిస్ గంగోపాధ్యాయ్ చివరి పనిరోజు సోమవారంతో ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లో విద్యారంగానికి సంబంధించి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ ఇటీవల ఇచ్చిన పలు తీర్పులు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణ జరిపాలంటూ సీబీఐ, ఇడిలను ఆదేశించారు. ఆయన తీర్పులపై అధికార పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనట్లు వార్తలు వినిపించాయి. 2018 మే నెలలో కోల్‌కత్తా హైకోర్టు అదనపు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్, 2020 జులైలో శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ ఏడాది చివర్లో పదవీ విరమణ ఉన్నప్పటికీ ముందస్తుగానే రాజీనామా చేస్తున్నట్లు రెండు రోజుల క్రితమే ప్రకటించారు.

దీంతో ఆయన ప్రత్యక్ష రాజకీయా ల్లోకి రానున్నారనే కథనాలు వెలువడ్డాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

## కర్ణాటక సీఎం, డిప్యూటీలకు బాంబు బెదిరింపు మెయిల్!

**బెంగళూరు, మార్చి 5:**కర్ణాటక ప్రభుత్వానికి బాంబు బెదిరింపుమెయిల్ వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం షాహిద్‌ఖాన్ అనే వ్యక్తి పేరుతో మెయిల్ వచ్చినట్లు తెలిపారు. రామేశ్వరం కేఫ్ ఘటన మరువకముందే బాంబు బెదిరింపులు రావడంపై పోలీసుశాఖ అప్రమత్తమైంది. శనివారం మధ్యాహ్నం2.48గంటలకు బెంగళూరు లోని రద్దీప్రాంతాలు,రెస్టారెంట్లు,దేవాలయాలు, బస్సులు, రైళ్లలో పేలుళ్లు జరుగుతాయని హెచ్చరించినట్లు సమాచారం. సీఎం సిద్ద రామయ్య, డిప్యూటీసీఎం డికె శివకుమార్, హోంమంత్రి, నగరపోలీస్ కమిషనర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లుబెదిరింపులో పేర్కొన్నారు. బాంబుపేలుళ్లకు పాల్పడకుండా ఉండేందుకు 2.5మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.

# ఆలయాలకు నూతనశోభ ముఖ్యమంత్రి చలవే

**- రూ.650 కోట్లతో నూతన ఆలయాలు, పునర్నిర్మాణం**

**- డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ**

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో రాష్ట్రంలోనిఆలయాలన్నిటికి నూతన శోభ వచ్చిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి సుమారు రూ.59 కోట్లతోచేపట్టిన పలుఅభివృద్ధిపనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో పూర్తిస్థాయిలో ప్రసాదం తయారీకోసం, భవిష్యత్తులో భక్తుల రద్దీని బట్టికాంప్లెక్స్‌లు, స్టాల్స్ వాహనపార్కింగ్‌సౌకర్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఆయా ఆలయాల్లో మాస్టర్‌ప్లాన్‌లను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో 152కోట్లు రూపాయలతో పలుఅభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలి పారు. ఇందులో రూ.23 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికాగా 18 కోట్లు రూపాయల పనులు పురోగతిలో వున్నాయన్నారు. అలాగే 44 కోట్లు రూపాయల పనులు ప్రారంభించాల్సి వుందని మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రముఖఆలయాలైన శ్రీకాళహస్తి దేవస్థానంలో రూ.80 కోట్లతో, శ్రీశైలం దేవస్థానంలో రూ.215కోట్లు,విజయవాడకనకదుర్గమ్మ దేవస్థానంలో రూ.225 కోట్లతో, అన్నవరం దేవస్థానంలో రూ.70 కోట్లతో, సింహాచలం దేవస్థానంలో రూ.50 కోట్లతో, ద్వారకా తిరుమల దేవస్థానంలో రూ.70 కోట్లు రూపాయలతో భక్తులకు కావలసిన సౌకర్యాల కల్పనకు మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి అమలు చేశామన్నారు.



స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

అదేవిధంగా రూ.650 కోట్లుకామన్‌గుడ్ ఫండ్ నిధులను శాస్త్రోక్తంగా రాష్ట్రంలోని పురాతనఆలయాల పునర్నిర్మాణం,నూతన ఆలయాల నిర్మాణం కోసం ఖర్చుచేస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. ముఖ్య మంత్రి సంకల్పంతో ప్రతిగ్రామంలో దేవాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా టీటీడీ వారి సౌజన్యంతో శ్రీవాణి ట్రస్ట ద్వారా 370 కోట్లుతో 3,750 దేవాలయాలను గ్రామాల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# మీ బిడ్డనంటున్నాడు.. ప్రజలారా జాగ్రత్త..

- జగన్ కంపెనీలు కళకళ.. రాష్ట్ర ఖజానా దివాలా
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ఐదేళ్లుగా సీఎం జగన్‌రెడ్డి సొంత కంపెనీస్ వేల కోట్ల లాభాలతో కళకళలాడుతుంటే... అడ్డగోలు అప్పులతో రాష్ట్రఖజానా మాత్రం దివాలా తీయించారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ దుయ్యబట్టారు.. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీని తెచ్చియువతకు ఉద్యోగాలివ్వటం చేతగాని సిఎం.... అప్పులు చేయటం లో పిహెచ్‌డి చేశారన్నారు.. రాష్ట్ర పరిపాలనా కేంద్ర సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్.. తాజాగా రాష్ట్రంలో ఖనిజ సంపదను తాకట్టు పెట్టి రూ.7వేల కోట్లు అప్పుతెచ్చారని విమర్శించారు.. ఇప్పటికే మందుబాబులను తాకట్టుపెట్టి రూ.33వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ జమానాలో ఇక మిగిలింది 5 కోట్ల జనం మాత్రమే అని తెలిపారు.. ఇప్పటికే నేను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి మాటల వెనుక అంతర్యాన్ని గుర్తించి రాబోయే 2 నెలలపాటు ఆయనతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# ప్రజలఆర్థికస్థితులు పెంపొందించేలా సంక్షేమ పథకాలు : మంత్రి పెద్దిరెడ్డి

**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 5 ప్రభాతవార్త** పేదల ఆర్థిక స్థితి పెంపొందించే దిశగా వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ పాదాల చెంత రూ. 1.89కోట్లతో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన 300కెవి సోలార్‌రూఫ్‌పవర్ ప్లాంటు, చుడా ఆధ్వర్యంలో రూ. 25లక్షలతో నూతనంగానిర్మించిన ఉద్యానవనంను మంత్రిపెద్దిరెడి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలనే కాకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులనుపెంపొందించేఅనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా రన్నారు. దేశంగర్వించ తగ్గసచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఇళ్ళవద్దకే పాలన అందించామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే వైకాపా ప్రభుత్వంలో పేదరికమే కొలమానంగా పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండలో రాబోయే40ఏళ్ళఅభివృద్ధిని చేసిచూపించామన్నారు. యాత్రీకు లకువసతిసౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణంకోసం వనాలు వంటి వాటితో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇదే విధంగాకొనసాగాలంటేరాబోయేఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి మనువడురిషాంత్‌రెడ్డి,ఉడా,చుడాఛైర్మన్లు వెంకట్రెడ్డియాదవ్, పురుషోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎపిలో ఇక ప్రతి యేటా జూన్ 20న రెవెన్యూ డే

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇకపై ప్రతి ఏటా రెవెన్యూ డేను జూన్20న నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించింది.ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఆ రోజున మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని వెల్లడించింది.ఈ సందర్భంగా రెవెన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు,భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు,నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఆ రోజు సన్మానించుకోవాలని సన్మానించుకోవాలని సూచించింది.జీవో ఎంఎస్ నెం 81 కింద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఈ ఉత్తర్వులు జారీ చేసారు.దేశానికి స్వాతంత్రం రాక ముందు ఈస్టిండియా కంపెనీ పాలకులు 17886 జూన్20న రెవెన్యూబోర్డు ఏర్పాటు చేసారు.ఈ బోర్డు ఏర్పాటైంది జూన్ 20వ తేదిన. ఇప్పుడు 238 తరువాత ఏపీలో రెవెన్యూ డేని ప్రకటించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# లోకక్షేమం కోసం షణ్ముఖయాగం శుభపరిణామం

**- ధార్మిక శక్తిపుంజుకుని టిటిడి ఛైర్మన్ భూమన కరుణ, ఇఒ ధర్మారెడ్డి**

**- విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి**



**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** లోకకళ్యాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి షణ్ముఖయాగం నిర్వహించి, మహాపూర్ణాహతిలో పాల్గొనే అవకాశం కలగడం చాలా ఆనందంగా ఉందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి స్వామి తెలిపారు. ధార్మికమైన శక్తిని పుంజుకుని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎందరు పనికిమాలిన విమర్శలు చేసిన పట్టించుకోకుండా ఆధ్యాత్మిక జీవనం సాగిస్తున్నారన్నారు. తిరుపతిలోని పద్మావతిపురంలో జరిపించిన షణ్ముఖయాగం ముగింపు మహాపూర్ణాహుతి కార్యక్రమం మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి,ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామి విచ్చేశారు. ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ,హిందూ ధర్మాన్ని మరింత వ్యాప్తిచేసేలా టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమాన్నారు. పలు పత్రికలు, సోషల్‌మీడియాలలో పనికిరాని అవాకులు చవాకులు ప్రసారం చేస్తున్నా ఏమీ ఖాతరుచేయకుండా ధార్మికపథం వైపు నడుస్తుండటం అభినందనీయన్నారు.గతంలో తిరుమలలో వేయికాళ్లమండపం, అర్చకులు గురించి, క్రిందిస్థాయి దేవాలయాల కోసం విశాఖశారదపీఠం పోరాటం చేసిందన్నారు. టిటిడిలో ఎంతోమంది ఛైర్మన్లు వచ్చారుగానీ కరుణాకర్‌రెడ్డి తనదైన పాలనసాగిస్తూ ముద్ర వేసుకున్నారన్నారు. దళితవాడల్లో దళిత గోవిందం, భజనలు, స్వామివారి కల్యాణాలు నిర్వహించి మతమార్పిడులను అరికట్టగలిగారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వేదపాఠశాలను యూనివర్సిటీగా మార్చారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డిపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం మంచిదికాదన్నారు. మహాపూర్ణాహుతిలో పాల్గొనేందుకు విచ్చేసిన విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి,ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామిలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నగరపాలక ఉప మేయర్ భూమన అభినయ్‌రెడ్డి దంపతులు, శ్వేత సంచాలకులు భూమన్ దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరందరినీ స్వామివారు వేదాశీర్వదించారు.



# ఎండ వేడినుండి భక్తులకు ఉపశమనం

**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి మొదటివారంలోనే వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో సూర్యునివేడి ప్రబావం ఎక్కువైంది. ఉదయం 10గంటల సమయానికే భక్తులు ఆలయం ముందు ,పరిసరాల్లో నడవలేక పరుగులు తీస్తున్నారు. ఈ ఎండకు ఉపశమనం కల్పిస్తూ కూల్‌పెయింట్, ఎప్పటికప్పుడు పైపులద్వారా నీళ్ళు చల్లడం, కార్పెట్‌లు వేసి నీళ్ళు చలుతున్నారు. భక్తులకు ఎండ వేడినుండి రక్షణగా పలు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం ముందు ఆరోగ్యవిభాగం సిబ్బంది నీళ్ళుపట్టి చల్లదనం చేకూరుస్తున్నారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ ఇఒ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,పభాతవార్త** శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఐదవ రోజు మంగళవారంనాడు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి,కార్యనిర్వహణాదికారి ఎ.వెంకటేశు ఈ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది.కాగా ఈ సమర ్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్ర దాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండింతులు శ్రీవరసిద్ది వినాయకస్వామి దేవస్థానం అధికారులకు సంప్రదాయాన్ని అనుసరించి వారికి స్వాగతం పలికారు.తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది.ఆ తరువాత పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు,అర్చకస్వాములు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి సంప్రదాయబద్ధంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి మాట్లడుతూ మహా శివరాత్రి పర్వ దినాలలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈఓ వెంకటేశ్ మాట్లడుతూ ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కాణిపాకం దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పించడం జరుగుతోందన్నారు.

# సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరసాలు అవసరం

**సూళ్లూరుపేట మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహజాద్ ఆలం**

**శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త** సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరాసాలు ఎంతో అవసరం అని సంప్రదాయ విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని గుర్తింపు వస్తుందని నెల్లూరుజిల్లా సూళూరుపేటకు చెందిన మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహజాద్ ఆలం అన్నారు.శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో వెలసిన జామియత్ దారుల్ ఉలం మహమ్మదీయ అరబ్బి మదరసా 5వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ఇస్లాం మతానికి సంబందించి అరబ్బి విద్యకు సంబంధించి తల్లిదండ్రుల్లో ఓ రకమైన న్యూనతా భావం ఉందన్నారు. సంప్రదాయ విద్యను చదువుకొని జీవనం ఎలా గడపాలి? కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పుట్టించిన అల్లాహ్ మానవ జీవనాన్ని ఏ నాడో నిర్ధారించారన్నారు.

మత గురువులకు వచ్చే కొద్దిపాటి వేతనంతో ప్రశాంతంగా జీవనం గడుపుతున్నారని అయితే నేడు సమాజంలో లక్షలకు లక్షలు సాంపాదిస్తున్న సాఫ్ట్‌వేర్, ఇంజనీర్లు,డాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు. నేడు సంప్రదాయాలకు సంబందించి అవగాహన లేకపోవటంతో నిత్యం అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలతో తల్లిదండ్రులుస తమతమౌతున్నారన్నారు.

# తిరుపతి ఉప ఎన్నికల పరిణామాలు పునరావృతం కాకూడదు

**- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి లక్ష్మణరెడ్డి**

**తిరుపతి,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్‌కు గతంలో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి 35వేల నకిలీ ఓట్లు సృష్టించారని, ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో మళ్ళీ పునరావృతం కాకూండా చూసుకోవాలని అన్ని రాజకీయపార్టీలు, మేధావులు,పౌరసంస్థలకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ పిలుపునిచ్చింది. 'ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతంచేద్దాం" కార్యక్రమం మంగళవారం తిరుపతిలో జరిగింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జి.ఫల్గుణకుమార్, కోటాపురుషోత్తం, ఆచార్య కిరణ్‌క్రాంత్‌చౌదరి, రాజేష్ తదితరులతో కూడిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు పాల్గొని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల మధ్య ఉండాల్సిన సైద్ధాంతిక విభేధాలు కనుమరుగై ఆయారామ్ గయారామ్ సంస్కృతి కొనసాగుతుందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు, ఘర్షణలు, అధికార యంత్రాంగంతో ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు, అధికార పార్టీలు కొనసాగించడం ప్రజాస్వామ్యానికి అవరోధమాన్నరు. అభివృద్ధి ,సుపరిపాలన ఉపాధి కల్పనకు తోడ్పడే నిజాయితీపరులైన నేతలను ఎన్నుకుంటేనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.

# మార్చి 9న చలో నందిగామ రాష్ట్ర సదస్సు

**ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లామ్ జైబాబు**



మీడియాతో మాట్లాడుతున్న లామ్ జైబాబు

**విజయవాడ, మార్చి 5, ప్రభాత'వార్త' :** ఈనెల 9న నందిగామలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు లాం జై బాబు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌ల ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దుర్భర పరిస్థితిలోవుందని, దళిత గిరిజనులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరిగాయని, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, సమాజం విలువలు దిగజారి ప్రజాస్వామ్యవిలువలు తగ్గిపోయాయని మన రామరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంకెఎన్ ధనుష్ ప్రజలకోసం ప్రజా పక్షాన ప్రజా సోషలిస్టు కూటమితో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను జరగబోయే ఏపి ఎన్నికల్లో నిలబెడుతున్నామన్నారు. ఓబిసిలపైకి ఓబిసిలను ఉసికొల్పి అన్ని రంగాల్లో అవకాశాలన్నీ ఈ వర్గాలకు దూరం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా, విభజనచట్టం హామీలు సాధనకోసం అని ్న పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి కూటమిగా ఏర్పాటైన ఈ ప్రజాసోషలిస్టు కూటమినుండి పోటీచేస్తున్న 175 మంది శాసనసభ, 25 పార్లమెంట్ సభ్యులను గెలిపించాలని కోరారు. అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు. కూటమి నిర్వహించే ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు.

# కోర్టు ఆవరణలో టిడిపి నాయకులపై మాజీ ఎమ్మెల్యే వంశీ దాడి

## నెలరోజుల్లో లేపేస్తానంటూ హెచ్చరికలు

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఇన్నాళ్ళు టిడిపి శ్రేణులపై తన అనుచరులు, కిరాయి గూండాలతో దాడులు చేయించిన గన్నవరం తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ నేరుగా తానే రంగంలోకి దిగి టిడిపి నాయకులపై కోర్టు ప్రాంగణంలో దాడులు చేసారు. బాధితుల కథనం ప్రకారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ ఉపసర్పంచ్ టిడిపి నాయకులు గూఢవల్లి నరసయ్య కోర్టు వాయిదా ఉండటంతో కుమారుడు, కారుడ్రైవర్‌లతో కలిసి మంగళవారం విజయవాడలోని కోర్టుకు వచ్చారు. ఇదే సమయంలో కోర్టు వాయిదాకు హాజరయ్యేందుకు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అతని అనుచరులు కోర్టువచ్చారు. కోర్టు ఆవరణలో నరసయ్య, అతని కుమారుని, డ్రైవర్‌ను చూసిన వంశీ ఆగ్రహంతో వారిపైకి దూసుకుపోయి వారి ఫోన్‌లు లాక్కుని వారిపై దాడి చేసారు. వంశీతోపాటు అతని అనుచరులు దాడిచేసి కొట్టారని బాధితులు తెలిపారు. రాజకీయంగా తనకే ఎదురు నిలుస్తారా నెలరోజులు తిరిగే లోపు మీఅందర్ని చంపుతానంటూ తీవ్రంగా బెదిరించినట్లు బాధితులు చెప్పారు. సమీపంలో ఉన్న పోలీ సులను పిలిచి వీరిని లోపల వేయండి అని వంశీ పోలీసులను ఆదేశించారు. వెంటనే పోలీసులు త్యుత్సాహం, స్వామిభక్తితో దాడిచేసిన వారిని వదలిపెట్టి బాధితుల్ని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బందించారు. బాపులపాడు మండలం కానుమోలులో ఉన్న గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్‌కు బాధితులు సమాచారం ఇచ్చారు. వెంటనే సూర్యాపేట స్టేషన్‌కు వచ్చిన వెంకట్రావ్ దాడిచేసిన వారిని వదలివేసి బాధితుల్ని స్టేషన్‌లో నిర్బందించటమేంటని పోలీసులను ప్రశ్నించారు. ఇప్పుడే వదలివేస్తున్నామంటూ తాత్సారం



పోలీసులతో చర్చిస్తున్న గన్నవరం టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్

చేస్తుండటంతో యార్లగడ్డ పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ స్టేషన్ ఎదుట ధర్నాకు ఉపక్రమించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పెద్దసంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవటంతోపాటు యార్లగడ్డ ఆందోళనకు సిద్దం కావటంతో బాధితుల్ని పోలీసులు విడిచి పెట్టారు. అనంతరం కోర్టువాయిదాకు హాజరైన నరసయ్య ఘటనను న్యాయమూర్తికి వివరించి బాధి తులమైన తమనే పోలీసులు నిర్బందించారన్నారు.

# కాణిపాకంలోరూ.59 కోట్లతో ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం 59.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర,సాంకేతికశాఖమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేశారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల వసతి కల్పనలో భాగంగా మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఈమేరకు రూ.59.10 కోట్లు అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం ప్రారంభోత్స వాలు,శంకుస్థాపనలు నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం వద్ద రూ.4.86 కోట్లుతో నూతనంగా నిర్మించిన లడ్డూపోటు భవనం, రూ.12.12 కోట్లుతో



అభివృద్ధి పనులకు సంభందించి శిలాఫలకాలను ప్రారంభిస్తున్న మంత్రులు

నిర్మించిన వినాయకసదన్ అతిథిగృహం రెండు, మూడు అంతస్థుల భవనం ఐదు కోట్లుతో నిర్మించిన 750 మీటర్లు పొడవైన 100 అడుగుల వెడల్పు రోడ్డు, 30 లక్షలతో నిర్మించిన గోశాల ప్రహరీగోడ, 32 లక్షలతో నిర్మించిన చెత్తనుండిసంపదతయారీకేం ద్రాన్నిమంత్రులు ప్రారంభించారు. అలాగే రూ.1.10 కోట్లుతో ప్రధానఆలయంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణంకు, రూ.24 కోట్లతోశ్రీగణేష్ క్యూకాంప్లెక్స్ నిర్మాణానికి, 3.50 కోట్లుతో నిర్మించనున్న నిత్యాన్నదాన ప్రసాదభవనానికి, రూ.1.10కోట్లుతో బహుదానదిలో నదీ స్నానపు ఘట్టాలకు, రూ.3.30 కోట్లు రూపాయలతో దాతల సహకారంతో నిరి ్మంచనున్న విఐపీ అతిథి గృహానికి, 25 లక్షల రూపాయల వ్యయంతో స్వామి వారి ఆలయ సమీపంలో నిర్మించనున్న 100అడుగులరోడ్డుకు, రూ.3.25 కోట్లుతో నిర్మించ నున్న ఎన్‌మెచ్-140 వద్ద ప్రహరీగోడ నిర్మాణ పనులకు మంత్రులు కొట్టు సత్య నారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు.

# సూర్యప్రభవాహనంపై స్వామి చప్పరంలో అమ్మవారి దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వారిని సూర్యప్రభవాహనంపై దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడి పెరిగింది. అధికారులు సిబ్బంది వచ్చిన భక్తులకు సుదర్శనం భాగ్యం కల్గిస్తూ శివరాత్రి ఏర్పాట్లను నిర్వహించారు.ఉదయం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో రాజేష్,సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు.ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఆలయ ఇఓ వి.యస్ నాగేశ్వరరావు పూజలు జరపగా సంప్రదాయబద్దంగా అర్చకులు హారతులిచ్చి స్వామి అమ్మవార్లను గ్రామోత్సవాలకు తరలించారు. పంచమూర్తులను శివయ్య గోపురం, రాజగోపురం గుండా అలంకార మండపం వద్దకు చేర్చారు.అక్కడ సోమస్కందమూర్తి శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంలో ప్రతిష్టించారు. స్వామి అమ్మవార్లకు దిష్టి తీసి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. కోలాటాల కళాకారులు సంప్రదాయబద్దంగా కోలాటాల నృత్యాలు చేస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉభయదారులు వెంటరాగా ఉత్సవం నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం కోనేరు చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంతో ఆలయ ఇన్సె పెక్టర్, ఉత్సవాల ఇన్‌చార్జిలు హరియాదవ్, లోకేష్‌రెడ్డిలు వెంటరాగా అంగరంగ వైభవంగా ఉత్సవం సాగింది. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఎఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు వెంకటేశ్వరరావు వారి సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు.

# సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్




సఫాయిమిత్ర యాప్‌ను ప్రారంభిస్తున్న గంధం చంద్రుడు

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ యండి గంధం చంద్రుడు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ కార్యాలయంలో మంగళవారం సఫాయిమిత్ర యాప్‌ను చంద్రుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పురపాలకసంఘాలు, గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సఫాయికార్మికుల సేవలను కొనియాడారు. సఫాయి కార్మికుల జీవనోపాధిని పెంపొందించే దిశగా రాష్ట్రప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి గ్రామం పట్టణంలో పనిచేసే సఫాయి కార్మికుల గుర్తింపు ప్రక్రియలో భాగంగానే సఫాయిమిత్ర సర్వేయాప్‌ను ప్రారంభించామన్నారు. గ్రామాల్లోని సఫాయి కార్మికుల వివరాలను సచివాలయ కార్యదర్శులు, పట్టణాల్లో పారిశుధ్య విభాగం వార్డు కార్యదర్శులు ఈయాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈసర్వేకు ప్రతి కార్మికులు సహకరించి తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని గంధం చంద్రుడు కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే సక్రమంగా కొనసాగించి సఫాయి కార్మికుల సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. సఫాయి కార్మికులకు అత్యవసరసేవలు అందించేందుకు కనీసవేతనాలు నిర్ధారించటంలోనూ ఈసర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.

# ఇవిఎంల వినియోగంపై రెండవ రౌండ్ శిక్షణ

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈవియంల వినియోగంపై నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులకు రెండో రౌండ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వారి కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రసచివాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో హైదరాబాద్ నుండి ఆన్‌లైన్ ద్వారా ఇసిఐఎల్ అధికారుల బృందం సభ్యులు సీనియర్ డిజియం ఎ.పి.రాజు, ఇంజనీర్ ఆదిత్యలు నోడల్ అధికారుల సందేహాలను నివృత్తి చేసారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి యం.ఎస్.హరేంధిర ప్రసాద్ కార్యక్రమంలో చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

6-3pg7exHMNWJQE.qxd:6-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:56 AM Page 1



# పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిది

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



ప్రజాపోరు బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త :** బిజేపి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జీ ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ "మకుటం శివ" అధ్యక్షతన "ప్రజాపోరు"బహిరంగ సభ మంగళవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని బళ్ళారి రాఘవ ఓపెన్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిధులుగా బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ విచే ్చశారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ ్వరీ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదన్నారు. కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బిజేపి ప్రస్ా ్థనం ప్రస్తుతం 303కుచేరిందని, రానున్న ఎన్నికల్లో 350కి చేరటం ఖాయమన్నారు. ధృఢమైన నాయకత్వ ంలేని సమయంలో 2014లో ప్రజలు మార్పును కోరుకొని 282మంది ఎంపీలతో బిజేపి కి అధికారం అందించారని అప్పటినుండి కూడా సబ్‌కేసాథ్ సబ్‌కా వికాస్ నినాధంతో బిజేపి ముందుకు వెళు ్తందని వెల్లడించారు. ఐదేళ్ళ అవినీతి రహిత పాలననుచూసి 2019లో 303 పార్లమెంట్ స్థానాల్లో ప్రజలు బిజేపిని గెలిపించారని, ఈ పదేళ్ళలో బిజేపి తన మూల సిద్ధాంతం అంత్యోదయను పాటిస్తూ ముందుకు వెళ్తోందని తెలిపారు. ఉగ్రవాదులు మనదేశం వైపు చూడటానికి కూడా భయపడటానికి సర్జికల్ స్ట్రైక్ కారణం, ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు జాతీయ చిహ్నాలు, రెండు రాజ్యాంగాలు ఉండడానికి వీల్లేదని 370 అధికరణను బిజేపి ధైర్యంగా తొలగించిందని, త్రిపుల్ తలాక్ కేవలం మహిళల జీవితాలకు ముడిపడిన అంశం కాదని, తల్లిదండ్రుల కడుపు కోతకు, కుటుంబాల సంక్షేమాలకు సంబంధించిన విషయమనే ఆలోచనతో మోదీ దాన్ని ధైర ్యంగా రూపుమాపారని పేర్కొన్నారు. జగన్మోహనరెడ్డి భస్మాసురుడి లాగా రూ.12లక్షల కోట్ల అప్పుతో ప్రజలను భస్మం చేశాడని ఆరోపించారు. సేవకి బిజేపి సిద్ధం...అభివృద్ధికే బిజేపి అంకిత...ఇదే మా నినాదం అని పురంధేశ్వరీ పేర్కొన్నారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 175అసెంబ్లీ, 25పార్లమెంట్ సీట్లు గెలుస్తామని జగన్ చెబుతున్నారని అవి అన్నీ ఒట్టి మాటలని కొట్టిపారేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ మరలా ప్రమాణస్వీకారం చేస్తారని స్పష్టంచేశారు. ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ మకుటం శివ మాట్లాడుతూ ప్రజల్లోకి కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజాపోరు... తీసుకెళ్ళింది అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కారి ్మకుల పొట్ట కొట్టి ఇసుక మాఫియాతో కోట్లు దోచుకున్నారని గోరు ముద్దలో గోరా మాత్రమే జగన్ ది, ముద్ద కేంద్రానిదని వెల్లడించారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్, బిజేపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జీ మకుటం శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర, రామకృష్ణారెడ్డి, చందు సాంబ శివరావు, జూపూడి రంగరాజు, యడ్లపాటి రఘు నాథ బాబు, వల్లూరు జయప్రకాష్ నారాయణ, శనక్కాయల ఉమాశంకర్, పాతూరి నాగభూషణం, తులసీ రామచంద్రప్రభు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో 'సిద్ధం' సభ విజయవంతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో నిర్వహించిన సిద్ధం సభకు విశేషమైన జన స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న వైకాపా అభిమానులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. చలమలశెట్టి సునీల్, అనంతబాబు, వరుపుల సుబ్బారావు ప్రసంగిస్తూ ఐదేళ్ల జగనన్న పరిపాలనలో సంక్షేమాన్ని చూసి మీరు ఓటు వేయండి అని అభ్యర్థించారు. మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి చేస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ, ప్రతీ ఇంటికి అందుతాయన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పొరుగు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు.



భవిష్యత్తులో అధికారంలోకి వస్తే వారి నెరవేర్చుబోయే హామీలను, విధి విధానాలను గూరి ్చ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్త ంగా నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 20 వేలమందితో సభ ఏర్పాటు చేసి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా చంద్రబాబూ!

## - సీట్లు కేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన టిడిపి అధినేత - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో** పెనుకొండలో రా కదలిరా పేరుతో 20వేల మందితో సభను నిర్వహించి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా అవుతుంది. ఎన్నికల్లో టిడిపి టికెట్లను ఇవ్వడంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఓపెన్ యాక్షన్ పెట్టాడని వైసీపీ నేత, రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేలపై అవాస్తవాలతో పదేపదే ఆరోపణలు చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను ఏ మేరకు అమలు చేశారో ప్రజలకు వివరించి ఓ ట్లు అడగాలని ఆయన టిడిపి అధినేతను డిమాండ్ చేశారు. స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాఆరు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల నుంచి బుధవారం తాను ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎనిమిదవ తేదిన రాష్ట్ర మ ంత్రులు రోజా, ఉషాశ్రీ చరణ్‌లు హాజరవుతారన్నారు. తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ఫెడరేషన్‌కు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన డెయిరికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లను మహిళా పాడి రైతులకు అందజేస్తామని, డెయిరీ నిర్వహణ బాధ్యతలుకూడా పాడి రైతులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తెలుగుదేశం ప్రకటించిన అభ్యర్థులకు పార్టీ శ్రేణులు సహకరించడం లేదు. పెనుకొండలో నిర్వహించిన రా కదలిరా సభకు వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలను చూసి అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేలను తిట్టేందుకే చంద్రబాబు వచ్చినట్లు అర్థమైంది. చంద్రబాబుకు వయసు పెరిగింది కానీ బుద్ది పెరగలేదనేది ఆయన మాటలను చూస్తే అర్థమవుతోందన్నారు. పార్టీ అధినేత వస్తుంటే కార్యకర్తలను తీసుకొద్దామనే ఆలోచనలు కూడా వారి అభ్యర్థులు చేయలేని గందరగోళంలో ఉన్నారని వెల్లడించారు. రాప్తాడులో సిద్ధం సభకు ధీటుగా సభ పెడతామని చెప్పి సాధ్యం కాదని భావించి పెనుకొండకు మార్చుకున్నారన్నారు. 20వేల మందితో సభ ఏర్పాటుచేసి సిద్ధం సభకు పోటీ అనుకుంటే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంటుందన్నారు. సభలకు మీకు జనం లేరు. పార్టీ బలమూ లేదు. మరి ఏ మొహం పెట్టుకని మాట్లాడుతున్నావు చంద్రబాబు సీట్లుకేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన చంద్రబాబు, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సర్చ్ కమిటీని పెట్టుకున్నారన్నారు. జాకీ సంస్థ



పారిపోయిందంటూ 2018లోనే ఒక దినపత్రికలో కథనం రాసింది. అప్పుడు మీరెందుకు ఖండించలేదు అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అధికారంలోకి రాగానే అమలు చేయకుండా తుంగలో తొక్కినందుకు ముందుగా నువ్వు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆ తర్వాతే ఓట్లు అడగాలి.

అపద్దాలన్నీ నువ్వు మరిచిపోయినట్లే ప్రజలు కడా మరిచిపోయి ఉంటారని అనుకుంటున్నావు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీరేంచేశారో. మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పి ఓట్లు అడగండన్నారు.

# టిడిపి కార్యాలయంముందు తెలుగు తమ్ముళ్ల నిరసన



**గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త** పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు తెలుగుతమ్ముళ్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. వైసిపి కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో అధినాయకత్వం గుంతకల్లు టికెట్‌ను ఆయనకు కేటాయిస్తు ్నారన్న ప్రచారం ఊపందుకోవడంతో టిడిపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు మారి డబ్బు బలంతో గెలుస్తాననుకోవడం మూర్ఖత్వమన్నారు. పార్టీ కార్యక్రమాలను ఇక్కడ ఇన్‌చార్జ్‌గా వున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ విజయవంతం చేస్తూ రాష్ట్రంలోనే గుంతకల్లును 20వ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. అయితే ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించాలని కోరారు. గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తే బిసి వాల్మీకులు సహకరించబోమన్నారు. పక్క జిల్లా పేకాట మంత్రిగా పేరొందిన గుమ్మనూరు జయరాం తమకు ఏమాత్రం వద్దని అధిష్టానం జితేంద్రగౌడ్‌కే టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమ్లేట్ మస్తాన్, న్యాయవాది హేమాద్రి, కేశప్ప, హనుమంతు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత కట్టడం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని రెండు కాళ్లమండపం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం కోశోపనిషత్తు మూలాధారంగా నిర్మించిందని పురాణాలు చెబుతున్నాయి. మానవుడు ఆచరించాల్సి న నాలుగుధర్మాలకు అనుగుణంగా నిర్మించిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపిన మోక్షం, ముక్తి వస్తుందని గ్రంధాలు చాటిచెబుతున్నాయి. నేడు మానవుడు బాధపడుతున్న సమస్యల్లో రాహుకేతు దోషం ఒకటి. దీని నివారణకు దక్షిణ కైలాసం దర్శనం ఒక్కటే మార్గమనేది ఎన్నో సందర్భాల్లో నిరూపితమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ఎవరి కాలంలో నిర్మితమైనదో స్పష్టంగా తెలియదు కాని ఈ ఆలయంలో ఒక్కొక్క విగ్రహం, ఆలయం ఒక్కొక్క విశేషాన్ని భావి తరాలకు సూచిస్తూ నిర్మించారు. చోళ, పల్లవ రాజుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడుతున్న ఈ ఆలయంలో ఎప్పటికి చెరగని జ్ఞాపకం రెండు కాళ్ళమండపం. నేడు దక్షిణ మార్గం ప్రశస్తి పొందింది. కానీ సుమారు పదేళ్ళ క్రితం వరకు కూడా బిక్షాల గాలి గోపురం నుంచి భక్తులు ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి ప్రవేశిస్తారు. ఇక్కడ మొదట పాతాళ వినాయకుని ఆలయం ఉంటుంది. అక్కడ నుంచి కొద్దిగా ముందుకు వెళితే దక్షిణాన మలుపు తిరుగునపుడు ఎదురుగా రెండు కాళ్ళ మండపం కనబడుతుంది. ఈ ఆలయ నిర్మాణాన్ని నిశితంగా పరిశీలిస్తే సంఖ్యాశాస్త్రంలో ఉన్న ధార్మిక తత్వాన్ని కనబరుస్తున్నట్లు గోచరిస్తుంది. అందుకునిదర ్శనమే రెండు సంఖ్యకు ఉన్న ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజెప్పేదే 'రెండు కాళ్ళమండపం'అని చెప్పవచ్చు.

**మరెక్కడా ఉండదీలాంటి రెండుకాళ్ళ మండపం:** దక్షిణ భారత దేశంలో మరెక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక్కొక్క కట్టడాన్ని చేపట్టారు. భారతదేశంలోనే ఓ ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన విదేశీయుల్ని కూడా ఇక్కడి పూజలకు ఆకర్షిస్తున్న తరుణంలో మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాలకు ఎంతో ప్రాశస్త్యం చోటు చేసుకుంది. ఎక్కడైనా నాలుగుకాళ్ళ మండపాలుంటాయి కాని శ్రీకాళహస్తీశ్వరాలయంలోని రెండు కాళ్ళమండపం ఆంతర్యం ఏమిటనే చర్చ వచ్చినపుడు ఒకటి జీవాత్మ రెండవది పరమాత్మకు ప్రతిరూపాలుగా చెబుతున్నారు. ఇదే విషయాన్ని పురాణాల్లో కూడా పేర్కొన్నట్లు చెబుతున్నారు. అత్యుత్తమమైన మానవజన్మ ప్రధాన్యతను గుర్తిస్తే జీవుడు తన ఆత్మను సనాతన ధర్మం వైపు నడిపించటం ద్వారా పరమాత్మను చేరుకోవచ్చుననేది ఈ రెండుకాళ్ళమండపంలోని అంతరార్థం అని చెబుతారు. తూర్పు అభిముఖంగా ఉన్న రెండు కాళ్ళమండపంలో వెలసిన వినాయకుడుఎంతో మహిమాన్వితుడని చెబుతారు. ఈ ఆలయాన్ని చెన్నై, కర్నాటకల నుంచి బస్సుల్లో వచ్చే భక్తులు దర్శించుకుంటారు కానీ వాహనాల్లో వచ్చే భక్తులకు ఈ అరుదైన ఆలయం దర్శన భాగ్యం కల్గటం లేదు. ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి నిత్యం శివయ్యను నమ్ముకున్నామని ప్రకటించుకునే గైడ్లు ప్రచారం చేయాల్సి ఉంది. దీని గురించి గైడ్లకు తెలుసా లేదా? అన్నది మరో ప్రశ్న. ఇప్పటికైనా ఆలయ అధికారులు ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి భక్తులకు తెలియజేయాల్సి న అవసరాన్ని గుర్తించాలి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పెరుగుతున్న భక్తుల దృష్ట్యా ఎన్నో చారిత్రాత్మక, పురాణ ప్రసిద్ధి చెందిన అంశాల్ని భక్తులు తిలకించలేకపోతున్నారు. కనీసం ఆ కళాఖండాల ఎదురుగా ప్రాశస్త్యాన్ని పొందుపరిస్తే బాగుంటుంది. నేడు క్యూలైన్ల ఏర్పాటుతో పాతాళవినాయకుడు, రెండు కాళ్ళమండపాలు, నందులు మూసుకుపోయాయి.

# జగన్ ప్రభుత్వంలో బిసిలకు సింహభాగం

## - రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేబినేట్ నుంచి స్థానిక సంస్థల వరకు బీసీలకే సింహభాగం పదవులు ఇచ్చారని, అలాగే బీసీ డిక్లరేషన్ కంటే మిన్నగా బీసీలకు మేలు చేస్తున్నట్టు రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో ఆయన పలు విషయాలను ప్రస్తావించారు.. వివిధ సంక్షేమ పథకాల కింద డిబిటి నాన్ డిబిటి ద్వారా రూ.1.73 లక్షల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించారని తెలిపారు.. సామాజిక న్యాయంతో పాటు చదువుల్లోనూ బీసీలకు విశేష ప్రోత్సాహం అందించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి..

## ముంబాయి హైకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మావోయిస్టులతో సంబంధాలున్నాయని జైలు శిక్ష పడ్డ ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభిం చింది. ఈ మేరకు సాయిబాబాతో పాటు మరో ఐదుగురిపై పోలీసులు మోపిన అభియోగాలను కొట్టి వేయడంతో పాటు వారిని నిర్దోషులుగా పేర్కొంటూ బాం బే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. తమకు ఈ కేసులో జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలి సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సాయిబాబాతో పాటు మిగతా వాళ్లు హైకోర్టులో సవాల్ చేయగా ఈ కేసును వి చారించిన నాగ్‌పూర్ బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై మహారాష్ట్ర పోలీసులు 2014లో సాయిబాబా ను అరెస్టు చేయడం తెలిసిందే. ఐపిసితో పాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన గడ్చిరోలి సెషన్స్ కోర్టు సాయిబాబా సహా ఇతరులకు జీవిత ఖైదు శిక్ష విధిం చింది. దీనిపై 2022లో బాంబే హైకోర్టు సాయిబాబాపై నమోదైన కేసును కొట్టివేయగా దీనిపై పోలీసులు అప్పీల్‌కు వెళ్లి స్టే తెచ్చారు. దీనిపై తిరిగి విచారించిన బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాతో పాటు మరో ఐదు గురిని నిర్దోషులుగా తీర్పునిచ్చింది.

# ఓడిన మంగళగిరిలోనే 53వేల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తా : నారా లోకేష్

**మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో 5వేల 3వందల తేడాతో ఓటమిపాలయ్యానని, ఓటిమ చెందిన మంగళగిరి నుండే 2024ఎన్నికల్లో 53వేల మెజార్టీతో గెలుపొంది అధినేత చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇస్తానని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన జయహో బిసి సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వం బహుశా బీసీలను బలహీనులుగా అనుకుంటుందేమో కానీ తెలుగుదేశం పార్టీ బీసీలను బలమైన వర్గంగా అభివృద్ధి చేసి మీ మెడలు వంచుతామన్నారు. రాబోయే రోజుల్లో యువనాయకత్వాన్ని ముందుకు తెస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజ్యాధికారం, అలాగే బీసీలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత తెలుగుదేశ ంపార్టీ కి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వైసీపీ ప్రభుత్వం కనీసం ఆ చైర్మన్లు ఆఫీసులో కూర్చునేందుకు కర్చీలను కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆపో ్కను నిర్వీర్యం చేసిందని



రాష్ట్రంలో సుమారు 300మందికి పైగా బీసీలను హత్యలు చేయడం కేసులు మోపడం వంటి చర్యలతో దారుణంగా హింసించిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. పదవ తరగతి చదువుతున ్న అమర్‌నాథ్ పై వైసీపీ గుండాలు అత్యంత దారుణంగా గాయపరిచి కాల్చి చంపిన ఘటనపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అమర్‌నాథ్ సోదరి సంర క్షణ భాధ్యతలను తన తల్లి భువనేశ్వరీ స్వీకరించిందని చెప్పారు. టిడిపి బీసీలను ప్రోత్సహించిందనటంలో సందేహం లేదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు కేంద్రమంత్రిగా ఎర్రంనాయుడు, అయ్యన ్నపాత్రుడు వంటి వారి తేదేపా రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించిన సంగతి గుర్తించాలన్నారు. మంగళగిరిలో కొండ పోరంబోకు దేవాదాయ భూములు ఇరిగేషన్ భూముల్లో చాలామంది నిరుపేదలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని వారిని రెగ్యులరైజ్ చేసే బాధ్యత తాను తీసుకున్నానని ఇందుకు సహకరించాలని నారా చంద్రబాబును,

పవన్ కళ్యాణ్ లను కోరారు. మంగళగిరి 20వేలకు పైగా ఇల్లు నిర్మించాలని, చేనేతలకు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే మంగళగిరిలో టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకొని మగ్గం వర్కర్ల ఆదాయం పెంచుకునే దిశగా చర్యలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయడం జరుగుతుందని స్పష్టంచేశారు. మంగళగిరి ప్రజలను అణగదొక్కారని మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే ఆళ్ళరామకృష్ణారెడ్డి అమలు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బిసిల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు : సజ్జల




వడ్డెర ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,ప్రభుత్వ సలహదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటూ చంద్రబాబు మాట్లాడం చోద్యంగా ఉందన్నారు. తాడేపల్లిలోని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు చేయని వాడికి ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు. గుమ్మనూరి జయరాం అవినీతి పరుడని, అక్రమాలకు పాల్పడ్డాడని చంద్రబాబు అనేక విమర్శలు నిన్నటి దాకా చేసారన్నారు. ఇప్పుడు ఆయన తమ పార్టీకి రాజీనామా చేస్తే చంద్రబాబు ఎదురెగి స్వాగతం పలికి తెలుగుదేశం పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. ఇదెక్కడి చోద్యమని ప్రశ్నించారు. చంద్రబాబు బలం ఉంటే పొత్తులు ఎందుకు ?, వలంటీర్లు గురించి తాము గర్వంగా ఫీలవుతున్నామన్నారు. చంద్రబాబు తన జన్మ భూమి కమిటీలను మళ్ళీ తెస్తామని చెప్పగలరా ? అని ప్రశ్నించారు. జగన్‌పై రాజకీయ విమర్శలు చేయలేక గొడ్డలి పోటు అంటూ మాట్లాడు తున్నారు. పురందేశ్వరి, షర్మిల, సీపీఐ. సీపీఎం. దత్తపుత్రుడుతో సాటు ఇప్పుడు మేథావులు అంటూ మరి కొందరితో వరుసగా విమర్శలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన పార్టీ తరహాలో చంద్ర బాబు బీసీలపై హామీలను ఇస్తున్నారు. జగన్ చేసినవన్ని తానే చేసినట్లు ప్రచారం చేస్తున్నారు. బరి తెగించేలా చంద్రబాబు ప్రవర్తన ఉందన్నారు. ఎస్సీ. బీసీ డిక్లరేషన్ పేరుతో మాటలు చెబుతున్న చంద్రబాబు 2014-19 మధ్య చంద్రబాబు ఏమీ చేసారని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా గ్యాంగ్‌ని చంద్రబాబు తయారు చేసారు. చివరికి మరుగుదొడ్ల విషయంలో కుడా అక్రమాలు చేసారు. రాజధాని పేరుతో అతి పెద్ద స్కామ్ చేసారన్నారు. ఇంక చాలు అంటూ ప్రజలు 2019లో చంద్రబాబుని సాగనంపారు. 23 మంది ఎమ్మెల్యేలను లాక్కొని తొక్కాలని చూసినా జగన్ నిలబడ్డారు. సీఎం జగన్ వెనుకబడిన వర్గాలకు 70శాతం పదువు ఇచ్చారు. అన్ని వర్గాలలో ఉన్న మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ఆయా వర్గాల్లో నాయకత్వ పటిష్టత కోసం జగన్ కష్టపడ్డారు. అలాంటి ప్రయత్నాలు ఎప్పుడూ జరగలేదన్నారు. చట్టం చేసి మరి జగన్ చర్యలు చేపట్టారు. జగన్‌కి ఉన్న నిబద్ధత మరోకరికి లేదన్నారు. జగన్ ఒక సంస్కర్తగ ఆలోచనలు చేసారని సజ్జల పేర్కొన్నారు. బీసీల్లో వడ్డెరలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు చంద్రబాబుకు అనుకూల సర్వేలు లేవు, అయినప్పటికి అనుకూల రీతిలో ఉన్నట్లు తనకు సానుకూలరీతిలో వ్యవహరించే మీడియాతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి, మున్సిపల్ కార్పోరేషన్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, తురకా కిశోర్, ఒర్సు లక్ష్మి, ఒంటిపులి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

# మీరే తప్పులు చేసి.. మీరే ధర్నా చేస్తారా?

## నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో కవిత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మహిళలను, నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ తప్పులుచేసి మీరే ధర్నా చేస్తా అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జివో 3పై కవిత తప్పుదోవపట్టిస్తున్నారని విమర్శించారు. కవిత లేవనెత్తిన అంశాలపై నేను చర్చకు సిద్ధం ఆయన మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌హాయంలో హైకోర్టు ఆదేశాలు ఫాలోకాలేదని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టంలేని మీరు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వెబ్ నోట్ మెమోలు విడుదల చేసి మోసం చేసింది మీరే అని ఆయన ఆపాదించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటమీద నిలబడింది మేము మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం ఇస్తే బిఆర్ఎస్ వాళ్ళు తటు ్టకోలేకపోతున్నారు అని ఆయన అన్నారు. ప్రభుత్వంపైకి ఆటోవాళ్ళను ఉసిగొలుపుతున్నారు ఇపునడు నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని తప్పులు చేసిందిమీరు రెచ్చగొట్టేది మీరా అని ఆయన ఆవేదన వ్యకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఉన్నవి ప్రతిదీ అమలు చేస్తున్నాం అనిగుర్తుచేశారు. గత ప్రభుత్వంనిరుద్యోగులకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని మాపై కుట్రపూరితమైన ఆరోపణలు అసత్య ప్రచారాలుబిఆర్ఎస్ చేస్తున్నది. తొమ్మిది సంవత్సరాలు మహిళలు ఇబ్బంది పడితే కవితమాట్లాడలేదని ఆయన ఆపాదించారు. లీగల్‌పాయింట్స్ అంటూ రోస్టర్ విధానంను తెరపైకి తీసుకొచ్చి నిరుద్యోగులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ జివో 3 వల్ల మహిళలకు ఏలాంటి నష్టం జరుగదని ఆయన అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళనం చేశాం అని చెప్పారు. ధర్నా చౌక్ ఎత్తి వేసి ప్రభుత్వంను ప్రజా సమస్యలను తెలుసుకోనివ్వలేదు. బిఆర్ఎస్ మహిళ అంటే కవిత, మా పార్టీలో మహిళ అంటే సీతక్క, కొండసురేఖ, దీపాదాస్ మున్షీ వంటి అనేక మంది మహిళలకు రాజకీయ పాలన అవకాశాలుకల్పించబడ్డాయని ఆయన అన్నారు.

# పార్టీఫిరాయించిన ఎమ్మెల్సీలపై శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తుది విచారణ

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ఫిరాయించిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌సీలకు శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు చివరి అవకాశం మంగళవారం విచారణ నిర్వహించారు. తాము రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించలేదని, ఈ అంశంపై తమకు మరింత అవకాశం కావాలని శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు .వైకాంగ్రెస్ ఎంఎల్‌సీలు సి.రామచంద్రయ్య, వంశీకృష్ణలు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం సి.రామచంద్రయ్య టీడీపీలోను, వంశీకృష్ణ జనసేనలోను కొద్దినెలల కితం అనుహ్య పరిణామాల్లో చేరారు. వారిపై వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీలు అనర్హత చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు. దానిపై వారికి చైర్మన్ పలు పర్యాయాలు నోటీసులు జారీ చేసారు. ఆఖరి అవకాశంగా మంగళవారం ఎంఎల్‌సీలు ఇద్దరు విచారణ హాజరుకు కావాలని ఆదేశించారు. వారు విచారణకు రాని పక్షంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు. తాము ఎంత మాత్రం రాజ్యంగ విరుద్దంగా



సి.రామచంద్రయ్య, వంశీకృష్ణ

వ్యవహరించలేదని, తాము ఈ అంశంపై గడువు కోరుతున్నట్లు మండలి చైర్మన్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం.

ఇప్పటికే శాసనసభలో నలుగురు వైకాంగ్రెస్, నలుగురు టీడీపీ ఎంఎల్‌ఏలపై స్పీకరు తమ్మినేని సీతారామ్ అనర్హత వేటు వేసారు. అయితే ఎంఎల్‌సీలు సీ.రామచంద్రయ్య, వంశీ కృష్ణలుశాసనమండలి చైర్మన్ అనర్హత పిటిషన్‌పై నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.


6-3pg10fG.qxd:6-3pg10fG.qxd 01/01/01 7:20 AM Page 1



వాణిజ్యం

# చైనా రక్షణ బడ్జెట్ రూ.18.66 లక్షల కోట్లు

**బీజింగ్, మార్చి 5:** చైనా తమ రక్షణ బడ్జెట్‌ను వార్షిక ప్రాతిపదికన 7.2 శాతం నుంచి 232 బిలియన్ డాలర్లకు చేర్చింది. తైవాన్‌తో ఘర్షణ వాతావరణం, భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంలో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖకు కేటాయింపులు పెంచడం విశేషం. క్రితం యేడాది చైనా ఈ రంగానికి 225 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.18.66 లక్షల కోట్లు కేటాయించింది. భౌగోళిక విస్తరణ కాంక్షతో దురాక్రమణలకు పాల్పడుతున్న చైనా పలు పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. మరోవైపు ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను తమ భూభాగంలో కలిపేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకోసం సైనిక చర్యకైనా సిద్ధమంటూ పలుసార్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో మెజారిటీ వాటా తమదేనని వాదిస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, బ్రూనై, తైవాన్ దీన్ని తోసిపుచ్చుతున్నాయి. దీనిపై ఇటీవల ఫిలిప్పీన్స్, చైనా మధ్య ఉద్రిక్తతలు కూడా చెలరేగాయి. ప్రపంచంలో రక్షణ రంగానికి అత్యధిక కేటాయింపులు చేస్తున్న దేశంగా అమెరికా కొనసాగుతోంది. ఈ యేడాది అగ్రరాజ్యం 840 బిలియన్ డాలర్లు కేటాయించింది. తర్వాత స్థానం చైనాదే. భారత్ ఇటీవల ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,21,541 కోట్లు కేటాయించింది. ఈ యేడాది చైనా ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ఐదు శాతంగా నిర్దేశిస్తున్నట్లు ప్రీమియర్ లీ కియాంగ్ వెల్లడించారుఅందుకు ఊతమిచ్చేలా ప్రభుత్వ వ్యయాలు ఉంటాయని స్పష్టం చేశారు. మూలధన ఖర్చుల కోసం 2024 సహా వచ్చే కొన్నేళ్ల పాటు యేటా దీర్ఘకాల ప్రత్యేక ప్రభుత్వ బాండ్ల ద్వారా 139 బిలియన్ డాలర్లు సమీకరిస్తామని చెప్పారు.



దాదాపు మూడు వేల మంది 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ప్రతినిధులు, 2వేల మంది అడ్వైజరీ బాడీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేషనల్ కాంగ్రెస్ సమావేశాలు యేటా వారం పాటు జరుగుతాయి. దీంట్లో చైనా కమ్యూనిస్టు పార్టీ తమ విధానాలు, లక్ష్యాలను తెలియచేస్తుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు

**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఒడుదుడుకుల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అదే ధోరణిని కనబరచాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటి, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లు మార్కెట్లను కిందకు లాగాయి. ఇదే క్రమంలో ఆటో, రియాల్టీ స్టాక్స్ ర్యాలీని కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 195 పాయింట్లు క్షీణించి 73,677 పాయింట్లకు చేరగా, నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 22,356 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి మాత్రం 125 పాయింట్ల పురోగతితో పాజిటివ్ క్లోజ్ నమోదు చేయగా, నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచి స్వల్పంగా 134 పాయింట్లను కోల్పోయింది. మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు మంగళవారం తమ నష్టాలను తగ్గించుకున్నాయి. ఎన్ఎస్ఇలో టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, బిపిసిఎల్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, అపోలో హాస్పిటల్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదేక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, టిసిఎస్, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టిఐఎమ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఎల్‌టి, టాటా స్టీల్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి.



# స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా ఐబిఎం..

**ముంబై, మార్చి 5:** కరోనా తర్వాత ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని సందిగ్ధంలో కొనసాగుతు న్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి స్టార్టప్స్ వరకు పలు సంస్థలు సిబ్బందికి ఉద్వాసన పలికి ఖర్చులు మిగుల్చుకోవాలని చూస్తున్నాయి. తాజాగా ఐపిఒ ఓ కొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది. ఐబిఎం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఐటి రంగంలో సంచలనంగా మారిం ది. భవిష్యత్తులో గొప్ప మార్పుకు ఇది నాందిగా భావిస్తున్నారు. ఉద్యోగుల తొలగింపులపై ఇష్టా రీతిగా వ్యవహరించకుండా, స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా సిబ్బందిని ప్రోత్సహిసోంది. కంపెనీ ప్రకటించనున్న మరో రౌండ్ లేఆఫ్స్‌కు బాధితులను ఇదే పద్ధతిలో సెలక్ట్ చేస్తోంది. ఈ తొలగింపుల వల్ల యూరప్ ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. గతనెలలో నాలుగు త్రైమాసిక ఫలితాల సమయంలో కంపెనీ లేఆఫ్స్ ప్రకటించింది. ఇది కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగానే కాకుండా వనరుల సమతుల్యతగా చూడాలని పేర్కొంది. ఐబిఎం సిఎఫ్ఒ జేమ్స్ కవనాగ్ మాట్లాడుతూ, 2024 చివరి నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక సేవింగ్స్ కంపెనీ లక్ష్యమని తెలిపారు. ఈ కోతల్లో 80శాతం ఎంటర్‌ప్రైస్ ఆపరేషన్స్ అండ్ సపోర్ట్ మరియు



క్యూ2సి మిషన్‌లతో పాటు ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ విభాగాల్లో ఉండనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 50శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింపు లక్ష్యంతో యూరప్ అంతటా పలు స్థాయిల్లో సిబ్బందిని ఐబిఎం నిర్ణయం ప్రభావితం చేయనుంది. తొలగింపుల విషయంలో మొదట స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారిని పరిగణనలోకి తీసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఎఐ సహా హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో సిబ్బందిని సమలేఖనం చేసే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ తెలిపింది.

# ఇకపై చాట్‌జిపిటిలో సమాధానాలూ వినొచ్చు!

**ముంబై, మార్చి 5:** ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జిపిటి ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.వెబ్ వెర్షన్‌తో పాటు ఐఓఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జిపిటి-4, జిపిటి-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జిపిటి ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జిపిటి వాడుకను మరింత సులభంగా మార్చడంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది.



ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం విదితమే. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు కూడా క్రమంగా ఈ తరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.

# మస్క్‌ను దాటేసిన బెజోస్

**వాషింగ్టన్, మార్చి 5:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో తొలి స్థానాన్ని కోల్పోయారు. దాన్ని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దక్కించుకున్నారు. గత తొమ్మిది నెలలుగా సంపన్నుల జాబితాలో మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం జెఫ్ బెజోస్ సంపద విలువ 200 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక మస్క్ సంపద 198 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. మూడో స్థానంలో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్, నాలుగులో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, ఐదులో బిల్ గేట్స్ ఉన్నారు. గతేడాది మస్క్ 31 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోగా, అదే సమయంలో బెజోస్ సంపద విలువ 23 బిలియన్ డాలర్లు పెరిగింది. మరోవైపు టెస్లా షేర్ల విలువ 2021తర్వాత 50శాతం మేర తగ్గింది. షాంఘైలోని ఫ్యాక్టరీ ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేయలేకపోవడంతో సోమవారం మరోసారి కంపెనీ షేర్లు నష్టాలను చవిచూశాయి. గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గ డానికి మరో కారణ మని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెజాన్‌లో 9శాతం వాటా బెజోస్ సొంతం. గత నెలలో ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువ కలిగిన 50 మిలియన్ షేర్లను అమ్మేశారు. కరోనా సమయం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో అప్పటి నుంచి అమెజాన్ క్రమంగా వృద్ధిని సాధిస్తోంది. ఈ జాబితాలో భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 115 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో, 104 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ 12వ స్థానంలో ఉన్నారు.



# ప్లాటినం ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 5:** బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ఆరంభాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో ఒక్కో షేర్ 33శాతం కంటే ఎక్కువ ప్రీమియంరేటు రూ.228 వద్ద జాబితా అయ్యి మొదటి రోజే పెట్టుబడిదారులకు సూపర్ లాభాలను అందించింది. అలాగే ఎన్ఎస్ఇలో 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.225 వద్ద జాబితా చేయపడ్డాయి. ఇష్యూ సమయంలో కంపెనీ దరఖాస్తుదారులకు షేర్లను గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.171 వద్ద విక్రయించింది. మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ తర్వాత ప్లాటినం ఇండస్ట్రీస్ షేర్లలో మరింత పెరుగుదల కనిపించింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో షేర్లు 3శాతం కంటే ఎక్కువ పెరిగి రూ.237కి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇలో కూడా 3శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో రూ.233 వద్ద కొనసాగుతున్నాయి. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 87షేర్లుగా నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక లాట్ కొనుగోలుకు వాస్తవానికి రిటైల్ పెట్టుబడిదారులు ఏకంగా రూ.14,877 పెట్టుబడిగా పెట్టారు. ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 98.99 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 50.92 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ 141.79 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోటా 151 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది.




ప్లాటినం ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం 235.32 కోట్ల రూపాయలు విజయవంతంగా మంగళవారం పూర్తైంది.

## రేపటి ధర్మశాల టెస్టు:
# టీమ్ఇండియా, ఇంగ్లండ్‌కు ప్రత్యేకం




**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారత్-ఇంగ్లాండ్ ధర్మశాల టెస్టు ఇరు జట్లకు ముఖ్యంగా ప్లేయర్లు అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ప్రత్యేకం కానుంది. ఈ ఇద్దరికీ ఈ టెస్టు తమ తమ కెరీర్‌లో 100వ మ్యాచ్ కానుంది. భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది. భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రిత్ బుమ్రా (వెస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లు ఉన్నారు. ఈ క్రమంలో అశ్విన్ మాట్లాడుతూ 100వ టెస్టు నాకే కాదు, మా ఫ్యామిలీకి ఎంతో స్పెషల్ అన్నారు. తన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఎదురు చూస్తున్నారని చెప్పారు. తన జర్నీలో కుటుంబీకుల కష్టం ఎంతో ఉంటుందని, క్రికెట్‌లో తాను ఏం చేశానో తన తండ్రి ఇప్పటికీ 40 మందికి జవాబివ్వగలరని ఎమోషనల్ అయ్యాడు. కాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు వేదిక ధర్మశాలకు హాలీవుడ్ హీరో లెవెల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌కు హాజరైన రోహిత్, మంగళవారం హెలికాప్టర్‌లో ధర్మశాలకు చేరుకున్నాడు. రోహిత్ ఎంట్రీతో స్థానికులు థ్రిల్లింగ్‌గా ఫీలయ్యారు. అక్కడ నుండి కెప్టెన్ వెళుతుండగా రోహిత్ సర్ ఆల్ ద బెస్ట్ అంటూ ఫ్యాన్స్ విషెస్ చెప్పారు. అయితే టీమ్ మేట్స్‌తో కలిసి రోహిత్ కూడా ఆదివారమే ధర్మశాలకు వెళ్లాల్సి ఉంది. కానీ అంబానీ కుమారుడి ప్రీ వెడ్డింగ్ వేడుకకు వెళ్లడం వలన్ల రోహిత్ మంగళవారం జట్టుతో కలిశాడు. ఇక భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది.

# సిక్సర్ క్యాచ్‌పట్టిన పాక్ బాల్ బాయ్!



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో బాల్‌బాయ్ సెన్సేషనల్ క్యాచ్ పట్టాడు. బౌండరీ రోప్ ఆవతల డైవ్‌చేస్తూ ప్రొఫెషనలఖ్ క్రికెటర్ రీతిలో అద్భుతంగా బంతిని ఒడిసిపట్టాడు. ఆ క్యాచ్‌ను చూసి ఫిదా అయిన స్టార్‌క్రికెటర్ కొలిన్‌మన్రో బాల్‌బాయ్‌ను హగ్‌చేసుకుని మెచ్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ వర్సెస్ పెషావర్ జల్మీ మ్యాచ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. పెషావర్ జల్మి ఇన్నింగ్స్‌లో రుమ్మన్ రయీస్ 19వ ఓవర్ బౌలింగ్‌చేసాడు. స్లోగా వచ్చిన ఐదో బంతిని ఆరిఫ్ యాకూబ్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అదేప్లేస్‌లో మన్రో ఫీల్డింగ్‌చేసాడు. బంతిని ఆపడానికిప్రయత్నించాడు. కానీ అందనంత ఎత్తులో వెళ్లింది. మరోవైపు మన్రోకు సమాంతరంగా బాల్‌బాయ్‌కూడా క్యాచ్‌కు ట్రైచేసాడు. డైవ్‌చేస్తూ క్యాచ్‌పట్టాడు. ఎంతో ఆనందంతో మునిగిపోయిన ఆ కుర్రాడితోకలిసి మన్రోకూడా సంబరాలుచేసాడు. దీనికి సంబంధించిన విడియోఎ ఇపుడు నెట్టింట్లో వైరల్ అయింది. బాల్‌బాయ్ ట్యలెంట్‌ను ప్రోత్సహించినమన్రోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




# మసాలా టీపై మనసుపారేసుకున్న ఎలీసాపెర్రీ!

**బెంగళూరు:** భారతీయ వంటకాల రుచికి ఫిదా కాని విదేశీయులు ఎవ్వరూ ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్ ఏదైనాసరే లొట్టలేసుకుని మరీ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్‌ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వారి జాబితాలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీకూడా చేరింద.ఇ చిన్నస్వామి స్టేడియంలో గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ తేనీరు మసాలా చాయ్ అంటే పడిచచ్చిపోతోంది. ఈ స్టార్ ఆల్‌రౌండర్‌మసాలా టీపై మనసుపడింది. ఈ అంశాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయం తర్వాత మంధాన పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీమసాలా చాయ్‌తాగడనికి మంచి టైమ్ ఏదీ అంటూ మంధానను అడిగింది. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతావేమో. భారతీయులు ఉదయం 9.30, సాయంత్రం 4 గంటలకు ఒకసారి మసాలాటీ తాగుతారు. రోజుకు రెండుకప్పులు సరిపోతుంది. కానీ నువ్వేమో 12 కప్పులు స్వాహాచేస్తున్నావ్.చలికిపై అన్ని కప్పులు మసాలా చాయ్ తాగబాకు ప్లీజ్ అంటూ మంధాన చెప్పింది. దాంతో పెర్రీసైతం ఒకే అన్నట్లు నవ్వేసింది.ఆమె కొట్టిన సిక్సర్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు ఇచ్చే కారు అద్దాన్ని పగులగొట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14